స్థాపితం 1925 రిజిస్టర్డు నెం. H 40

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి: 13 సంచిక: 305 :: హైద్రాబాద్ 7-12-1960 బుధవారం :: 6 పేజీలు: 7 నయాపైసలు

101129

భారతదేశంలో ఎలక్ట్రిక్ రైళ్ల ఉత్పత్తి

కొత్తఢిల్లీ, డిసెంబర్ 6. 1931 మధ్యలో చిత్తరంజన్ రైల్వే వర్క్‌షాప్‌లో భారతదేశపు తొలి ఎలక్ట్రిక్ రైలింజను తయారవుతుంది. మూడవ ప్రణాళికా కాలంలో నాలుగు డి. సి. ఎలక్ట్రిక్ రైలింజన్లు తయారుచేయాలని 1963 మధ్య కాలంవరకు ఎ.సి. రైలింజనులు గూడా చిత్తరంజన్ కర్మాగారంలో తయారు చేయాలని ఉద్దేశింపబడినదని రైల్వేల ఉపమంత్రి షానవాజ్‌ఖాన్ నేడు లోకసభలో తెలిపారు. విద్యుచ్ఛక్తి రైలింజన్లు ఒకొక్కదాని ఉత్పత్తి న్యాయం రు. 10 లక్షలవరకు ఉండగలదని శ్రీషానవాజ్ ఒక సభ్యుడు వేసిన ప్రశ్నకు సమాధానమిచ్చారు.

విద్యుత్ పంకాలు, కేబుళ్లు

న్యూఢిల్లీ, డిసెంబరు 6. 1960-61 లో దాదాపు 10 లక్షల విద్యుత్ పంకాలు ఉత్పత్తి కాగలవనీ, ద్వితీయప్రణాళికక్రింద ఉత్పత్తి లక్ష్యం 9 లక్షలనీ కేంద్ర పారిశ్రామికమంత్రి శ్రీమనూభాయిషా యీవాళ లోకసభలో శ్రీ మొరార్కా అడిగిన ఒకప్రశ్నకు లిఖిత పూర్వకంగా సమాధానం చెబుతూ తెలియజేశారు. దీనికి తోడు లఘు పారిశ్రామిక రంగంలో చెప్పుకోదగినంతగా విద్యుత్ పంకాలుఉత్పత్తి అవుతున్నాయని 1950-51 లో 1 లక్ష 94 వేల విద్యుత్ పంకాలు ఉత్పత్తి అయ్యాయనీ, 1955-56 లో ఆ ఉత్పత్తి 2 లక్షల 87 వేలకు పెరిగిందనీ కూడ వీరు తెలియజేశారు.

రాష్ట్రమూడోప్రణాళిక తొలి రు.15 కోట్ల మేర కుపన్నులు, విరాళాలు

శ్రీ కాళేశ్వరరావుకు అసెంబ్లీ అభినందనలు

ఆంధ్ర విశ్వవిద్యాలయం డాక్టరేట్ డిగ్రీయిచ్చిన సందర్భంలో స్పీకర్ సేవా ప్రశంస

హైద్రాబాదు, డిసెం 6

ఆంధ్రా విశ్వ విద్యాలయంచే గతవారం వాల్తేరులో డాక్టరేట్ గౌరవ డిగ్రీతో సన్మానించబడిన 80 ఏండ్ల స్పీకర్ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావును నేడు రాష్ట్ర శాసనసభ అభినందించినది.

వక్తలాయకుడయిన ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య నేటి ఉదయం సభ సమావేశం కాగానే లేచి శ్రీ కాళేశ్వరరావుగారు సాధించిన వాటికి, ఆయన త్యాగాలకు యివ్వుడు తగిన గౌరవం లభించిందన్నారు. శ్రీ కాళేశ్వరరావును గౌరవించడం ద్వారా విశ్వవిద్యాలయం తనను తాను గౌరవించుకొన్నదన్నారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య ఆంధ్ర ప్రజలకు శ్రీ కాళేశ్వరరావు సేవలనూ, సాహిత్యములో ఆయన కృషిని ప్రశంసించారు. రాష్ట్రంలో తెలుగును అధికార భాషగా ప్రవేశపెట్టడానికి చాల అవసరమయిన తెలుగు గ్లాసరీ ఆయన మార్గదర్శకత్వంలో రూపొందించబడుతున్నది. ఇంతఆలస్యంగాఅయినా విశ్వవిద్యాలయం ఆయన సేవల్ని గుర్తించడం తనకు చాల సంతోషకరముగా ఉందన్నారు.

శ్రీ వి. రాజగోపాల నాయుడు (స్వతంత్రపార్టీ) శ్రీ బసవమాణయ్య శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య (స్వ). శ్రీమతి చోడగం అమ్మన్న రాజా (శాం) మంత్రులు శ్రీయుతులు మల్లిపూడి పళ్ళంరాజు, కట్లూరి చండ్రమౌళి, అల్లూరి సత్యనారాయణరాజు, వి. వి. జి. రాజు కూడ శ్రీ కాళేశ్వరరావును అభినందిస్తూ ప్రసంగించారు. విశాలాంధ్రోద్యమంలోనూ, సంఘ సంస్కరణలు, హరిజనోద్ధరణ, మహిళల హక్కులు మున్నగువాటి విషయమై ఆయన చేసిన కృషిని వారు ప్రస్తుతించారు.

తనవట్లచూపిన ప్రేమాదరాలకు శ్రీ కాళేశ్వరరావు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఢిల్లీ పాల సరఫరా కేంద్రం

రాష్ట్రపతిచే ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, డిసెం 6

ప్రపంచంలో అధునికమైనది పెద్దదని వర్ణించబడే ఢిల్లీ పాల సరఫరా కేంద్రాన్ని రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ నేడు లాంఛనపూర్వకంగా తెరచారు.

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రధాని నెహరూ, కేంద్రమంత్రులు దౌత్య వర్గాల ప్రతినిధులు హాజరయినారు.

పతాక దినోత్సవం

రాష్ట్ర ముఖ్యమంత్రి విజ్ఞప్తి

హైద్రాబాద్, డిసెం 6

రాష్ట్ర ముఖ్యమంత్రి పతాక దినోత్సవ వందర్భాన్ని పురస్కరించుకుని ప్రజలకు దిగువ విజ్ఞప్తిని చేశారు:

ఏటా డిసెంబరు 7 పతాక దినోత్సవంగా పరిగణింపబడుతోంది. ఈ ఉత్సవానికిగల ప్రాముఖ్యం అందరూ ఎరిగినదే. ఈ సందర్భంలో మాజీ సైనికులు, వారిమీద ఆధారపడి వున్నవారు, ప్రస్తుత రక్షక భటుల లాభార్థం నిధులు వసూలు చేయటం జరుగుతూ వుంటుంది. దీని లక్ష్యం తప్పక కొనియాడదగినది. దేశ స్వాతంత్ర్యానికి, సమైక్యతకు మనం ఎవరిమీదైతే ఆధారపడి వున్నామో వారి పైమనకుగల ప్రేమ, ఆదరణ, గౌరవం ఏ మాత్రం వున్నదో ప్రదర్శించవలెనన్నదిఅంతా అంగీకరించే విషయమే.

ఈ పతాకదినోత్సవం మూలముగా రక్షక బలాలవారు మనకింకా సన్నిహితులయ్యే సదవకాశం ఏర్పడుతోంది. అలా గావటం సబబుకూడ. ఎందుకంటే సైనికుని రక్తమాంసాదులూ మనవీ ఒక్కటే. అంచేత, పతాక దినోత్సవాన రాష్ట్రంలోని ప్రజలంతా హృదయ పూర్వకంగా తమ శక్తికొలది అర్పించవలసిందిగా కోరుతున్నాను.

పట్టణ ప్రాంతాలలో 329 చౌక డిపోలు

నెలకొల్పాలని ప్రభుత్వ ఉత్తర్వు

హైద్రాబాద్, డిసెం 6

మొత్తం రాష్ట్రానికిమంజూరయిన 2000 పాములలో 329 సరసధర పాములు వరకూ విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ, గుంటూరు, వీరాల, నెల్లూరులాటి పట్టణప్రాంతాలలో నెలకొల్పబడాలని ప్రభుత్వం ఉత్తర్వు చేసింది.

సరసధర పాములనుండి రోజుకు 2 సేర్ల బియ్యాన్ని తెచ్చుకోవచ్చు. రూపాయికి 2 శేర్ల రకం బియ్యం ఉభయ నగరాలలోకూడ సరఫరా చేయబడుతాయి.

చాల కుటుంబాలకు రోజుకు రెండు శేర్ల బియ్యం సరిపోవనీ అందువలన ఆ మొత్తాన్ని హెచ్చించాలనీ ప్రభుత్వం భావిస్తున్నది.

వేలాది ప్రజలకన్నా ప్రధాని మాటకు ఎక్కువ విలువా?

బెరుబారి సమస్యపై శ్రీ సి. రాజగోపాలాచారి విమర్శ

మద్రాసు, డిసెం 6

బెరుబారిసమస్యపై శ్రీ సి. రాజగోపాలాచారి ఒకప్రకటనఇలా తెలిపారు.

ఇదివరకే ఒక తడవ స్థానభ్రష్టులైనవారు తిరిగి స్థాన భ్రష్టులు కావలసివస్తుండటం దురదృష్టకరమైన విషయం. ఇంతమంది జాతీయ లక్షాన్ని భారత ప్రధాని మాటకు ఎక్కువ విలువ ఉండాలి కదా? ప్రశ్నమ బెంగాల్‌లోని ఒక అంగం త్రెంపబడుతున్నా ప్రధానిగౌరవాన్ని కాపాడుటకై సహించవలసినదేను.

ఇండియాకు అమెరికా ఆహారధాన్యాలు

న్యూఢిల్లీ, డిసెం 6

అమెరికాతో చేసుకున్న ఆహార ఒప్పందాన్ని అనుసరించి నవంబర్ 15వ తేదీ వరకు భారతదేశానికై 792వేల టన్నుల గోధుమ 64 వేల టన్నుల బియ్యం నౌకలలో రవాణా చేయబడినదని దానిలో భారతదేశానికి 216 వేల టన్నుల గోధుమ 15 వేల టన్నుల బియ్యం చేరాయని లోకసభలో ఆహారశాఖ ఉపమంత్రి థామస్ తెలిపారు.

ప్రణాళికా ఖర్చులోని లోటును పూడ్చడానికి అవసరం

అసెంబ్లీలో మూడవ ప్రణాళికపై తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ ప్రణాళిక మంత్రి వెల్లడి

హైద్రాబాద్, డిసెం 6

రాష్ట్ర ప్లానింగ్ మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి నేడు శాసనసభలో రాష్ట్ర తృతీయ పంచవర్ష ప్రణాళిక ముసాయిదాను సభ పరిశీలించాలని ప్రతిపాదిస్తూ ప్రణాళికా కార్యక్రమాలకు కావలసిన డబ్బును సమకూర్చడానికై తృతీయప్రణాళికా కాలంలో అదనపు పన్నులు మరియు ప్రజలనుండి విరాళాల ద్వారా ప్రభుత్వము పదిహేనుకోట్ల రూపాయల్ని సేకరించవలసి ఉంటుందని అన్నారు.

రాష్ట్ర తృతీయ ప్రణాళిక పరిమితి రు.805 కోట్లుఉండాలని ప్లానింగు కమిషన్ అంగీకరించినదని, అందుకు కేంద్రం రు. 200 కోట్లు సహాయము చేస్తుందని శ్రీ రంగారెడ్డి తన ప్రసంగములో తెలియజేశారు. ఈప్రణాళికా పరిమితిలో కేంద్రం నిర్మించే పథకాల ఖర్చు (సుమారు 13 కోట్లు) చేరలేదు. కొత్తగూడెంలో ఎరువుల ఫ్యాక్టరీకి రు. 12 కోట్లు, సింగరేణి కాలరీలకు మరో రు. 12 కోట్లు, చిన్న రేవులకు రు. 45 లక్షలు, ఇన్‌లాండ్ నేవిగేషనుకు రు. 10 లక్షలు ప్రణాళికబయట ప్లానింగు కమిషన్ ఏర్పాటుచేస్తుందని ఆశించబడుతున్నది.

ప్రణాళికా ఖర్చు రు. 805 కోట్లలో రు. 73 కోట్లు వ్యవసాయ కార్యక్రమాలకు ప్రత్యేకించబడింది. రు. 76 కోట్లు మేజర్, మధ్యరకం నీటి పారుదల పథకాలకు, రు. 65 కోట్లు విద్యుచ్ఛక్తి పథకాలకు, రు. కోట్లు పారిశ్రామికాభివృద్ధికి రు. 12 కోట్లురవాణాలకు. రు. 60 కోట్లు సాంఘిక సేవ సేవలకు కేటాయించబడిన వన్నారు. జాతీయప్రణాళికలో ప్రభుత్వ రంగానికిగల ప్రాధాన్యతల దృష్ట్యా యీ కేటాయింపులు జరిగినవి. వ్యవసాయ రాష్ట్రంగనుక నీటి పారుదల పథకాలకు ఎక్కువప్రాధాన్యం యిస్తున్నాం. ఇందులో నాగార్జునసాగర్, తుంగభద్ర ఎగువకాల్వల విషయమై మిగిలిపోయిన పనులకే ఎక్కువ భాగం వినియోగించబడుతుంది.

నాగార్జునసాగరును రాష్ట్ర ప్రణాళికగా చేయడంవలన మిగిలిన రాష్ట్ర ప్రణాళికలకు దెబ్బ తగులుతున్నదని శ్రీరంగారెడ్డి అన్నారు.

తృతీయ ప్రణాళికలోని రు. 805 కోట్లలోనుండి రు. 119 కోట్లు ద్వితీయ ప్రణాళికలో మిగిలిపోయిన పథకాలకు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు.

తృతీయప్రణాళికాకాలంలో తిండిగింజల ఉత్పత్తిని 9468వేల టన్నులు హెచ్చించాలని సంకల్పించబడిందని శ్రీ రంగారెడ్డి అన్నారు.

ఈప్రణాళికా కాలంలో సహకారోద్యమం విస్తృత పరచబడుతుందని ఆయనన్నారు.

రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి కృషిని చేపట్టి, అభివృద్ధిపరచడానికై ఒక పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్ నెలకొల్పబడుతుందని శ్రీరంగారెడ్డి ప్రకటించారు. అన్ని జిల్లాలలోనూ పారిశ్రామిక ఎస్టేట్లతోబాటు పారిశ్రామికార్థికప్రాంతాలు ఏర్పాటు చేయబడుతాయన్నారు.

కేంద్ర పరిశ్రమల్ని కేటాయించేటప్పుడూ సరసంగా వ్యవహరించాలనీ, వెనుకబడినప్రాంతాలకు ప్రాధాన్యం చూపాలనీ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరుతూవస్తుందన్నారు.

ఇకముందు ప్రభుత్వం నిర్బంధోచిత ప్రాథమికవిద్యను 6-11 సంవత్సరాల వయస్సులోని బాల, బాలికలలో 90, 75 శాతాలకు కల్గించాలని నిర్ణయించినదన్నారు. వివిధ ఆసువ్రతులలో బెడ్ల సంఖ్య హెచ్చించబడుతుంది.

పంచాయతీరాజ్, అధికార వికేంద్రీకరణలను ప్రవేశ పెట్టడంతో అభివృద్ధి కార్యక్రమాల్ని అమలు జరపడంలో జిల్లాపరిషత్తులు, పంచాయతీ సమితుల పాత్రకు అధిక ప్రాధాన్యం ఉంటుందన్నారు.

ద్వితీయ ప్రణాళికా కాలంలో రాష్ట్రం సాధించిన అభివృద్ధిని శ్రీ రంగారెడ్డి వివరించారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య ఆ ప్రతిపాదనపై చర్చను ప్రారంభిస్తూప్రథమ, ద్వితీయ పంచవర్ష ప్రణాళికలలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి గొప్ప అన్యాయం చేసిందనీ, మూడో ప్రణాళికలో కూడ ముఖ్యంగా పరిశ్రమల విషయమై అదే విధమైన అన్యాయం జరిగేటట్లు కనబడుతున్నదనీ అన్నారు.

ఉత్తర దేశంలోని రాష్ట్రాలలో కేంద్ర పారిశ్రామిక పథకాలకు పెట్టిన పెట్టుబడి ఆంధ్ర ప్రదేశ్ పథకాలకు పెట్టిన దానికంటె చాల ఎక్కువన్నారు. కొత్తగూడెంలో ఎరువుల ఫ్యాక్టరీ నిర్మాణానికి కేంద్రం రు. 12 కోట్లను సమకూర్చగలదనే ప్లానింగ్ మంత్రి అభిప్రాయం సరియైనది కాదని, లోకసభలో యిటీవల కొత్తగూడెం ఎరువుల ఫ్యాక్టరీకి తాము సహాయం చేయమని కేంద్రం స్పష్టపరిచిందనీ శ్రీ సుందరయ్య అన్నారు.

దక్షిణదేశంలో నెలకొల్పనంకల్పించిన భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ కూడ అనుకొన్న విధంగా హైద్రాబాదులోగాక మద్రాస్ లేక కేరళలో నెలకొల్పబడగలదని తనకు తెలిసిందన్నారు.

వ్యర్థపు ఖర్చుల్ని తగ్గించి ఆ విధముగా పొదుపు చేసిన మొత్తాన్ని వ్యవసాయోత్పత్తిని అధికం చేయడానికి ఉపయోగించాలని ఆయనన్నారు.

ఈ ప్రతిపాదనపై చర్చ రేపు కొనసాగుతుంది.

లావోస్ లో సోవన్నఫామా ప్రభుత్వదుస్థితి

అంతర్యుద్ధం చెలరేగగల అవకాశాలు

వియంటేన్, డిసెం 6

లావోస్ లోని సోవన్నఫామా ప్రభుత్వానికి అమెరికా సహాయం నిలిపివేయబడటం, వామపక్ష తీవ్రవాదుల ఒత్తిడి పెరుగుతుండటంతో బహుశః అతను రాజీనామా పెట్టవచ్చునని భావింపబడుతున్నది.

సోవన్నఫామా రాజీనామా పెడితే పెద్దపెట్టున లావోస్‌లో అంతర్యుద్ధం ప్రారంభం కావడం తథ్యం. ప్రభుత్వపక్షానికి చెందిన జనరల్ ఫౌమినో సౌవన్‌ప్రిన్స్ బౌన్‌టమ్ మరియు పథెట్ లావో బలాలు తీవ్రఘర్షణకు దిగవచ్చును

ఖాట్మండుకు జపాన్ యువరాజ దంపతుల చేరిక

నేపాల్ రాజు, ముఖ్యమంత్రి ప్రభృతుల స్వాగతం

ఖాట్మండు, డిసెంబర్ 6

భారతదేశంలో తమ పర్యటనను ముగించుకొని జపాన్ యువరాజు అకిహిటో ఆతని సతీమణి నేటిఉదయం ఇక్కడికి వచ్చారు.

నేపాల్ రాజా మహేంద్ర ఆతని సతీమణి రాజకుటుంబ ఇతర సభ్యులు ముఖ్యమంత్రి కొయిరాలా ప్రభుత్వ సీనియర్ ఉద్యోగులు విమానాశ్రయంలో జపాన్ యువరాజ దంపతులకు స్వాగతం ఇచ్చారు.

నైలు నదీ ప్రవాహాన్ని అడ్డగిస్తాడట

ఈజిప్టు, సూడాన్‌లకు మొబుటు హెచ్చరిక: సమితికి రైలురవాణా సౌకర్యాల నిషేధం

స్వాతంత్ర్యాన్ని ప్రకటించేందుకు 4 రాష్ట్రాలసంసిద్ధత

లియోపాల్డువిల్లి, డిసెం 6

బెల్జియన్ కాంగో పోటీ ప్రభుత్వానికి తాము చేసే సహాయాన్ని ఈజిప్టు, సూడాన్ లు విరమించకపోతే నైలునదికి ప్రధానఉపనదులు రెంటికీ తాము అడ్డుకట్టలుకట్టి నీటిప్రవాహాన్ని ఆపుచేయగలమని కాంగో సైనికాధినేత కర్నల్ మొబుటు నిన్న ప్రకటించాడు.

అవసరమయితే చివరకు తన సైనికుల నందరినీ కార్మికులుగా పనిచేయించి ఐనా నైలునదినీటిని ఆటకాయిస్తానని మొబుటు అన్నాడు.

కాంగోలోని ఐక్యరాజ్య సమితి దళాలకు రవాణాసౌకర్యాలు ఏ మాత్రము కల్పించవలదని కూడా గత రాత్రి ఒక ఉత్తర్వు ద్వారా కాంగోలోని బెల్జియం రైల్వేకంపెనికి మొబుటు ఆదేశం పంపాడు. ఈ ఉత్తర్వు వైద్య, ఆహార సప్లయిలకు మాత్రం వర్తించదట. ఈఉత్తర్వు ద్వారా మొబుటు తనసేనలను మాత్రమే ఎక్కడికి ఇష్టమైతే అక్కడికిపంపి లుముంబా వర్గాన్ని నిర్వీర్యం చేయడానికి సమితి సేవలను స్థానికీకరించడానికి ప్రయత్నించినట్లు అభిజ్ఞులు భావిస్తున్నారు.

రష్యా ప్రకటన

కాంగో ప్రధాని పాట్రిస్ లుముంబాను విడుదలచేయాలనీ, తక్షణమే మొబుటు సైనికవర్గాలను నిరాయుధీకరించడానికి సమితి పూనుకోవాలనీ గత రాత్రి రష్యా ఒక ప్రకటన చేసింది.

నిర్బంధంలోఉన్న లుముంబాను కలువడానికి సమితి అధికారులను అనుమతింపబోమని కర్నల్ మొబుటు తెలిపాడు.

కైస్‌విల్లిలోని హారెత్ శ్యాంపులో నిర్బంధంలోఉన్న లుముంబా నెత్తి గొరుగబడినదని చేతులు విరిచికట్టబడి ఉన్నాడని ఈతనిని ఉంచినగది అపరిశుభ్రంగా అనారోగ్య కరంగా ఉన్నదని నివాస యోగ్యంగాలేదని తెలుస్తున్నది.

కాంగో పరిస్థితిని చర్చించడానికై భద్రతా మండలి సమావేశాన్ని రష్యా ఏర్పాటు చేయవలెనని కోరనున్నది.

పదవీ భ్రష్టం చేయబడిన లుముంబాను బలవరచేవారు ఆతని వ్యతిరేక వర్గాలమధ్య ఈ త్వెబార్ రాష్ట్రంలో తీవ్రమైన పోరాటంసాగుతున్నదని ఇక్కడి సమితి కార్యాలయానికి చేరిన సమాచారం తెలుపుతున్నది. లుముంబా అనుకూల టిషంబటల్ రాష్ట్రం కసైకిపూ రాష్ట్రాలు స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకొనే నిమిత్తం సన్నాహాలు చేస్తున్నవి. కానవుబు మొబుటులతో సహా కాంగో నాయకుల రక్షణ మరియు బెల్జియం ఆస్థిపాస్తుల రక్షణ బాధ్యతను సమితి దళాలు తీసుకొనడం మానివేశాయి.

కానవుబు మరియు మొబుటుల మధ్య అభిప్రాయ భేదాలు పెరుగుతున్నవని రాజకీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

కడం ప్రాజెక్టుక్రింద సేద్యం

1960-61లో నీరు వదలబడలేదని వెల్లడి

హైద్రాబాదు, డిసెం 6

కడం ప్రాజెక్టు క్రింద 1960-61 పంటకాలంలో నీరు వదలబడలేదని శాసన మండలి ప్రశ్నోత్తరాల సమయంలో వెల్లడి చేయబడింది.

1959 ఆగస్టు 31న కడండాముకు గండిపడ్డది. ఇప్పుడు ఇది మరమ్మతు చేయబడింది. 1959-60 లో నది నుండి నీళ్లను తోడి పంటలు పండించబడినవి. గత రెండు పంటలందు ఈ పద్ధతి వల్ల కలిగిన ఇబ్బందుల దృష్ట్యా పంపింగ్ పద్ధతి నిలిపి వేయడానికి నిర్ణయించబడినది. డాము నిర్ణీతమైన లెవల్‌కు తేబడినందున 1960-61లో నీరు వదలబడలేదు.

భారతదేశపురాయాన్ ఎగుమతులు

బొంబాయి, డిసెం 6

వర్తమాన సంవత్సరంభారతదేశపు పురాయాన్ ఎగుమతులు రు.931 లక్షలకు మించినవి. క్రితంసంవత్సరంకన్నా ఈ ఎగుమతులు రు. 14 లక్షలుఅధికం. ప్రభుత్వం ఈ సంవత్సరానికి నిర్ణయించిన లక్ష్యం రు. 500 లక్షలు.

నేర పరిశోధనకు శునకాలు

హైద్రాబాద్, డిసెం 6

నేరముల అదుపుకి తీయడానికి కుక్కలకు శిక్షణ ఇచ్చే ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నదని హోం మంత్రి శ్రీ నరసింగరావు శాసన మండలిలో తెలిపారు.

రాష్ట్ర హైవేస్ ఉద్యోగుల డిమాండ్లు

ప్రభుత్వ పరిశీలనలో ఉన్నవని పి. డబ్ల్యు. డి. మంత్రి వెల్లడి

హైద్రాబాద్, డిసెం 6

ఆంధ్రప్రదేశ్ హైవేస్ ఎంప్లాయీస్ యూనియన్‌కుచెందిన కృష్ణా డివిజన్ హైవేస్ వర్కర్లు విజయవాడ పి.డబ్ల్యు.డి. డివిజన్ వర్కర్లు అధికారులకు సమ్మెనోటీసులు అందచేశారని డిసెంబర్ 12 నుండి సమ్మెను ప్రారంభించగలమని ఆనోటీసుల్లో ఉందని రాష్ట్ర పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు నేడు రాష్ట్ర శాసనసభలో తెలిపారు.

శ్రీ వి.విశ్వేశ్వరరావు (కమ్యూ) ఈవిషయమై సమాచారాన్ని రాబట్టుటకు వేసినప్రశ్నకు సమాధానమిస్తూ మంత్రి శ్రీ అల్లూరి వర్క్‌షాప్ డివిజన్ పనివారలు క్రొత్త వేతనపు స్కేళ్ళ అమలుపరచుమని ఉద్యోగ పరిస్థితుల అభివృద్ధిని అలవెన్సు బకాయాల చెల్లింపును కోరుతున్నారని ప్రభుత్వం పనివారల వర్గీకరణ వేతనపు స్కేళ్ళ సవరింపు గూర్చి ఆలోచిస్తున్నదని తెలిపారు. ఇక హైవేస్ వర్కర్ల డిమాండ్లలో పేకమిటి సిఫారసుల అమలు డెప్యూటేషన్ అలవెన్సులాంటివి కలవని మంత్రి వివరించారు. పేకమిటి వీరి విషయమై ఆలోచించలేదని రోడ్ల నిర్మాణంలో పనిచేసే కార్మికులకు కనీసవేతన చట్టం వర్తింపచేయడానికి ప్రభుత్వం ఏర్పరచిన కమిటి వీరి విషయాన్ని పరిశీలించినదని దాని సిఫారసులు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని సమాధానమిచ్చారు. సమ్మె నోటీసు ఉపసంహరింపబడవలెనని ఆశించారు.

హృద్రోగాలవల్ల మరణాలు

కొత్తఢిల్లీ, డిసెంబర్ 6

హృద్రోగాల వల్ల అంతకంతకు ఎక్కువగా మరణాలు సంభవించడాన్ని గురించి భారతీయ వైద్య పరిశోధనా మండలి పరిశోధనలు జరుపుతున్నదనీ, ఈ విషయమై సర్వేలు జరుగుతున్నాయనీ, అప్పుడే ఈ విషయమై ఒక నిర్ణయానికి రావడం సాధ్యం కాదనీ, ఆరోగ్య మంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్ రాజ్యసభలో ఈ వేళ డాక్టర్ ఎ. సుబ్బారావు ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

ఉద్యోగినులకు ప్రసూతి కాల రక్షణలు

లోకసభలో బిల్లు ప్రతిపాదన

న్యూఢిల్లీ, డిసెం 6

ప్రసూతి ముందు మరియు తర్వాతను స్త్రీల ఉద్యోగాలను కొన్ని సంస్థలలో క్రమ పరచి వారికి సౌకర్యాలు కల్గింప చేసేందుకు ఉద్దేశించిన బిల్లు కార్మిక ఉపమంత్రి అవిదలిచే లోకసభలో నేడు ప్రవేశ పెట్టబడినది.

వృధాఅవుతున్న ఆహారధాన్యాలు

భారతదేశ ఆహారసమస్యను తీర్చగలవని ఒక శాస్త్రజ్ఞుని అభిప్రాయం

రోమ్, డిసెం 6

భారతదేశంలో పెరుగుతున్న జనాభాకు ఆహారాన్ని సమకూర్చే మనుష్యుని పరిష్కరించాలంటే ఆదేశంలో వృథాగా నష్టమైపోయేఆహార ధాన్యాన్ని కాపాడుకొంటే చాలునని డాక్టర్ ఎల్. ఫ్రాల్ అభిప్రాయపడుతున్నారు.

వీరు నాగపూర్‌లో సంవత్సరం పాటు ఆహార టెక్నాలజిస్టుగా పని చేసి ఇక్కడికివచ్చారు. సరియైన మార్కెటింగ్ లేక భద్రపరచే సౌకర్యాలులేక ఆట్టిపద్ధతులు తెలియక ఏటా మూడింట ఒకవంతు లేక సగం కూరగాయలు పండ్లు చెడిపోతున్నాయని ఆహారధాన్యాలవిషయంగూడా అంతేనని పురుగుపట్టడం, చెడిపోవడం ఎలుకలువగైరా తినడం జరుగుతున్నదని తెలుపుతున్నారువీరు.

తెలంగాణాలోని చెర్వులలో చేపలు పట్టుకొనిచ్చే హక్కు

పంచాయత్ సమితులకు అప్పగించబడినదని మంత్రి శ్రీ పళ్ళంరాజు ప్రకటన

హైద్రాబాద్, డిసెం 6

తెలంగాణాలోని 22 వేల చెర్వులలో చేపలు పట్టుకొనిచ్చే హక్కు ఆయా ప్రదేశాల పంచాయతీ సమితులకు ఇవ్వబడినదని నేటి సాయంత్రం శాసన మండలిలో మత్స్య పరిశ్రమ శాఖామంత్రి శ్రీ పళ్ళంరాజు తెలిపారు.

ప్రస్తుతం ఆంధ్ర ప్రాంతంలో అమలులోగల భారతీయ మత్స్య పరిశ్రమ చట్టాన్ని తెలంగాణాకు వర్తింపచేసే బిల్లుపై జరిగిన స్వల్ప చర్చకు సమాధానమిస్తూ మంత్రి పై అంశాన్ని వెల్లడించారు. ఈ చెర్వులలో చేపలుపట్టుకొనిచ్చేందువల్ల ప్రభుత్వానికి వచ్చేఆదాయం దాదాపు లక్షరూపాయలైతే ఈసొమ్ము సేకరణ వ్యవస్థపై దాదాపు 11 లక్షల రూపాయలు ఖర్చుచేయవలసి వస్తున్నందున ఈఅధికారాన్ని పంచాయత్ సమితులకు అప్పగించటమయినదని శ్రీ పళ్ళంరాజు తెలిపారు. కొన్ని స్థలాలలో చేపలు పట్టుకునేందుకు చెర్వులుహక్కుదారులు చేయబడి ఒక్కొక్కదానిపై రు. 2 మాత్రమే ఆదాయం వస్తున్నదని మంత్రి సూచించారు. తెలంగాణాప్రాంతంలో చెర్వులలో చేపలపెంపకాన్ని అభివృద్ధిచేయుటకు ప్రభుత్వం తగుచర్యలు తీసుకుంటుందని అన్నారు.

నేడు శాసనమండలి ఈబిల్లువేకాక హైద్రాబాద్ తునికి ఆకులచట్టాన్ని ఆంధ్రప్రాంతానికి వర్తింపచేసేబిల్లును గూడా ఆమోదించినది. తునికిఆకులు బీడీలతయారీకి ఉపయోగింపబడుతవి. ప్రభుత్వపు అడవులుమరియుభూముల నుండి ఈఆకును అక్రమంగాకోసి అమ్ముకోడాన్ని నిరోధించుటకు ఈ ఆకు సేకరణ మరియు అమ్మకాన్ని క్రమపరచేందుకు ఈబిల్లు తోడ్పడగలదు.

గాంధార్లసర్కిల్లో పులి

20 పశువుల పొట్టబెట్టుకున్నదని వెల్లడి

హైద్రాబాదు, డిసెంబర్ 6

శాసన మండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో అటవీశాఖ మంత్రి శ్రీ పళ్లంరాజు ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ఆదిలాబాద్ జిల్లా లక్షటిపేట తాలూకాగాంధార్ల సర్కిల్‌లో 1959 డిసెంబర్ మరియు 1960 ఫిబ్రవరి మధ్యకాలంలో ఒక పులి ఇరువది పశువులను చంపివిన్నదని తెలిపారు.

బహుశః ఆ పులి వధింపబడి ఉండవచ్చునని ఇప్పుడు ఆప్రాంతంలో పశువులు పులివాత పడ్డట్టు ఎట్టి సమాచారం అందడంలేదని తెలిపారు వీరు.

రాష్ట్ర సాహిత్యఅకాడమీ బహుమతుల పోటీ

గ్రంథాల సమర్పణకు గడువు జనవరి 31 వరకూ పొడిగింపు

హైద్రాబాద్, డిసెం 6

"తెలుగు ఛందోరీతులు" "ఆంధ్ర సారస్వతమునందలి వీర రసము" అను విషయములపై ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ఇటీవలే బహుమతులను ప్రకటించి ఉంది. ఈ విషయాలపై గ్రంథాలు చేరవలసిన ఆఖరు తేది 1960 డిసెంబరు 31, కాని పలువురు యీ గడువు చాలదని తెలుపుటవల్ల గడువు తేదిని 1961 జనవరి 31 వరకు పెంచుతూ అకాడమీ నిర్ణయించినట్లు కార్యదర్శి శ్రీ దేవులపల్లి రామానుజరావు (ఎం. పి.) ప్రకటిస్తున్నారు.

తదుపరి వచ్చిన ఎంట్రీలు స్వీకరింపబడవు.

గుర్రపు జబ్బువల్ల ఒక్క నెలలో 478 గుర్రాల మృతి

శాసనమండలిలో మంత్రి శ్రీ పళ్ళంరాజు వివరణ

హైద్రాబాద్, డిసెం 6

ఇటీవల ఒక్కనెలలోనే ఆంధ్రప్రదేశులో ఆఫ్రికా గుర్రపు జబ్బు మూలముగా 478 గుర్రాలు చనిపోయినట్లు నిన్న శాసనమండలిలో పశుసంవర్ధక శాఖ మంత్రి శ్రీ ఎం. పళ్లం రాజు అన్నారు. ఆంధ్ర ప్రాంతములో అమల్లోఉన్న కేంద్రచట్టము గ్లాండర్స్ అండ్ ఫార్సీచట్టాన్ని తెలంగాణకు కూడా వర్తింపజేసే బిల్లును ప్రతిపాదిస్తూ శ్రీ పళ్ళంరాజు యీ విషయం ప్రకటించారు.

మద్రాసు పశుసంపదభివృద్ధి చట్టం (1940), మద్రాసు పశువ్యాధులచట్టం (1866), మద్రాసు రిండర్ పెస్టు చట్టం (1941) అను కూడా తెలంగాణాకు విస్తరిస్తూ మరి మూడు బిల్లుల్ని నిన్న శాసనమండలి ఆమోదించింది.

చైనాపద్ధతి వరిసాగు లాభసాటి కాదు

కొన్నిచోట్ల ప్రయోగానంతరం వదులు కోబడిందని కేంద్రమంత్రి వివరణ

న్యూఢిల్లీ, డిసెం 6

కొన్ని కేంద్రాలలో మచ్చుప్రయోగాలు జరిపిన అనంతరము, చైనా వరిసాగు పద్ధతిని వదులుకోవడమయిందని కేంద్రవ్యవసాయశాఖ ఉపమంత్రి శ్రీ ఎమ్. వి. కృష్ణప్ప రాజ్యసభలో శ్రీ ఎస్. సి. దేబ్ అడిగిన ప్రశ్నకు లిఖితపూర్వకముగా సమాధానము చెబుతూ తెలియ జేశారు.

వివిధ కేంద్రాలలో జరిగిన ప్రయోగాలను బట్టి, యీపద్ధతి సేద్యానికి ఎక్కువ ఖర్చు అవుతుందనీ జపాను సాగుపద్ధతి కంటేగూడా స్థానిక మేలిరకము వరిసాగు పద్ధతులకంటేగానీ యిది శ్రేష్ఠమైనది కాదని తెలిందని శ్రీకృష్ణప్ప వివరించారు.

లుముంబాపట్ల అమానుష ప్రవర్తన

న్యూయార్క్, డిసెం 6

కాంగో మాజీప్రధాని పాట్రిస్ లుముంబాను ధిస్‌విల్లీలో ఏకాంత కారాగారములో బంధించారనీ ఆతనికి తీవ్రముగా గాయాలు తగిలాయనీ ఆతనిపట్ల అమానుషముగా ప్రవర్తిస్తున్నారనీ గతరాత్రి ఇక్కడ అధికారికంగా ధ్రువపరచబడింది.

లుముంబాను చూడడానికి సమితి అధికారులకు అంతర్జాతీయ రెడ్‌క్రాస్ ఉద్యోగులకుకూడా అనుమతి లభించడములేదు.

లుముంబాపట్ల అమానుష ప్రవర్తనల వార్తను కాంగో రక్షక దళాధికారులు ఖండిస్తున్నారు.

లుముంబాను గురించిన సమాచారాన్ని డాగ్‌హామర్‌షెల్డుకు సమితి ప్రతినిధి శ్రీరాజేశ్వరదయాళ్ పంపారు.

4 వ వారము!
వల్లపరెడ్డి బ్రదర్స్
కన్న కూతురు
తా: అంజలీదేవి, నాగేశ్వరరావు, జేబిఉమ.
కమల్
హైద్రాబాద్.
అలంకార్
సికింద్రాబాద్.
ఆటలు: 6-00, 9-30.
—మహేశ్వరి పిక్చర్స్ విడుదల.
(Trupix)

కార్యదర్శి సం॥ మార్గశిర బహుళ చవితి రా 6 53 పుష్యమి పూర్తి ప వ 2-4 మొ: 3-52 వరకు (శాలివాహన శకము: 1883) 1960 డిసెంబరు 7 బుధవారము

"ఉరిఁ బాసి యేమి దలఁతో యరిత్వమున విను ము ప్రబలుఁడైన యతనితో వెరవున సంధి యొనర్చియుఁ గరంబు నమ్మమియ నీతి గాఁ గొంద్రు బుధుల్."

- భారతము (శాంతి)

గోలకొండపత్రిక
ఫోన్. నెం 35280
1960 డిసెంబర్ 7
బుధవారము

నిరాయుధీకరణ-అగ్రరాజ్యాలు

ఐక్యరాజ్య సమితి ఎంతగా ప్రయత్నించుచున్న నూ నిరాయుధీకరణ సమస్య ఒక పరిష్కార మార్గమును త్రొక్కుననెడి ఆశ కనిపించుటలేదు. ఇందుకు అగ్రరాజ్యములే మూల కారణమని గ్రహింపవచ్చును. రెండు భిన్న కూటములుగా మారిన అగ్రరాజ్యములు నిరాయుధీకరణను తమ తమ అనుకూల పద్ధతులలో సాధించుకొనజూచుటచే యీ సమస్య పరిష్కారము కాకపోగా మరింత పీటముడి పడుచున్నది. ప్రపంచమును తమ అభిప్రాయాలకు, తమ పద్ధతులకు అనుకూలముగా నడిపించుకొనవలెననెడి తాపత్రయముతో అగ్రరాజ్యములు ప్రతి సమస్యను జటిలము చేసి పరిష్కారమునకు దారి తీసెడి ఘనత ఇతరులకు రాకుండ చూడవలెననెడి మూర్ఖత్వమును ప్రదర్శించుచున్నవి.

అగ్రరాజ్యముల యీ ప్రవర్తనను కేంద్ర విద్యామంత్రి డాక్టర్ శ్రీ మాలి గారు చాలగట్టిగా విమర్శించియున్నారు. అగ్రరాజ్యముల విధానము కేవలము మౌఢ్యమని వారు విపులముగా తెలిపియున్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయమున స్నాతకోపన్యాసమిచ్చుచూ శ్రీ మాలిగారు యీనాడు మానవుడే మానవునికి శత్రువుగా మారుచున్నాడన్న పరిస్థితిని చక్కగా తెలిపియున్నారు. "మానవజాతి మారణాయుధాలను సహస్రగుణితముగా వృద్ధిపరచుకొనుటలో నిమగ్నమైపోయినదేగాని, ఆ శక్తిని శాంతియుత ప్రయోజనములకు పూన్చగల నైతిక రాజకీయ వ్యవస్థను రూపొందించుకొనుటకు ఎంతమాత్రము కృషి చేయుటలేదు. అప్పుడప్పుడు అణువులను శాంతికోసం వినియోగించవలెనని కొందరు కబుర్లు చెప్పుట కద్దు. కాని క్రియాత్మకముగా యీ విషయమున జరిగినది శూన్యము" అని డాక్టరు శ్రీ మాలి గారు కుండ బ్రద్దలు కొట్టినట్లు చెప్పియున్నారు. వారు పేర్కొనిన అంశములు సర్వ సత్యములుగా నున్నవి. అనుమానములకు, ఉద్రేకములకు, ప్రతిష్ఠాపరత్వమునకు అగ్రరాజ్యములు సతమతమగుట మానవాంత కాలము యీనాడు ప్రపంచమును పీడించుచున్న సమస్యలు ఒక్కటైనను పరిష్కరింపబడునను ఆశ అంతంత మాత్రముగనే యున్నది.

పాశ్చాత్య ప్రపంచమున యీ అభిప్రాయములను ఖాతరు చేయువారు లేరేమోగాని ప్రాచ్యదేశాలన్నియూ యీఅభిప్రాయమునే కలిగియున్నవనుట నిర్వివాదాంశము. నిరాయుధీకరణను సాధించుటకై ప్రస్తుతము సిద్ధమైయున్న అణ్వస్త్రములను వాడుటను విరమించవలెనను ఖాతము కలదు. ఇందువలన లాభించెడిది గొప్పగా యుండజాలదు. అసలు అణ్వస్త్రముల తత్వమే ప్రపంచమునుండి నిష్క్రమించవలెను. ఇందుకై డా॥ శ్రీ మాలిగారు ఉద్బోధించినట్లు అణ్వస్త్ర సన్నాహసముకన్న అణ్వస్త్రములనురద్దుపరచుటయే కర్తవ్యము.

ఆంధ్ర విశ్వవిద్యాలయ స్నాతకోత్సవ సభావేదికనుండి డా॥ శ్రీ మాలిగారు కావించిన మహోపన్యాసమున సహజీవన సిద్ధాంతము బాగుగా పొందుపరుపబడినది. ఆంధ్రులుసహజీవన సిద్ధాంతవాదులు. ప్రపంచ స్థాయిలో నిర్వహింపబడవలసిన యీ సిద్ధాంతము అంతర్ రాష్ట్ర స్థాయిలోకూడా నిర్వహింపబడవలెననియే ఆంధ్రులు సర్వదా వాంఛించుచున్నారు.

ఇందుకు కృష్ణా గోదావరీ నదీ జలముల వివాద సందర్భమున మన పి. డబ్ల్యు.డి. మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుగారును ప్రభుత్వమును ప్రతిపక్ష సభ్యులునూకూడ ఏకగ్రీవాభిప్రాయమును వెల్లడించియుండుట ముదావహము. ప్రపంచ స్థాయిని అవసరమైన సహజీవనమును అంతర్ రాష్ట్ర స్థాయినికూడా అలవరుచుకొనుటయందే రాష్ట్రములు నిమగ్నమైయున్నచో వివాదములు సమసిపోయి దేశము పటిష్ఠమై నిరాయుధీకరణను త్రికరణ శుద్ధిగా కోరుతున్న భారతదేశం జగజ్జ్యోతిగా రూపొందగలదు.

కావున నిరాయుధీకరణము సాధింపబడుటకు అగ్రరాజ్యములయందు భౌతికపు విలువల గొప్పతనపు దృష్టి తగ్గి సహజీవనము రాజకీయ నైతికతల విలువలు హెచ్చి అంతశ్శుద్ధి ఏర్పడవలెను. ఇందుకు భారతదేశపు మార్గదర్శకత్వమే గత్యంతరము.

యూనెస్కో సీట్లు పెంపుదల

రాజకీయ సంఘములో తీర్మానానికి ఓటమి

న్యూయార్క్, డిసెం 6

ఐక్యరాజ్యసమితికి చెందిన యూనెస్కో సభ్యత్వ సంఖ్య పెంచాలన్న తీర్మానాన్ని రాజకీయసంఘము ఓడించింది. స్థానాన్ని భౌగోళిక ప్రాధాన్యము దృష్ట్యా పునర్వ్యవస్థీకరించాలనికూడా ఆ తీర్మానములో కోరబడింది. యూనెస్కో సభ్యత్వము 18 నుండి 24కు పెంచాలన్న ఆతీర్మానానికి అనుకూలముగా 88ఓట్లు, ప్రతికూలముగా 41 ఓట్లు వచ్చాయి, 17 రాజ్యాలు తటస్థముగా ఉన్నాయి.

రిఫ్లెక్టర్ టెలిస్కోపుకు బ్రహ్మాండమైన దర్పణం

లెనిన్‌గ్రాడ్, డిసెం 6

ఇక్కడి ఆప్టికల్ యాంత్రిక కర్మాగారము ఒక రిఫ్లెక్టర్ టెలిస్కోపుకోసమై ఒక పెద్ద అద్దాన్ని తయారు చేసింది; యిది యూరప్ అంతట్లోకి పెద్దది. దీని వ్యాసరేఖ 2.6 మీటర్లు, బరువు 4 టన్నులు.

సోవియట్ ఇంజనీర్లు డిజైన్ చేసిన యీదర్పణ దూరదర్శిని నక్షత్రమండలాన్ని పరిశీలించడానికి ఉద్దేశించబడింది. ఇది క్రిమియన్ ఖగోళ పదార్థ విజ్ఞాన పరిశోధనాలయంలో అమర్చబడుతుంది.

ఈ టెలిస్కోపు స్వయము చలనక పద్ధతిపై పనిచేస్తుంది.

ఒకదూరదర్శినికోసమై 40టన్నులు బరువు కలిగి ప్రపంచమంతట్లోకి పెద్దదిగా వుండే ఒక దర్పణాన్ని నిర్మించడానికి కర్మాగారము సన్నాహమవుతూంది.

చేతివృత్తులకు కార్పొరేషన్

అన్ని అంశాల పరిశీలనకు ఏర్పాటు చేయబడవచ్చునని మంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ సూచన

హైద్రాబాద్, డిసెం 6

చేతివృత్తులకు సంబంధించిన అన్ని అంశాల పరిశీలనకూ ఒక కార్పొరేషన్‌ను నెలకొల్పాలనే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని లఘు పరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ నిన్న యిక్కడ ప్రభుత్వ చేతివృత్తులు, కుటీర పరిశ్రమల ఎంపోరియంవద్ద అఖిల భారత చేతివృత్తుల వారోత్సవాన్ని ప్రారంభిస్తూ అన్నారు.

కళాకారులు సంఘటితం కావాలని మంత్రి అన్నారు. చేతిపని వస్తువుల విక్రయ సౌకర్యాల్ని ప్రస్తావించి ఆ వస్తువులు సామాన్య మానవునికి కూడ అందుబాటులో ఉండడానికై ధరలు చౌకగా ఉండాలన్నారు. దేశంలో జీవన వ్యయప్రమాణం పెరగడంతో బాటు చేతితో తయారుచేసిన వస్తువుల వినియోగంకూడ పెరగగలదన్నారు.

చేతిపని పరిశ్రమలకు ప్రజా సహకారం చాల అవసరమని ఆయన విజ్ఞప్తి చేశారు.

వాణిజ్యపరిశ్రమలశాఖ జాయింట్ డైరెక్టర్ డా॥ ఆర్. వి. రావు రాష్ట్రములో చేతిపనుల విషయమై సాధించిన అభివృద్ధిని సమీక్షించారు

రేడియో ప్రసార సౌకర్యాలు

న్యూఢిల్లీ, డిసెం 6

ద్వితీయ ప్రణాళికా కాలములో రేడియో ప్రసార సౌకర్యాలకల్పనకు కేటాయించబడిన మొత్తము పూర్తిగా ఖర్చు పెట్టబడలేదని కేంద్ర సమాచార రేడియోశాఖామంత్రి డాక్టరు బి. వి. కేస్కర్ యీవాళ లోకసభలో శ్రీ తంగమణి అడిగిన ప్రశ్నకు లిఖిత పూర్వకముగా సమాధానముచెబుతూ తెలియ జేశారు. ప్రసార సౌకర్యాల అభివృద్ధికి ద్వితీయ ప్రణాళికలో రూ. 8 కోట్లు కేటాయించబడగా, దాదాపు రూ. 180 లక్షలు యింకా మిగిలి పోతుందని అంచనా అనిఆయన వెల్లడించారు.

కొన్ని పెద్ద పథకాలకు అవసరమైనంతగా, విదేశ మారక ద్రవ్యము లభ్యము కాకపోవడము, స్థలాలనూ, భవనాలనూ స్వాధీనపరుచుకోవడములో ఆలస్యముకావడము- యివే సొమ్ము ఖర్చు కాకుండా మిగిలిపోవడానికి ప్రధాన కారణాలనీ, వీలైనంతవరకూ, భౌతికలక్ష్యాల సాధనకు కృషి చేయడమవుతుందనీ డాక్టరు కేస్కర్ చెప్పారు.

నిరుడు జెనీవాలో జరిగిన అంతర్జాతీయ టెలికమ్యూనికేషన్లసమాఖ్య తీర్మానము మేరకు, దేశవ్యాప్తంగా అనేక మీడియం వేవ్ ట్రాన్స్మిటర్లను నెలకొల్పాలన్న ప్రతిపాదన ఆమోదించబడిందనీ, మిగులు సొమ్ములో చాలాభాగము యీపథకము క్రింద వెచ్చింపబడుతుందనీ కూడా డాక్టరు కేస్కర్ అన్నారు.

హృద్రోగాలవల్ల మరణాలు

హృద్రోగాలవల్ల అంతకంతకు ఎక్కువగా మరణాలు సంభవించడాన్ని గురించి భారతీయ వైద్య పరిశోధనామండలి పరిశోధనలు జరుపుతున్నదనీ, ఈ విషయమై సర్వేలు జరుగుతున్నాయనీ, అప్పుడే ఈ విషయమై ఒక నిర్ణయానికి రావడము సాధ్యముకాదనీ, ఆరోగ్యమంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్ రాజ్యసభలో ఈవేళ డాక్టరు ఎ. సుబ్బారావు ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

నిజామాబాదులో సైకిల్ పందెములు

నిజామాబాద్, డిసెం 6

నిజామాబాద్ సైట్‌క్లబ్ తరపున సైకిల్ పందెములు ఇటీవల జరుపబడినవి.

25 మైళ్ళ పందెములో 53 మంది పాల్గొనిరి. ప్రథముడుగా శ్రీ ముస్తాఖ్ హమ్మద్ (బోధన్ ఫ్యాక్టరీ కార్మికుడు) ద్వితీయుడుగా శ్రీ బాబు మియ్య (నిజామాబాద్), తృతీయుడుగా శ్రీ అబ్దుల్ ఖాదర్ నెగ్గియుండిరి. ఆరుమైళ్ళ పందెములో 19మంది పాల్గొనిరి. ప్రథముడుగా శ్రీ మహమ్మద్ పాషా, ద్వితీయుడుగా శ్రీ యస్. సూర్యప్రకాశ్ (గిర్రాజ్ కళాశాల) తృతీయుడుగా శ్రీ అబ్దుల్ లతీఫ్ నెగ్గియుండిరి. ఒక మైలు పందెము ప్రత్యేకము స్త్రీలకొరకు జరిగెను. దీనిలో ఆరుగురు పాల్గొనిరి. ప్రథములుగా కుమారి రమ, ద్వితీయగా కుమారిరోహిణి, తృతీయగా కుమారి వసంత నెగ్గిరి. వీరిలో 25మైళ్ళ పందెములో నెగ్గిన ప్రథముడగు శ్రీ ముస్తాఖ్ హమ్మద్‌కు రోడు స్టార్ సైకిల్ బహుమతిగా యివ్వబడెను. తదితరులకు కప్పులు యివ్వబడినవి. ఈ బహుమతులు శ్రీ మతి విలియం (రోట్రి క్లబ్ అధ్యక్షుని సతి) అందజేశారు. (మా. వి)

కాంగ్రెస్ భక్తులకే ప్రభుత్వ భూములు

రాజకీయబాధితుల నిర్వచనంపై అసెంబ్లీలో ప్రశ్నల పరంపర

హైద్రాబాద్, డిసెం 6

రాజకీయ బాధితులకు భూమి నికేటాయించడంలోని సూత్రాలపయినేడు రాష్ట్ర శాసనసభలో ప్రశ్నల వర్షం కురిసింది.

కాంగ్రెసు భక్తుడై ఉండటమే అవసరమా దేశభక్తుడైతే చాలా అని ఒక కమ్యూనిస్టు సభ్యుడు ప్రశ్నించాడు.

ఉప ముఖ్యమంత్రి అవునని సమాధానమిస్తూ యీనిర్వచనాన్ని భారత ప్రభుత్వం, దేశంలోని యితర రాష్ట్రాలు ఆమోదించినవనీ, దీనినే యీ రాష్ట్రం కూడ పాటిస్తున్నదనీ అన్నారు.

ఆయన సప్లిమెంటరీలకు జవాబిస్తూ కాంగ్రెసు స్వరాజ్యం రావడానికి కారణమనీ అందుకే ఆ నియమమనీ చెప్పారు.

ఇదిరాజకీయ విచక్షణక్రిందికి వస్తుందని శ్రీ రావినారాయణ రెడ్డి (కమ్యూనిస్టు) అన్నారు.

కాంగ్రెసులోనే ఉండిపోయినబాధితులే ఆ ప్రయోజనాన్ని పొందుతున్నారనీ, యితర రాజకీయ పార్టీల్లో చేరినవారికి ఆ సౌకర్యం కలగడంలేదనీ ప్రతిపక్ష సభ్యులన్నారు.

ఈరాష్ట్రం యితరరాష్ట్రాలలోగల పద్ధతినే అవలంబిస్తున్నదని ఉపముఖ్యమంత్రి అన్నారు. దీనిని మార్చవలసిన అవసరం లేదన్నారు.

కొల్లేరులో సహకార సేద్యసంఘం

శాసనసభలో ఉప ముఖ్యమంత్రి శ్రీ రంగారెడ్డి వివరణ

హైద్రాబాదు డిసెం 6

ఉపముఖ్యమంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డి నేడు రాష్ట్రశాసన సభలో శ్రీ విశ్వేశ్వరరావు ప్రశ్నకు జవాబిస్తూ కృష్ణాజిల్లాలోని కొల్లేరులో కొంతప్రాంతానికి ఒక సమితిసహకార సేద్యసంఘం ఏర్పడిన దన్నారు. సగం చేరు పెట్టుబడి నిమిత్తం రు. 9140ని ప్రభుత్వంమంజూరిచేసింది. ఇదిగాక యీ సంఘం కేంద్రం నుండి వ్యవసాయ పనులకు రు. 1,15,000 అప్పుతీసుకొంది. ఈ సంఘానికి 1161 ఎకరాలభూమి కేటాయించ బడింది.

ధరల పెరుగుదల

ప్లానింగ్ మంత్రి శ్రీ పి. రంగారెడ్డి అడేనభ్యుని ప్రశ్నకు జవాబిస్తూ ధరలు పెరుగుదల విషయం ప్రభుత్వానికి తెలుసునన్నారు. సరఫరా, డిమాండ్, పెట్టుబడుల సరళి మున్నగు అనేకాంశాలపై యీ ధరల స్థాయి ఆధారపడి ఉంటుంది గనుక రాష్ట్ర ప్రభుత్వమే దాన్ని క్రమపరచ లేదని ఆయనన్నారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం

హైద్రాబాద్, డిసెం 6

ఆంధ్రప్రదేశ్ ప్రజా పార్టీ అధ్యక్షుడు శ్రీ తెన్నేటివిశ్వనాథం విజయవాడనుండి నేటి ఉదయం హైద్రాబాదు వచ్చారు.

పార్టీ ప్రధాన కార్యదర్శి అయిన మాజీమంత్రి డా॥ ఎ. వి. నాగేశ్వరరావు, శ్రీ ఎస్.కె.వి. కృష్ణారావతారం (ఎం.ఎల్.ఏ.లు), పార్టీసంయుక్త కార్యదర్శి శ్రీ మద్దూరు రామేశ్వరరావు ప్రభృతులు సాదరముగా స్వాగతమిచ్చారు.

విశ్వనాథంగారు రేపుమధ్యాహ్నం 2గంటలకు ఖైరతాబాద్ చింతలగూడలోని శ్రీ పెద్దాడ పాపారావు యింట రాష్ట్రప్రజాపార్టీ కార్యవర్గ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

అధికార భాషగా తెలుగు వినియోగం

ప్రభుత్వం నియమించిన స్పెషల్ ఆఫీసర్ కృషిపై అసెంబ్లీలో ముఖ్యమంత్రి వివరణ

హైద్రాబాద్, డిసెం 6

ప్రభుత్వ కార్యాలయాలలో తెలుగును ఉత్తరప్రత్యుత్తరాలకు వినియోగించేవిషయమై స్పెషల్ ఆఫీసర్ శ్రీ పి. జి. జేమ్సుతీసుకొన్న చర్యలపై ఒక వివరణాత్మకమైన ప్రకటనను శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (స్వ) ప్రశ్నపై ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య నేడు శాసన సభలో ఉంచారు.

తెలుగును అధికార భాషగాప్రవేశపెట్టే విషయమై శ్రీ జేమ్సునుప్రత్యేక ఉద్యోగిగా నియమించడం జరిగిందనీ, ఆతడు మద్రాసులోపర్యటించి అక్కడి పరిస్థితిని పరిశీలించి తన నివేదికను సమర్పించారనీముఖ్యమంత్రిఅన్నారు. తెలుగుటైప్ రైటర్‌కీ బోర్డు పరిశీలించబడుతున్నది. కీబోర్డును తయారుచేసే సందర్భములో దేశంలో టైప్ రైటర్‌లను ఉత్పత్తి చేయడానికి అధికారంగల వారి సమావేశం 5-10-1960 న ఏర్పాటు చేయబడింది.

శ్రీ వి. నారాయణమూర్తి అధ్యక్షతలో కమిటీ తెలుగు పార్టుహాండ్ మాన్యుయల్‌ను ప్రస్తుత అవసరాల దృష్ట్యా సంస్కరించాలనిసూచించినది. దినికొరకయి నిపుణులైనసంక్షిప్త లేఖకులతో ఒకసంపాదకవర్గాన్ని ఏర్పాటు చేయాలని కమిటీ సిఫార్సు చేసింది. ఈ సిఫార్సు విషయమై యింకా అంతిమ నిర్ణయం గయికొనబడలేదు.

ఆ స్పెషల్ ఆఫీసర్ కమిటీ సిఫార్సును పరిశీలించిన తరువాత శ్రీ శ్రీనివాసరావు వ్రాసిన తెలుగుపార్టుహాండ్ మాన్యుయల్‌ను యిద్దరునిపుణులయిన సంక్షిప్త లేఖకుల సహాయంతో సంస్కరించాలని సాంకేతికవిద్యాశాఖ డైరెక్టర్‌ను ప్రభుత్వం కోరాలని సూచించారు. ప్రభుత్వం తదనుగుణముగా ఉత్తర్వుల్ని జారీ చేసింది. ఆ పుస్తకములోని మూడు అధ్యాయాలు యిప్పటికి పూర్తయినవని సాంకేతిక విద్యాశాఖ డైరక్టర్ తెలియజేశారు.

అవిభక్త మద్రాసు రాష్ట్రం తెలుగును తూర్పుగోదావరి జిల్లాలో అధికార ఉత్తర ప్రత్యుత్తరాలకు వినియోగించాలని ఉత్తర్వుల్ని జారీచేసింది. స్పెషల్ ఆఫీసర్ 1959 ఆగష్టులో తూర్పు గోదావరి జిల్లాలో పర్యటించారు. ఆజిల్లాలోని వివిధ శాలూకాలలో 52 ఆఫీసులను సందర్శించి తెలుగును ఎలా ఉపయోగిస్తున్నదీ చూశారు. అక్కడ తెలుగులో ఉత్తర ప్రత్యుత్తరాల్ని కొనసాగించడానికి కొన్ని ప్రయత్నాలు జరుగుతున్నట్లు ఆయన పర్యటనవలన వెల్లడయినది. ఈ కార్యాలయాలలో - ముఖ్యముగా తాలూకాస్థాయిలో - ప్రజలతో ఉత్తర ప్రత్యుత్తరాలు ముఖ్యముగా తెలుగులో జరుగుతున్నవి.

ఉన్న అధికారులతో ఉత్తరప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో జరుగుతున్నవి.

పరిపాలనా సంబంధమయిన మాటలకు తెలుగులో "పదజాలం" (గ్లాసరీ) లేకపోవడము తెలుగును ప్రభుత్వ కార్యాలయాలలో ఉపయోగించడానికి ప్రతిబంధకంగా ఉంది.

రాష్ట్ర శాసనసభ స్పీకర్ అధ్యక్షతన ఒక కమిటీ శాసన, న్యాయ, పరిపాలనా పదజాలాన్ని రూపొందిస్తున్నది. స్పెషల్ ఆఫీసర్ కూడ ఆ కమిటీలో కోఆప్టెడ్ సభ్యుడు. ఆ కమిటి "ఎ" నుండి "జడ్" వరకూ అన్ని మాటలకూ తెలుగుమాటల్ని ఖరారు చేసింది. ఆ గ్లాసరీని చూసి ఎడిట్ చేయడానికి ఒక ఉపసంఘం కూడ నియమించ బడింది.

క్లుప్తంగా చెప్పాలంటే కార్యాలయాలలో తెలుగును ఉపయోగించడానికి ప్రోత్సాహమిచ్చే వివిధ చర్యలు గయికొనబడినవి. ఉద్యోగులు తెలుగులో ఉత్తర్వులు, ఉత్తరాలుపంపడానికి కృషిచేస్తున్నారు.

వాతావరణ ప్రకోపానికి కొత్త పరికరం

మాస్కో, డిసెం 6

వాతావరణాన్ని ప్రభావింపజేసే "వెదరోమీటర్" అనే యంత్ర సాధనాన్ని శాల్లిన్‌లో ఒక కార్మికుడు డిజైన్ చేశాడు. ఈ పరికర మిప్పుడు ఎక్కువసంఖ్యల్లో ఉత్పత్తి చేయబడుతుంది.

ప్లాస్టిక్కులు, రంగులు, వార్నిసులు, బిటుమెన్లు మొదలగు వివిధ పదార్థాల శక్తి రకరకాల వాతావరణ పరిస్థితులలో ఏవిధంగా వుంటుందో పరీక్షించడానికై యీపరికరం ఉద్దేశించబడింది. సాధారణంగా ఈ పదార్థాలను వివిధ వాతావరణప్రాంతాలలో ఆరుబయట పెట్టి పరీక్షించడానికి అనేక నెలలూ సంవత్సరాలూ పడుతుంది. ఈకొత్త పరికరంవల్ల యీపరీక్షలు అనేకరెట్లు త్వరగా జరుగుతాయి.

మానుకోటకు నీటి సప్లయి, డ్రెయినేజి

మూడో ప్రణాళిక ప్రథమ సంవత్సరంలోనే పథకాలు చేపట్టాల్సిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి

(మా. వి.)

మహబూబాబాదు, డిసెం 6

తృతీయ ప్రణాళిక ప్రథమ సంవత్సరములోనే మహబూబాబాదుకు మంచినీటి సప్లయి పథకాన్ని అమలు పరచాల్సిందిగా నగర మున్సిపల్ అధ్యక్షుడు శ్రీ కె. గోపాల్‌రావు ప్రభుత్వాన్ని కోరారు.

ఈ మంచినీటి సప్లయి పథకానికి రు. 871700లు ఖర్చుకాగలదు. సర్వేమున్నగువాటి నిమిత్తం 4 వేలు రు. మున్సిపాల్టీ ప్రభుత్వంవద్ద డిపాజిటు చేసి ఉందికూడా. మహబూబాబాద్ జనాభా 25వేలు ఉంది. పట్టణంలో వేళ్ళమీద లెక్కించగలన్ని బావులు మాత్రమే ఉన్నాయి. ఈ బావులు కూడా వేసవి కాలంలో ఇంకిపోతాయి. కాబట్టి మహబూబాబాదు పట్టణ మంచినీటి సప్లయి పథకానికి అధిక ప్రాధాన్యం యిచ్చి మూడో ప్రణాళిక మొదటి సంవత్సరంలోనే చేర్చాల్సిందిగా శ్రీ గోపాల్‌రావు ప్రభుత్వానికి వ్రాసిన ఒకలేఖలో కోరారు. పట్టణానికి 8 మైళ్ళ దూరములోనే మునేరు ప్రవహిస్తున్నది.

మహబూబాబాదుకు డ్రెయినేజ్ పథకాన్నికూడా మూడో ప్రణాళిక మొదటి సంవత్సరంలోనే చేపట్టాలని ఆయన కోరారు. దీనికై రు. 250000 ఖర్చుకాగలదు.

ఈ రెండు పథకాల్ని తక్షణం చేపట్టాలని కోరుతూ మహబూబాబాదు తాలూకా కాంగ్రెసు కమిటీ నుండి కూడా ప్లానింగ్ మంత్రికి మెమోరాండం పంపబడింది.

హెడ్మాస్టర్ ఆత్మహత్యా ప్రయత్నం?

మహబూబాబాదులోని ప్రభుత్వ బహుళార్థ సాధకోన్నత పాఠశాల గెజిటెడ్ హెడ్మాస్టర్ శ్రీ ఓ. రాఘవరావు (38) కత్తితో తనకు తానే పొడుచుకొన్నందున ఏర్పడినగాయాలతో 4వ తేదీన ఆసుపత్రిలో చేర్చబడ్డారు.

శ్రీ రాఘవరావు మరణవాఙ్మూలమిస్తూ పాఠశాల వ్యవహారాలలో యిటీవలి సంఘటనలకు విసిగి తాను యీ ఆత్మహత్యా చర్యకు పూనుకున్నట్లు పేర్కొన్నారు. కొందరు విద్యార్థులు యీ మధ్య ఒకటీచర్‌పై దౌర్జన్యం చేశారు. దీనిపై పల్గురు విద్యార్థుల్ని నస్పెండు చేశారు.

పిమ్మట వారు వ్రాత మూలకంగా తాము మంచిప్రవర్తన చూపగలమని హామీయిచ్చిన పిమ్మట తిరిగి పాఠశాలలో చేర్చుకోబడ్డారు.

ఉపాధ్యాయుల గౌరవాన్ని కాపాడేనిమిత్తం అని ఎర్ర పెన్సిలుతో ఒక కాగితంమీద వ్రాసిపెట్టి శ్రీ రాఘవరావుకత్తితో పొడుచుకున్నారు

శ్రీ రాఘవరావు గత అక్టోబరులోనే హెడ్మాస్టరుగా వచ్చారు. ప్రస్తుతం ఆయన వరంగల్‌కు కొనిపోబడి అక్కడి ఆసుపత్రిలో కోలుకుంటున్నారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

భూపతిపేటకు రోడ్డు

మహబూబాబాదు నుండి భూపతిపేటకు 11 మైళ్ళపొడవున మెటల్ రోడ్డును 8 న్నర లక్షల ఖర్చుతో నిర్మించడానికి రాష్ట్ర పబ్లిక్ వర్క్స్ శాఖ నిర్ణయించినట్లు తెలుస్తున్నది. ఈరోడ్డు నర్సంపేట- భూపతిపేట రోడ్డుకు భూపతిపేటవద్ద కలుపబడుతుంది. ఈ రోడ్డు నిర్మాణంలో మునేరుపైన, వట్టివాగుపైన రెండు వంతెనలు నిర్మించాల్సి రాగలదు. ఇక్కడినుండి నర్సంపేటకు వరంగల్ మీదుగా ప్రయాణం జేయవలసి వస్తున్నది (95 మైళ్ళు), యిప్పుడీరోడ్డు నిర్మిస్తే దూరం 30 మైళ్ళకు తగ్గుతుంది.

సాంఘిక విద్యకై వేరే డైరెక్టొరేట్

నగర సమావేశంలో తీర్మానం

హైద్రాబాదు, డిసెం 6

సాంఘిక విద్యా విభాగానికి ప్రత్యేక డైరెక్టొరేట్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర సాంఘిక విద్యా కార్యకర్తల సమావేశం వారు ప్రభుత్వానికి సూచించారు.

చాదర్ఘాట్ ప్రభుత్వోన్నత పాఠశాలలో జరిగిన సోషల్ ఎడ్యుకేషన్ వర్కర్ల సమావేశములో ఈ అభిప్రాయం వేర్కొంటూ తీర్మానం చేయబడింది. నూటికి నూరుపాళ్ళు అక్షరాస్యతను సాధించేందుకు సాంఘిక విద్యను క్రమబద్ధపరచగల ఒక సలహా సంఘంకూడ అవసరమని పేర్కొనబడింది.

ఒంగోలు కమీషనర్ బదిలీ దావా

ఒంగోలు, డిసెంబర్ 6

ఇటీవలనే ఒంగోలు పురపాలక సంఘ సభ్యులు శ్రీ శృంగారపు సీతారామయ్య నాయుడు కమీషనరును బదిలీ చేయు సందర్భములో ఒంగోలు పురపాలక సంఘము మీద చేసిన దావాలో అదనపు జిల్లా మునసబు శ్రీ వి. వి. యస్. కృష్ణమూర్తి తీర్పుచెప్పుచూ, ఒంగోలు పురపాలక సంఘ అధ్యక్షుల చర్యలు సక్రమమైనవ

మరుగుపడిన మాణిక్యాలు

3

బారిగడ్పుల ధర్మయామాత్యుడు

చరిత్రకెక్కని చరితార్థులందు ధర్మయామాత్యుడొకడు. ఈతని కృతి నృసింహ పురాణము. ఆరాధ్యాసముల గ్రంథమిది. కవితాలమిద మిత్థముగా దెలియదు. ఈ నాళపత్ర గ్రంథముకూడ గద్యాల సంస్థానము వారిచ్చినదే. మొదటికమ్మ, చివరకమ్మ రెండును లేకపోవుట వినారకరము. చివరి కమ్మనలన కనీసము ప్రతి వ్రాయబడిన తేదీయైనను తెలిసియుండును. ఉన్నగ్రంథముకూడ మిక్కిలి శిథిలావస్థలోనున్నది. గ్రంథ పరిస్థితి బట్టియు, లిపినిబట్టియు కనీసము 250 ఏండ్లకు పూర్వపు గ్రంథమని యూహింపవచ్చును. పోయిన మొదటికమ్మలో ఇష్టదేవతా స్తోత్రాదికము లుండి యుండును. రెండవకమ్మ ఆంజనేయ స్తోత్రముతో ప్రారంభమైనది. అటుతరువాత మూడు పద్యములందు పూర్వ గీర్వాణాంధ్ర భాషా కవుల నుతియున్నది. ఆ పద్యములిట్లున్నవి.

క॥ మనమునసే భజియింపుదు । నవనుతు వాల్మీకి వ్యాసు వనిమిషనూరన్
ఘనసుర వందితులను స । న్ముని మాన్యుల హరికథానుమోదితమతులన్.

ఉ॥ చారు మనఃప్రమోదమున సంస్కృత కావ్యమునం బ్రవీణుతా
ధీర మయూరు, బాణు, జయదేవుని జోరుని గాలిదాసునిన్
భారవి మాఘు బిల్హణుని భైరవునిన్ శివభద్రునిన్ హరిన్
గూరిమితో నుతింతు మదిగోరిన కోర్కెలను గ్రహింపగన్.

క॥ తగ నంధ్రభాషనేర్పరు । లగు నన్నయ భట్టు, తిక్కనాహ్వయు భీముని
నుగుణుని బమ్మెర పోతన । నొగిభాస్కరు రంగనాథునొనరదలంతున్.

పూర్వకవి సమాదరణమున సాధారణముగా కవిత్రయమును బేర్కొనుట పరిపాటి. కాని ఈ ధర్మయామాత్యుడు తాను నృసింహపురాణమును రచించువాడైనను ఎట్లాప్రగడను పేర్కొనక పోవుట వింతగానున్నది. అటుతరువాత కుకవి నిరాకరణంబు రెండు పద్యములందున్నది. వాని తరువాత వచన భాగమిట్లున్నది.

"అని యిష్టదేవతా ప్రార్థనంబును నూని వందనంబును కుకవి నిందనంబునుంగావించి యొక్క ప్రబంధంబు సేయబూని నువిభూషితుండైన మా యిష్ట దైవంబైన బారిగడుపుల నారసింహుని పాదారవిందంబులు నాడెందంబునం బొందుపరచి యొక్క రమ్యస్థలమున ధ్యానారూఢుండనై యున్న సమయంబున"—

ఈ బారిగడుపుల జట్రపోలు సంస్థానమందలిదివ్యస్థలము. కవి తనకులగోత్రాదులు చెప్పుకొన్నచోట ఇంటిపేరు చెప్పుకొనకున్నను, బారిగడ్పుల గ్రామనివాసి యగుటచేతను, బారిగడుపుల నృసింహస్వామి యిలువేల్పు కనుకను, ఇంటిపేరుకూడ బారిగడుపులవారనియే యుండునని యూహించినేనే కవి పేరునకుముందు బారిగడుపుల పదము చేర్చినాను. పై వచనము తరువాత తన యెదుట సాక్షాత్కరించిన బారిగడుపుల నృసింహుని వర్ణించు రెండు సీసపద్యములు గలవు. వాని తరువాత మరియొక వచనమిట్లున్నది.

"మరియు నద్దేవదేవుని శ్రీపాద సందర్శనానుభవుండనై మేనంబులు కాంకురంబులు నిగుడ జానేర్పు విభంబుల సన్నుతించి మదీప్సితంబు విన్నవించిన నన్నుం గరుణార్ద్రదృష్టి నిరీక్షించి దరహసిత వదనుండై యిట్లనియె. నీ యిష్టం బెరుంగుదు. మున్ను నీవు ద్విపద రూపంబుగా జేయించి నాకు సమర్పించిన నృసింహ పురాణం బంగీకరించితినని మరియు నిట్లనియె." ఈ ద్విపద నృసిహ పురాణమేమైనదో తెలియరాదు. కాబ్బాయ చరిత్రములందు దీనిపేరు కూడ కానవచ్చుటలేదు. "ద్విపద రూపంబుగా జేయించి" యనుటచే నీ ద్విపద కృతికర్త ధర్మయామాత్యుడో మరి యేకవియో సరిగా చెప్పలేము. పై వచనము తరువాత భగవదాజ్ఞ మరిరెండు పద్యములం దీతీరుగా కలదు.

క॥ విను మెరిగింపు చెదనేనీ, జనకుని గరుణించి నాడ సాక్షాత్కారం
బున మిమ్ము బ్రోతు నేని, ట్లనుదినమును సంతసిల్లు మని కడిమి మెయిన్.

క॥ ఒగివరసింహపు గాణం, బగణితమది వచనకావ్యమై భువిబరగం
దగ రచియింపుము ఈకృతి, జగతి బవర్తిల్లుమం దు కాశ్యపగుణుచున్.

ఈ రెండవ పద్యమున నీ కృతిని వచనకావ్యమని నామ. వచనశబ్దమున కీనాటి యర్థమేమి. పూర్వ మీశబ్దమునకు మరికొంత విశాలమైన పరిధి యుండేడిది.

ధర్మయామాత్యుడు భగవదాజ్ఞను తన తండ్రి కెరిగింప నాతడు కొడుకుతో నిట్లనును.

క॥ వరగ మన భాగ్యమున శ్రీ ధరుడార్త శరణ్యు డతిముదంబున మనలం
గరుణించి యిదట బ్రబలిన । తెరగే నెరిగింతు వినుము ధీరవిచారా.

గీ॥ ప్రబలముగ తొల్లి కశ్యప బ్రహ్మమాని
మహితుడై (శిథిలము) గౌతమి మధ్యదేశ
మునను తపమతి నిష్ఠతో మొనసిచేయ
వరుడుదైవ చక్రి వేడుము వరములనిన.

ఉ॥ సన్నుతులోలి జేయుదును సంయమిచంద్రుడు విన్న వించెనో
పన్నగతల్ప ఆర్తజనబాంధవ నన్గరుణించితేనినీ
విన్నగభూమి నిల్వుమిది యిష్టము నా కనినం బ్రియంబుతో
వెన్నుడు నిల్చి మానికిని వేడ్కజనింప బ్రసన్న చిత్తుడై.

క॥ అప్పురమాత్యుండిట్లని యానతిచ్చె. మునీంద్రా యీ స్థానంబు చిరకాలంబున నుండియు పుణ్య ప్రదేశంబుగావున బూర్వంబున చరణాద్రియు

ఈ స్థలంబు కలియుగంబున కాశ్యకల్లు నా బరగునని యానతిచ్చి యీ స్థలంబున వసియించియున్న యద్దేవదేవుని దివ్య మూర్తిన్ నా చిత్తంబున నిల్పి సుఖ శయనుండనైయున్న అప్పురుండరీకాక్షుండు నా స్వప్నంబున సాక్షాత్కరించి కశ్యపుడు నన్నిచటనుండగోరెను నీవును కాశ్యపగోత్రజనితుడవు కనుక నీ గిరి గహ్వరంబున బారిగడుపుల నరసి హమారి పేరుతో వలసెదను కోవెల గట్టించి పూజింపుమని చెప్పిన ప్రకారంబుగా నాతడు (కృతికర్త తండ్రి) ఆ చోటునుసాంగ కోవెల గట్టించె. ఆకోవెలయందే మన్నిద్దకాశ్యారులను ప్రతిష్ఠించి గొలువుమండస్వామి వారు వేంచేసి మనల బ్రోచుచున్నారు కనుక నీవా పరమాత్మునకీ ప్రబంధము నంకితము సేయుమని పుత్రునకుపదేశించి పుణ్య తీర్థాటనాభిలాషియై కాశికిం జనినట్లును కథాజ్ఞనుసరించి ధర్మయామాత్యుడు బారిగడుపుల నృసింహునకంకితముగా దీని రచించినట్లును గలదు. ధర్మయామాత్యుడీ పట్టున తన గురువంశాదికమును బేర్కొనినాడు.

గురువుల వంశ క్రమమిట్లున్నది! శ్రీ వత్స గోత్రజులగు నల్లాన్ చక్రవర్తులవారి కోవలో 1. చిట్టాచార్యులు 2. ధర్మాచార్యులు 3. రంగాచార్యులు నను మూడు తరములవారు రంగాచార్యులకు 1. ధర్మనాచార్యులు 2. చిట్టయాచార్యులు 3. నరసింహాచార్యులు 4. చింతామణి 5. ఘంటాచార్యులు ననువారు జన్మించిరి. పెద్దవాడైన ధర్మనాచార్యులవారి కుమారుడు రంగాచార్యులు కృత్తి కర్తకు గురువు. ఈ గురువులవారి గురువు శఠగోపజియ్యలని పేరు గాంచిన నరసయాచార్యులట. ఈ శఠగోపజియ్యలకు శ్రీమత్పరాంకుశ జియ్యలు గురువులట. ఇట్టి గురువుల యనుగ్రహంబునకు పాత్రులైన తమ వంశావతారమును గూడ కవి విపులముగా వర్ణించి యున్నాడు. కాశ్యపగోత్రజులైన తన తాత ముత్తాతలలో 1. అనంతరాజు 2. కృష్ణుడు 3. తిరుమలమంత్రి 4. తిమ్మమంత్రి (కృతికర్త తండ్రి) మున్నగువారల గూర్చియు వారి సతీమణులగూర్చియు చెప్పినాడు. తన తండ్రియైన తిమ్మమంత్రి కిరువురు భార్యలు. 1. కొండమాంబ (ఈమె రంగరాజు తిమ్మప్రధాని పుత్రికయట) 2 నరసమాంబ, కొండమాంబకు ఐదుగురు కూతుండ్రు మరియు రంగమంత్రి, ధర్మయ (కృతికర్త) యను నిరువురుకుమారులు. నరసమాంబకు ముగ్గురు కూతుండ్రు మరియు కొండప్పయను కుమారుడును కలిగిరి. వంశావతార వర్ణనము తరువాత పస్త్యంతములు చెప్పి కథా ప్రారంభమును నైమిశారణ్య వర్ణనముతో దొరకొనినాడు.

ఇది ఛేరునకు నృసింహపురాణము గాని ఇందు జయ విజయులెత్తిన మూడు జన్మంబుల కథలునుగలవు. ఆశ్వాసాంత గద్యములం బాయాశ్వాసములందున్న విషయములు క్లుప్తముగా చెప్పబడినవి. గ్రంథస్థవిషయమంతయు తెలియును గనుక వాని నిట నుట్టంకించుచున్నాను.

పరిసమాశ్వాసము:-

I "ఇది శ్రీ బారిగడుపుల నృసింహ వరప్రసాద కాశ్యపగోత్ర పవిత్రతిమ్మనామాత్య పుత్ర రంగనామ్నాయ సహోదర ధర్మయ నామధేయ ప్రణీతంబైన శ్రీ నృసింహపురాణంబను మహాప్రబంధంబునందు నైమిశారణ్య వర్ణనంబును, శౌనకాదిమునుల మహాత్మ్యంబును, నారదాగమనంబును, శౌనకాదిమునులకు నారదుండు భక్తి విజ్ఞాన ప్రకారం బెఱింగించుటయు, చతుర్వ్యూహ ప్రకారంబును, శ్రీహరి మహాత్మ్యంబును, సనకసనందనాదులకు యోగీశ్వరులు శ్రీహరి ద్వారపాలకులగు జయవిజయుల శపించుటయు, వారల కజ్ఞానాదనుండు ప్రత్యక్షం బగుటయు, బ్రాహ్మణ ప్రశంసయు, జయవిజయులు జన్మంబులకుం బాల్పడుటయు, నను కథలుంగల ప్రథమాశ్వాసము.

II ఇది...శ్రీ నరసింహ పురాణంబను మహాపుణ్య కథయందు నారదు జన్మంబును, సువర్ణోపాఖ్యానంబును, సముద్ర మథనంబును, అంబరీషోపాఖ్యానంబును, అందుంజక్రభీతి జెడిపరచిన దుర్వాసుండు క్రమ్మరి నంబరీషు మరుగుసొచ్చి బ్రతుకుటయు, కార్తవీర్యార్జునుని జన్మంబును, శ్రీహరిమూర్తియైన పరశురాము జన్మంబును, కార్తవీర్యార్జునుని వధయును, సుదర్శనోపాఖ్యానంబును, సుదర్శనుండు వేటకువెళ్లుటయు, నందు మాలినీకన్యం బరిగ్రహించి క్రమ్మరిపురికి విజయం చేయుటయు, నారాజోత్తము.....యవ్వరదరాజు నుద్దేశించి తపంబు సేయుటయు: వరలబ్ధుండై తిరుగం బురంబు ప్రవేశం బగుటయు, చంద్రవర్మ జయ విజయుల జన్మంబును, సుదర్శనుడు చంద్రవర్మకు పట్టాభిషేకంబు చేసి తపంబునకుం జనుటయు, జయ విజయులత్యుగ్ర తపంబున శ్రీమన్నారాయణదేవుని మెప్పించి యవ్వరంబు గనుటయు నను కథలుంగల ద్వితీయాశ్వాసము.

III ఇది...శ్రీ నృసింహ పురాణంబునందు కశ్యపదితి సంవాదంబును హిరణ్యకశిపు హిరణ్యాక్షుల జననంబును, వారల దిగ్విజయంబును శ్రీహరి వారాహావతారంబును, హిరణ్యాక్ష వధయును, అయ్యసురపట్టణంబు ఇంద్రుండు దాడి చెట్టంజనుటయు, కల్యాణదేవిం జెరవట్టుకొని ఇంద్రుడు క్రమ్మరి దివంబునకుం జనుటయు, నమ్మకునను నారదుండు విడిపించి క్రమ్మరి పురంబున కనుపుటయు, హిరణ్యకశిపుని మాహాత్మ్యంబునకు మెచ్చి వారి పితామహులు ప్రత్యక్షం బగుటయు, లబ్ధవరుండై హిరణ్యకశిపుండు తన పురంబునకు గ్రమ్మరి వచ్చుటయు, నయ్యసురేంద్రుని దిగ్విజయంబును, త్రిదివంబాక్రమించుటయు, ప్రహ్లాదు జన్మప్రకారంబును, నబ్బాలు విద్యాభ్యాస ప్రకారంబును, ప్రహ్లాదులద్దానవేంద్రు నెదుట విష్ణు ప్రశంస చేయుటయు, అద్దానికింగనలి అబ్బాలును తెగజూచుటయు, ప్రహ్లాద హిరణ్యకశిపు సంవాదంబును, ననుకథలుంగల తృతీయాశ్వాసము.

IV ఇది...శ్రీ నృసింహ పురాణంబునందు, ప్రహ్లాద హిరణ్యకశిపు సంవాదంబును, స్తంభోద్భవంబును,నృసింహావతారంబును,హిరణ్యకశిపు వధయును, మృత్యుంజయుండు శరభావతారంబున వచ్చి యణంగుటయును, నృసింహుని స్తుతియును, ప్రహ్లాదుని రాజ్యాభిషేకంబును, దానవ చోదితం(బైన) చంద్రరేఖను ప్రహ్లాదుడు వరించుటయు, క్రమంబునం బత్నీయుక్తుండై ప్రహ్లాదుం డమరలోకంబునకు దండయాత్రచనియమరుల నందిరం దోలి స్వర్గంబు నాక్రమించి యేలుటయు (.....) ప్రబోధితుండై హరిమీద దాడి చనుటయు, శ్రీహరి మాయవలన నద్దానవ సైన్యం బంతియు తమలోదారు కెరలి పోరి మృతిం బొందుటయు, ప్రహ్లాదునకు శ్రీహరి ప్రత్యక్షంబగుటయు, ఆతని యనుగ్రహంబువలన నే తత్సైన్యంబు మరల బ్రతుకుటయు, ఇంద్రదైత్యేంద్రుల స్నేహ బును, ప్రహ్లాదుండు తొల్లిటట్ల నృసిహ భక్తి పరాయణుండై తన పురంబునకేతెంచి రాజ్యంబున వసియించుటయు నను కథలుంగలిగి యొప్పు నృసింహ పురాణంబునందు చతుర్థాశ్వాసము.

V ఇది...శ్రీ నృసింహ పురాణంబునందు రావణ కుంభ కర్ణాదుల జన్మ ప్రకారంబును, వారలుసేయు అద్భుత పరాక్రమంబును, రామ లక్ష్మణ భరత శత్రుఘ్నుల జన్మప్రకారంబును, విశ్వామిత్ర యజ్ఞ రక్షణ బును, అహల్యా శాపవిమోచనంబును, వైష్ణవ పినాకాగాండీవంబుల జన్మంబును, ధనుర్భంగంబును, త్రిపుర విజయాఖ్యానంబును, సీతావివాహంబును, అయోధ్యా ప్రవేశంబును, పట్టాభిషేక విఘ్నంబును, వనవాస గమనంబును, ఖరదూషణాది రాక్షస విదారణంబును, సీతాహరణంబును, వాలి సుగ్రీవ జన్మప్రకారంబును, వాలి నిగ్రహంబును, సుగ్రీవ రక్షణంబును, దండయాత్రయు, సముద్ర బంధనంబును, రావణ కుంభ కర్ణాది రాక్షస సంహారంబును, సీతా సమేతంబుగా పుష్పకారూఢుండై రామచంద్రుడయోధ్యా ప్రవేశంబును, పట్టాభిషేకంబును రాఘవుండు తన మొదటి నెలవునకు జనుటయు నను కథలుంగల పంచమాశ్వాసము.

VI ఇది...శ్రీ నృసింహ పురాణంబునందు దేవకీ వసుదేవుల వివాహంబును, ...కనలి కంసుండు దేవకిని వధియింప గమకింప వసుదేవ ప్రార్థితుండై విడిచి పుచ్చుటయును, బల కృష్ణుల జన్మప్రకారంబును, వారలు చేయు అద్భుత పరాక్రమంబును, కంసవధయును, జరాసంధాది శత్రువుల అలజడికి మధురాపురంబు విసర్జించుటయు, ప్రజాసమేతంబుగా బల కృష్ణులు ద్వారకా ప్రవేశం బగుటయు, రుక్మిణీ కల్యాణంబును, రుగ్మిని తపోమాహాత్మ్యంబును, మన్మథుని జన్మ ప్రకారంబును, జాంబవతీ సత్యభామా కాళిందీ మిత్రవిందా నాగ్నజితీ భద్రాలక్షణల వివాహ ప్రకారంబును, నరకాసుర వధయును, కృష్ణుడు షోడశ సహస్ర దివ్యకాంతామణులం బరిణయం బగుటయు, స్వర్గ గమనంబును, పారిజాతాపహరణంబును, బాణాసుర యుద్ధంబును, ధర్మరాజ రాజసూయ ప్రారంభంబును, జరాసంధ వధయు శిశుపాల వధయును, పాండవ సాల్వ దంతవక్రాది శిరవిదారణంబును, కుచేలోపాఖ్యానంబును, హరిహరుల వీర్య విశేష తారతమ్యంబులును, ధ్రువోపాఖ్యానంబును, భృగుమహామునిగ్రహ.....తారతమ్యంబులరసి క్రమ్మరి మునుల కేర్పరిచిన యమ్మునులందరు శ్రీ వల్లభుండొక్కరుండే దైవ మని భావించు....."

చివరి కమ్మపోవుటచే నాకమ్మయందున్న భాగముకూడ మనకు దక్కకుండ పోయినది. ఈ నృసింహ పురాణపు మరియొక ప్రతి లభించినచో కాని శిథిల పూరణము సాధ్యము కాదు.

[ఆంధ్రప్రదేశ్ సాహిత్య ఎకాడమీ వారి సౌజన్యంతో]

---డాక్టర్ బి. రామరాజు

డిసెంబరు 15 న నౌకా దినోత్సవం

న్యూఢిల్లీ, డిసెంబరు 6

దేశం అంతటా డిసెంబరు 15 న నౌకా దినోత్సవం జరుగుతుంది. ఈ నౌకా దళ వారోత్సవాలు డిసెంబరు 12 నుంచి ఒక వారంపాటు జరుగుతాయి. జనబాహుళ్యానికి నౌకా దళ స్థావరాలను సందర్శించి నౌకా దళ కార్యకలాపాలను గురించివివిధులుగా తెలుసుకోడానికి అవకాశం కల్పించే నిమిత్తం క్రిందటి ఏడాదినుంచి యీ నౌకా దళ వారోత్సవాలు ఏర్పాటు చేయడం ప్రారంభించారు. బొంబాయి కొచ్చిన్, విశాఖపట్టణం, వంటి ముఖ్యమైన నౌకాదళ స్థావరాలలో యీ వారోత్సవాల సందర్భంగా కవాతులు, నౌకా దీపాలంకరణలు మొదలైనవి జరుగుతాయి.

నౌకా దళ ప్రధాన కార్యాలయమైన న్యూఢిల్లీలో నౌకా వారోత్సవం నాడు ఆక్టిరల్ భవనంలో నిందు జరుగుతుంది. ఈ సందర్భంలో నౌకా దళ ప్రధాన కార్యాలయం వారు ఒక ప్రత్యేక కరపత్రాన్ని ఉచితంగా పంచిపెడతారు, ఇందులో యీఏటి నౌకా దళ కార్యకలాపాలలో ముఖ్యమైనవి కొన్ని చిత్రీకృతమై ఉంటాయి.

నౌకా దళాధిపతి వైస్ ఎడ్మిరల్ ఆర్. డి. కటారీ డిసెంబరు 15 న ఆకాశవాణిద్వారా ఒక ప్రసంగం చేస్తారు.

రైలు ప్రయాణీకులకు ఇతోధిక సౌకర్యాలు

దక్షిణ రైల్వే పరిస్థితి గురించి పార్లమెంటు సభ్యుల చర్చలు

న్యూఢిల్లీ డిసెంబర్ 6

దక్షిణ రైల్వేలో పడక సౌకర్యాలు ఉన్న మూడంతస్తుల మూడవ తరగతి కొత్త నమూనా రైలు పెట్టెలను 6 జతల బ్రాడ్ గేజి రైళ్ళలోను, 2 జతల మీటరుగేజి రైళ్ళలోను ఇటీవల ప్రవేశపెట్టడం జరిగింది. కాగా వీటిలో చిట్టచివరగా యీ పెట్టెలను ప్రవేశపెట్టింది. మద్రాసు త్రివేండ్రం ఎక్స్‌ప్రెస్సులో, వీటినినవంబరు 15 వ తేదీన ఆ ఎక్స్‌ప్రెస్సును తగిలించారు. దక్షిణ రైల్వే వ్యవహారాలను పరిశీలిస్తున్న పార్లమెంటు ఇష్టాగోష్ఠి సంప్రతింపుల సంఘం సమావేశంలో యీ విషయం వెల్లడించబడినట్లు తెలుస్తున్నది. ఇక్కడ జరిగిన యీ సమావేశానికి రైల్వే మంత్రి శ్రీ జగ్జీవన్‌రాం అధ్యక్షత వహించారు.

డిప్యూటీ రైల్వే మంత్రులు శ్రీ సానవాజ్ ఖాన్, శ్రీ ఎస్. వి. రామస్వామి, మద్రాసు, ఆంధ్రప్రదేశ్, మైసూరు, కేరళ, మహారాష్ట్ర తాలూకు పార్లమెంటు సభ్యులు, రైల్వే బోర్డు అధ్యక్షుడు, రైల్వే బోర్డు సభ్యులు సమావేశానికి హాజరైనారు. ఈ ఏడు ఎప్రిలులో సంఘం క్రిందటిసారి సమావేశమైనప్పుడు, సభ్యులు చేసిన సూచనలపై రైల్వే అధికారులు తీసుకున్న చర్యలను దక్షిణ రైల్వే జనరలు మేనేజరు శ్రీ ఎ. సి. ముఖర్జీ వివరించారు. ప్రయాణీకులకు అదనపు సౌకర్యాలు, భోజన ఫలహారాది సౌకర్యాలు, కొన్నిరైళ్ళ వేగాన్ని త్వరితపరచడం, జంక్షన్‌లలో అందుకోవలసిన రైళ్ళు ఆనుపుపడేట్లు మూడడం, కొన్ని రైళ్ళను పునరుద్ధరించడం, కొన్ని స్టేషన్‌లలో వెనకటివలె తిరిగి రైళ్లు ఆగేటట్లు చూడడం, కొత్త స్టేషన్లు రైల్వే బూట్ ఏజెన్సీలు ఏర్పాటు చేయడం, కొన్ని స్టేషన్లను తీర్చి కట్టడం మొదలైన వివరాలకు సంబంధించి సభ్యులు ఆ సమావేశంలో అనేక సూచనలు చేశారు.

కాలికట్, పాల్ఘాట్ - కరైకుడి స్టేషన్లను తీర్చి కట్టేపని 1961-62 లో ప్రారంభం అవుతుందని శ్రీ ముఖర్జీ సభ్యులకు తెలియజేసినట్లు తెలుస్తున్నది. అనేక స్టేషన్లలో ప్రాథమిక సౌకర్యాలు కూడా చాలా కల్పించినట్లు ఆయన తెలియజేశారు.

కేరళ రాష్ట్రంలో 88 స్టేషన్లకు 53 స్టేషన్లలో ప్రయాణీకులకోసం ఆశ్రయాలు కల్పించడం జరిగింది. ప్రజల కోరికను అనుసరించి, పూనా-బెంగుళూరు సెక్షనులో రైళ్ళను బాగా త్వరితపరచడం జరిగింది అని కూడా ఆయన చెప్పారు.

సమావేశానికి 30 మంది పైచిల్కు పార్లమెంటు సభ్యులు హాజరైనారు. రైళ్ళ రాకపోకల వేళల్లో చేయవలసిన మార్పులు, కొన్ని రైళ్ళలో ముఖ్యంగా మూడవ తరగతి రైలు పెట్టెలలో రద్దీ, కొన్ని స్టేషన్లమధ్య ఓవరు - బ్రిడ్జీలు అండర్ బ్రిడ్జీల నిర్మాణం, కొన్ని స్టేషన్ల వద్ద వైద్యుతీకరణతోసహా ఇతర సౌకర్యాల ఏర్పాటు మొదలైన అనేక విషయాలను పార్లమెంటు సభ్యులు ప్రస్తావించారు.

భవిష్యత్తు ఎంత వేగవంతంగా ఉండబోతున్నది! భవిష్యత్తు ఎంతఇరుకైపోబోతున్నది!! భవిష్యత్తు ఎంత పారిశ్రామికవంతం కాబోతున్నది!!!

ఆలోచనలు చాల సమ్మర్దమైపోయి నుల్తాన్ బజారువంటి మెదడు ప్రతి వారికీ లభ్యమయ్యే భవిష్యత్తులోకి తొంగిచూస్తుంటే హైదరాబాదు నగరమంతా ఒక న్యూయార్కు యిపోయి ప్రతివాడికాలూ ఒక కాలైపోయి జీవితం స్కైస్క్రాపరైపోయి... అంతా ఏదో అయిపోయి...

ఈ ఉజ్జ్వలత్వాన్ని ఏమనినిర్వచించాలి? చాలా విచిత్రమైన స్పష్టాస్పష్టమైన కలవంటి భవిష్యత్తులోకి తొంగిచూస్తుంటే ప్రపంచమంతా టెక్నికలర్ సినీరమా- పెనోరమా, మనోరమా... అయిపోతున్నట్లే ఉంటుందిదూ!

ఏమిటో! ఇవ్వాళ్ళ ఇలాంటి ధోరణిపడింది! ఇది కవిత్వమూ కాదు, ప్రోజూ కాదు. ఈ రెండూ కాదని పించే భాషా మెస్మరిజం అనుకుంటాను. సరే, ఈ ధోరణికేంగాని-

ఇక రెండేళ్లుపోతే హైదరాబాదు నగరంలోని చాలాప్రాంతాలు మామూలు మధ్యతరగతి ప్రజలకుకూడా చోరశక్యంగానివవుతాయి. ఇప్పటి వరకూ ఇళ్ళుకట్టుకున్నవాళ్లు, ఇళ్లు గల వాళ్ళు ఎందుకూ కొరగాకుండా పోతారు! టవును ప్లానింగు పద్ధతే మారిపోవాల్సివస్తుంది. ఇకముందు ఇళ్లు కట్టేవాళ్ళయినా రెండేళ్లలో ఇండియాలోని మధ్యతరగతి ప్రజలకు పట్టవున్న ఉన్నతస్థాయిని దృష్టిలో వుంచుకొని ఇళ్ళుకట్టుకోకపోతే ఆతర్వాత పస్తాయించాల్సివస్తుంది. ఇప్పటికే సతమతమవుతున్న ఇళ్ళసమస్య మరీ వికృతమైపోతుంది. ఏమిటి? ఇంత ఇబ్బందికర వాతావరణమేర్పడుతుందని చెబుతూ భవిష్యత్తు బాగుంటుందంటావని నలుగురూ ప్రశ్నించవచ్చు. భవిష్యత్తు బాగుపడబోతున్నదికనుకనే యిలాంటి వాతావరణం ఏర్పడుతుంది మరి.

ఒక్కటే చెబుతున్నాను. ఇంటికి నాలుగయిదు గ్యారేజిలయినా ఉండనిది వీలుండదు. అసలు గ్యారేజీల సంఖ్య నాధారపరచుకొని ఇంటిప్లాన్లు తయారుచేయాలి. ప్రభుత్వంకూడా వ్యవసాయ గోదాములు కట్టినట్లు ప్రతి మొహల్లాలోను ఒక ప్రభుత్వగ్యారేజి కట్టించి ప్రజలకుతోడ్పడాలి. ఇకనుండి కట్టేఇళ్ళ మొదటి అంతస్తు కేవలం గ్యారేజీలుగానే ఉండాలి. 1963 నాటికి గ్యారేజీలు లేకపోతే ఇల్లు ఉండికూడా దండుగే అనిపించే రోజులువస్తాయి.

బాతాఖానీ క్లబ్ స్థాపించిన తరువాత యీ సమస్య ఏర్పడుతున్నది. ఎలా? ఇప్పుడు బాతాఖానీ క్లబ్బు సంచార క్లబ్‌గావుంది. ఇక మీదట అధికాగ్రక్షన్‌గా ఎలామారగలదు? ఇక మీదట ఎవరైనాఇద్దరు రోడ్డుపక్కన నిలచి మాట్లాడుకోడానికి వీలులేదు. రెండుకార్లునిలబడిమాట్లాడుకుంటాయి. మరి, రోడ్లు ఎంతగా వెడల్పు చేయబడాలో? నిజానికి 1963 నాటికి భారతదేశంలో ఒక్కనగరంకూడా పనికిరాకుండా పోతుంది. అందుకని ఇప్పుడే మేలుకొని న్యూయార్కులను ప్రతి నగరసమీపంలోనూ నిర్మిస్తూపోవడం ఉచితం. ప్రాప్తకాలజ్ఞుడికన్న దూరదర్శి మంచివాడుకదూ!

1963 నాటికి ఓపెన్ ఎయిర్ కార్ల స్టాండు సినిమాలు వుండాలి, లేకపోతే ఎలా? అమెరికాలో అలాంటి సినిమాలుంటాయని విన్నాను. ఆనుధ్య లండనులో కాబోలు కారులోనే సంసారం సాగించిన ఒకతనిని కోర్టుకీడ్చి శిక్ష వేశారట. అందుకని స్లీపర్లు ఇప్పటి నుండే ఆటువంటి కేసులన్నీ ఎలా డీల్ చెయ్యాలో జాగ్రత్తపడి నేర్చుకోవాలి. కోర్టులకుకూడా యిలాంటి కేసులు ఎక్కువకావచ్చు. కోర్టులకు కేసులు ఎక్కువకావడముంటే ప్రభుత్వానికి ఆదాయం మేకదండి! పోలీసు శాఖవారుకూడా అప్రమత్తంగా ఉండాలి; అంటే ఎక్కువమందికి పోలీసుఉద్యోగాలు రావచ్చు. ప్రతి సినిమాహాలువద్ద, హోటలువద్ద, మార్కెటువద్దసైకిలుస్టాండుల్లాగ 1963 నాటికి కార్ల స్టాండులు సిద్ధంకావాలి. ఈ పరిస్థితిలో కొత్తగా సెక్రటేరియట్ భవనాలు కట్టాలన్నతలంపు మానివేసి గుమస్తాలందరి అవసరాలకూ సరిపడేట్లు బ్రహ్మాండమైన ఐదంతస్తుల గ్యారేజీని ఎలక్ట్రికల్ కార్ లిఫ్టుల్ని ఏర్పాటుచేయించాలి. మన దేశానికి ఇది కొత్త కాబట్టి ప్రతి రాష్ట్ర ప్రభుత్వమూ ఇప్పుడే తొందరపడి ఇంజనీర్లను అమెరికాకు పంపించి యీ భారీ ఎలక్ట్రికల్ గ్యారేజీల నిర్మాణ శిక్షణ నిప్పించి సిద్ధపడాలి!

మనం ఒక్క అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుంటే ఇన్నివిధాల బహుళార్థ కాభివృద్ధి దానంతట అదే ఏర్పడుతుంది. "అందుకే భవిష్యత్తు ఉజ్జ్వలముగా ఉన్నట్లు కనిపిస్తున్నది. కాని సైకిళ్ళతోనే విరిగిపోతున్న నుల్తాను బజారు కార్లసేమి భరించగలదా అని నాకు విచారంవేస్తున్నది. మన నగరంలో కొన్నిప్రాంతాలు అసలు అగమ్యాలవుతాయనుకొన్నది అందుకే!

1963 లో హిమం, కాలినడక వారి పని చిక్కుల్లోనే పడుతుంది. రోడ్డు దాటాలంటే సాధ్యమా? కారువెంబడి కారుగా ఎన్నివందల కార్లు గడిచిపోతే ఒక్క పథికుడు రోడ్డు దాటడానికి ప్రయత్నించడానికి ఆలోచించగలడు? అసలు, మళ్ళీ చిన్నబుద్ధికాదూ- 1963లో పరిస్థితు ఉండాలిన అవసరమేమిటి?

ఇప్పుడు ఊహించలేకపోతున్నాం గానీ, 1963లో కొన్నాళ్ళుపోయిన తరువాత మనకే తెలిసివస్తుంది, కార్లకు హెలికాప్టర్ మతలు కూడా జోడించాలని? అప్పుడు మరో రెండేళ్ళలో-అంటే 1965 నాటికో లేక లేకనీసం 1966 ప్రారంభానికైనా హెలికాప్టర్ కంకార్లు తయారు చేయాల్సిరాగలదు.

అవునండి! మీకేం అర్థం కావడము లేదా? అయ్యోరామ! 1 63 నాటికి ఆరువేలు నెవకేమకోగల వారందరూ కార్లుకొనుక్కొనేట్లు చవుకకార్లు ఏడాదికి 25 వేలు- కొన్నాళ్ళుపోతే ఏడాదికి 50 వేలు-తయారుచేయడానికి మన ప్రభుత్వం నిర్ణయించండకదండి! ఇప్పుడు సైకిళ్ళు వాడేవాళ్ళంతా కార్లుకొనేయకతప్పదు. ఆపరిస్థితుల్లో యింతకుమునుపు ఊహించిన ఆవసరాలు మన నెత్తిన ఎక్కకతప్పదు. అందరూ కార్లు కొంటారాఅని అనుమానమా? ఎవరూకుకుంటారండి? ఇప్పుడు సైకిల్ కొనుక్కోడానికి మోటారుసైకిలు కొనుక్కోడానికి ప్రభుత్వం ఋణసహాయం చేసినట్లే అప్పుడు కార్లు కొనుక్కోడానికి తప్పకుండా సహాయపడుతుంది. మరి ఈ చౌక కార్ల పరిశ్రమ ప్రభుత్వ రంగంలోఉంటుందికనుక తప్పకుండా ఆ కార్ల అమ్మకానికి అన్నివిధాల సౌకర్యాలూ ఉంటాయి. 1963 లో కారులేనివాడు కార్యులేనివాడే!

1963 నాటికి రెండుపూటలా తిండి తినడం సమస్యకావచ్చు, సిఫార్సులు పరపతులు ఉపయోగించకుండా విజ్ఞానం ఆర్జించడం సమస్యకావచ్చు. చదివినా ఉద్యోగాలు దొరకడం సమస్యకావచ్చు. అవినీతి లంచగొండితనాల్లో సమాజం సమాధికాకుండా ఉండడం సమస్యకావచ్చు - అబ్బ! అభివృద్ధిఅంటేనే సమస్యలు. అయినా యీసమస్యలు బయటి ప్రపంచానికి తెలియవు కనుకసంభవగా "ఊపర్ షే ఖ్వాణి అందర్ పరేషానీ"గా ప్రతికళా బాదనేవాడేవడు? కాని మన దేశంలో మధ్యతరగతి వారందరికీ కార్లుకొనుక్కునే సౌకర్యాలు ఏర్పడ్డాయని పరాయిదేశాలు తెలుసుకొని ఎంత మురిసిపోతాయో గమనించండి! మనం ఇండియాకు ఇచ్చిన్న ధన సహాయము వృథా కావడంలేదని అవి తృప్తిగా విశ్వసిస్తేచాలు. పోనీయండి. మనఅభివృద్ధి దేశస్థులకు కాకపోయినా పరాయి దేశస్థులకు సంతృప్తి కలిగించినా చాలు. "పరులు మెచ్చిందే అందం" అన్నారు వెనకటికి!

భారతీయశాస్త్రసంస్థల్లో సమష్టి పరిశోధనలు

అ

ప్రణాళికాబద్ధంగా రాష్ట్రప్రగతి:

వైద్యసౌకర్యాలు-ఆరోగ్యాభివృద్ధి

ఆరోగ్యం లేకపోతే ఏమున్నా ప్రయోజనంలేదు కాబట్టి దేశంలో రోగాలను నిర్మూలించటానికి సర్వదా ప్రయత్నం సాగుతూఉండాలి. రోగాలువస్తే నయం చేయటంకంటే రోగాలు రాకుండా జాగ్రత్త తీసుకోటం ముఖ్యం. కానిఎంత జాగ్రత్త తీసుకున్నా "రాకస్‌మానవు హాని వృద్ధులు" అన్నట్లు ఏదోరోగం రాకుండాఉండదు. అందుకని రెండు రకాల చర్యలూ, కుటుంబంకోసం వ్యక్తీ, సమాజంకోసం ప్రభుత్వం తీసుకుంటూ, ఉండాలి.

రోగనివారణ సదుపాయాల్లో ముఖ్యమైనవి వైద్యశాలలు, వైద్యులు. ఇతర దేశాలమాట అంటుంచి, మనదేశంలో పరిస్థితులతో పోల్చి చూచినా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం వైద్యశాలల విషయంలో వెనుకబడే ఉంది.

గడచినరెండు ప్రణాళికలకాలంలో వైద్య సౌకర్యాల వృద్ధికి వీలైనంత పని జరుగుతూనే ఉంది. విశాఖపట్నంలోని కింగ్ జార్జి హాస్పిటల్‌లోని పడకల సంఖ్య మొదటి ప్రణాళికాకాలంలో1,000 దాకా పెంచారు. ఆంధ్ర వైద్య కళాశాలలో చేర్చుకునే విద్యార్థుల సంఖ్య కూడా 65 నుంచి 125 కి పెంచారు. ఒక ప్రాంతీయ పరిశోధనా కేంద్రంగూడా విశాఖపట్నంలో ఏర్పడ్డది. గుంటూరులోని జనరల్ హాస్పిటల్‌లో పడకల సంఖ్య 350 కి పెంచబడ్డది. కర్నూలు జనరల్ హాస్పిటల్ గూడా వృద్ధిపొందింది. తెలంగాణాలోని వైద్యశాలలు, కళాశాలలలోగూడా యీవిధంగా అభివృద్ధి జరిగింది.



కర్నూలు వైద్యకళాశాలా భవనం

రెండవ ప్రణాళిక క్రింద వైద్య సౌకర్యాలకోసం రూ. 541.11 లక్షలు కేటాయించారు. దీంట్లో మొదటి నాలుగేళ్లలో రూ. 367.34 లక్షలు ఖర్చు అయినట్లు అంచనా. క్రొత్తగా ప్రైవేటు రంగంలో రెండు వైద్య కళాశాలలు, ప్రభుత్వయాజమాన్యాన మరి రెండూ ప్రారంభించటంతో, ఇప్పుడు రాష్ట్రంలో ఎనిమిది వైద్య కళాశాలలున్నవి. వీటిలో మొత్తం 805 మంది విద్యార్థులకు స్థానం ఉన్నది. ఒక వర్సింగ్ కళాశాలగూడా స్థాపించబడ్డది. రాష్ట్రంలోని ఆస్పత్రులలో అదనముగా 2000 పడకల వరకు ఏర్పాటు చేయబడ్డవి. రెండవ ప్రణాళిక అయిపోయేటప్పటికి రాష్ట్రంలో 776 వైద్యశాలలుంటవి; వాటిల్లో ఉండే పడకలు మొత్తం 18,000. 132 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు తెరవబడ్డవి. నాలుగుకోట్ల అంటువ్యాధులకోసం ప్రత్యేక వైద్యశాలలు నిర్మింపబడుతున్నవి. కొత్తగా 5 ఆయుర్వేద వైద్యశాలలు, ఒక యూనానీ వైద్యశాల ఏర్పడుతున్నది.

మూడవప్రణాళికాకాలంలో యీ వైద్య సౌకర్యాలు, సంస్థలు ఇతోధికంగా పెరగవలసి ఉంది. ఉన్న వైద్యకళాశాలలలోని సీట్లసంఖ్య 1025 వరకూ పెంచబడుతుంది. ఈ కళాశాలలన్నిటిలో పరిశోధనా విభాగాలు ఏర్పడుతవి. కాకినాడలోను వరంగలులోను ఉన్న జిల్లా వైద్యశాలలలో బోధనా సౌకర్యాలు ప్రారంభం కాగలవు. ఉస్మానియా వైద్యకళాశాల అఖిలభారత స్థాయిలో పోస్టుగ్రాడ్యుయేటు విద్యాలయసంస్థగామార్చబడుతుంది. బోధనాసౌకర్యాలుగల హాస్పిటళ్లన్నిట్లో యీవిధంగా2,800పడకలుఅదనముగా ఏర్పడుతవి. తాలూకా వైద్యశాల జిల్లాల్లోని పడకలు 6,200 నుండి 9,700 వరకు పెరుగుతవి.

మూడవ ప్రణాళిక ఐపోయేటప్పటికి రాష్ట్రంలోని 445 బ్లాకులలో ప్రతి దానికీ ఒక ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఉంటుంది.

పట్టణ ప్రాంతాల్లో అదనంగా 20 కుటుంబ నియంత్రణ కేంద్రాలు తెరువబడుతవి. ఉపయవ్యాధిగ్రస్తుల కోసం ఏర్పడే పడకలు 2,600 కాకుండా, 21 క్లినిక్కులు కూడా తెరుస్తారు. రెండు యూనాని వైద్యశాలలు, 8 ఆయుర్వేద వైద్యశాలలు కూడా తెరువబడుతవి. ప్రభుత్వ ఆయుర్వేదకళాశాలలో ఇంకా 35 విద్యార్థులను చేర్చుకునే అవకాశం ఏర్పడుతుంది. నైజామియా రిబ్బియా కాలేజీకూడా వృద్ధి చేయబడుతుంది.

ఈ విధంగా మూడవ ప్రణాళిక క్రింద 99 పథకాలు రూ 11 కోట్లకు పైగా ఖర్చుచేసి అమలుపెట్టాలని సంకల్పించబడింది.

శ్రీ పిడతల రంగారెడ్డి
(ప్రణాళిక సమాచారశాఖల మంత్రి)

ప్రజారోగ్యం కాపాడటానికి మొదటి ప్రణాళికాకాలంలో జరిగిన ముఖ్యమైన చర్యలు హెల్త్ విజిటర్లను తర్ఫీదుచేయటానికి 1954 డిసెంబరులో ఒకస్కూలు తెరవబడ్డది; సింహాచలంలో ఒక ప్రసూతి కేంద్రంతోసహా అరోగ్యకేంద్రం ఏర్పడ్డది. ఇదే తర్వాత ఒక గ్రామీణ ఆరోగ్య కేంద్రంగా మార్చబడినది. ఎనిమిది ప్రసూతి, శిశుసంక్షేమ కేంద్రాలు వివిధ ప్రాంతాలలో ఏర్పడ్డవి. దాయాలను తర్ఫీదుచేసే కేంద్రాలు రెండు నైజామాబాదులోను వరంగలులోను తెరవబడ్డవి. ప్రిన్‌సెస్ నిలోఫర్ ఆస్పత్రి గూడా ప్రారంభింపబడ్డది.

రెండవ ప్రణాళికాకాలంలో ప్రజారోగ్యపథకాలకై రూ. 185.63 లక్షలు కేటాయించారు. వైద్యసంస్థల స్థాపన, నిపుణులైన సాంకేతిక సిబ్బందిని సమకూర్చుకొనటం, అంటువ్యాధుల నిరోధం, పారిశుద్ధ్య కార్యక్రమాలను ఇతోధికంగా అమలు పరచటం. ప్రజల ఆరోగ్యస్థాయిపెంచటానికి కుటుంబ నియంత్రణవంటి సహాయక ఉద్యమాలనిర్వహణ మొదలైన ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలోని ప్రజారోగ్య పథకాలు రూపొందినవి. హెల్తు విజిటర్లశిక్షణ, నాటు మంత్రసానులకు శాస్త్రీయ శిక్షణ ఇచ్చేందుకూ, గ్రామప్రాంతాలలో మంత్రసానుల సౌకర్యం అభివృద్ధిచేయటానికీ, పథకాలు అమలు పరుస్తున్నారు. 960మంది దాయాలకు శిక్షణ ఇవ్వడంకోసం 1960-61 సంవత్సరానికి రూ. 1.24 లక్షల కేటాయింపు జరిగింది.

మనరాష్ట్రంలో దాదాపు ప్రతి ప్రాంతములోనూ కొద్దిగానో, గొప్పగానో మలేరియావ్యాధి ప్రజలను పీడిస్తుంటుంది. 1953లో ప్రారంభమైన జాతీయ మలేరియా నివారణ కార్యక్రమం, 1959జనవరినుండి మలేరియా వ్యాధి నిర్మూలనోద్యమంగా మార్చబడి, రాష్ట్రప్రభుత్వం, అమెరికా సాంకేతిక సహకారసంస్థ, ప్రపంచఆరోగ్య సంస్థల సహాయంతో తీవ్రంగా అమలు జరుగుతున్నది. ఈపథకం నిర్వహణ బాధ్యత కేంద్రప్రభుత్వ ఆరోగ్య మంత్రిత్వశాఖవారిది. జాతీయ మలేరియా సంస్థ, పరిశోధన, సిబ్బంది శిక్షణ విషయాలు చూస్తుంటుంది. దేశం మొత్తంమీద ఆరు ప్రాంతీయ కార్యనిర్వాహక సమన్వయ సంస్థలు పనిచేస్తున్నాయి. వీటిలో ఒకటి హైద్రాబాద్‌లో ఉంది.

అలాగే బోదకాలు వ్యాధి నివారణ జాతీయ కార్యక్రమంక్రింద ఆంధ్రప్రాంతంలో పనిచేస్తున్న వైద్యదళాలకై యీసంవత్సరం రూ. 80 వేలు ఖర్చుజరుగుతుంది.

ఏటేటా మనదేశంలో ఉయవ్యాధి సుమారు 25 లక్షలమందికి సోకుతుందనీ, 5 లక్షలమంది మృత్యువు వాతపడుతున్నారనీ అంచనా. ప్రజలకు, ముఖ్యంగా 20 సంవత్సరాలలోపు వారికి యీవ్యాధిసోకకుండా చేయాలనే ఉద్దేశంతో బి.సి.జి టీకాల ఉద్యమం 1948 నుండి నిర్వహించబడుతున్నది. ఆరంభంలో అంతర్జాతీయ ఉయవ్యాధి నిర్మూలనోద్యమ సంస్థ సహాయంతో, తరువాత ప్రపంచ ఆరోగ్యసంస్థ, ఐక్యరాజ్యసమితి సహాయంతో యీఉద్యమం కొనసాగుతున్నది. మనదేశంలో హైద్రాబాద్, ముంబాయి, నాగపూర్, న్యూఢిల్లీ, పాట్నా, తిరువనంతపురం కేంద్రాలలో ప్రదర్శన-శిక్షణ సంస్థలు పనిచేస్తున్నాయి. ఇప్పుడు రాష్ట్రంలో వున్న తొమ్మిది ఉయవ్యాధి నివారణ దళాలుకొనసాగించటానికి కొత్తగామరి మూడు ఏర్పాటుచేయటానికీ, కేంద్ర సంస్థ నిర్వహణకూ 1960-61సంవత్సరంలో రూ. 8 లక్షలు కేటాయించడం జరిగింది.

దేశంలోని అచ్చికసంస్థలలో భారత ఉయవ్యాధిసంస్థ పెద్దది. 1939లో ప్రారంభమైనప్పటినుండి యీ సంస్థ శాస్త్రీయపద్ధతులలో ఉయ వ్యాధి నివారణోద్యమం నడుపుతున్నది. వ్యాధినివారణ కృషిలో యీసంస్థ, అధికారులకు అనేకవిధాల తోడ్పడుతున్నది. స్వయంగా అనేకసంస్థలు ఏర్పాటుచేసి, శిక్షణ సౌకర్యాలు, ఉయచికిత్సలో ఆధునిక పద్ధతుల ప్రదర్శన సౌకర్యాలు కలిగిస్తున్నది.

రోగనివారణ కార్యక్రమాలు ఎలావున్నా, అసలు రోగాల బారిపడకుండా ఉండాలంటే దేహదార్ఢ్యం ముఖ్యావసరం. పుష్టికరమైన ఆహారపదార్థాలు తీసుకోనిలోపం మనదేశప్రజలలో చాలాదుష్ఫలితాలకు దారితీస్తున్నది. 1955 నుండి జరిగిన అనేక సర్వేలలో యీవిషయం అసందిగ్ధంగా వెల్లడి ఐంది. మామూలుగా పెద్దవారికి 2400 నుండి 3,000 క్యాలరీల ఆహారపదార్థాలు అవసరం. ఐతే భారతదేశంలో సగటున 1950 క్యాలరీల ఆహారంమాత్రమే తీసుకుంటున్నారు. అందులోను ప్రొటీన్లు, కొవ్వు పదార్థాలు, ఖనిజాలు, విటమిన్లు తక్కువగా ఉంటవి. పుష్టికరమైన ఆహారపదార్థాలు ఎక్కువగా తీసుకునే విషయం దేశ ఆర్థికపరిస్థితి మెరుగుపడటంమీద ఆధారపడిఉంటుంది. అందుకని యీలోగా మనం చేతులు ముడుచుకుని కూచునే వీల్లేదు. ముఖ్యంగా గర్భిణీస్త్రీలు, బాలెంతలు, బిడిపిల్లలు, కార్మికులు మొదలగువారి విషయంలో యీ లోపాన్ని తొలగించకోటానికి అనేకప్రయత్నాలు జరుగుతున్నవి. పుష్టికరమైన ఆహారపదార్థాల పరిశీలన సంఘంవారి సిఫార్సులలో స్త్రీలు, పిల్లలు, కార్మికులు మొదలగువారికి రక్షణ, పుష్టిలేమివల్ల కలిగేజబ్బుల నివారణ, రాష్ట్రప్రజారోగ్యశాఖ కార్యక్రమాలలో భాగంగా బలవర్ధకపదార్థాల కృషి సాగించడం, ఆరోగ్య విద్యాప్రచారంలో యీ విషయానికి ప్రాధాన్యమివ్వటం మొదలగునవి ప్రముఖంగా పేర్కొనబడినవి.

భారతవైద్య పరిశోధనాసంస్థ యీ సందర్భంగా అనేక పరిశోధనలుచేస్తూ, విశ్వవిద్యాలయాలలో, ఇతరసంస్థలలో వివిధ పథకాలు అమలుపరుస్తుంటుంది. హైద్రాబాద్‌లోని బలవర్ధకాహార పరిశోధనాకేంద్రం యీసంస్థలద్వారానే నడుస్తున్నది. పుష్టికరమైన ఆహారపదార్థాల పరిశీలన, దీనికి సంబంధించిన విషయాలలో శిక్షణ, ప్రజలలో ప్రచారంకోసంకరపత్రాలు, గర్భిణుల ప్రచురణ, ప్రజాసంస్థలకు రాష్ట్ర కేంద్రప్రభుత్వాలకూసలహాలు ఇవ్వడంయీరిసెర్చిలేబొరేటరీద్వారా జరుగుతుంది. దక్షిణదేశానికిపనికివచ్చేట్లు, చవకగా, పుష్టికరమైన ఆహారం లభించేందుకు వీలుగా భోజనపదార్థాలను నిర్వచిస్తూ యీలేబొరేటరీవారు ఒక కరపత్రంకూడా ప్రకటించారు.

గ్రామప్రాంతాలలోవైద్యచికిత్సా సౌకర్యాలకల్పన కృషిలోభాగంగా మందుపెట్టెలసప్లయి జరుగుతున్నది. 1957-58, 1958-59,సంవత్సరాలలో తెలంగాణా ప్రాంతంలోని జిల్లా ప్రజారోగ్యశాఖాధికారులకు రూ. 26 వేల ఖర్చుతో 108 మందు పెట్టెలు పంపబడినవి. వీటిలోని మందులు ఐపోతే, తిరిగి కొత్తమందులుకొని సప్లయిచేయటానికి 1960-61 సంవత్సరానికి రూ. 91 వేలు కేటాయించడం జరిగింది.

ప్రథమ ప్రణాళికాకాలంలో, 1954-55లో గ్రామీణ పారిశుద్ధ్యం అభివృద్ధిపరచటానికిఅనువైనమార్గాల అన్వేషణకై హెల్తు ఇంజనీరింగ్ వ్యవస్థ ఏర్పాటుచేయబడింది. రెండో ప్రణాళిక మొదటి మూడు సంవత్సరాల్లోకూడాయీపథకంకొనసాగింది. నాలుగోయేడు పంపుసెట్లు, స్టీలు టాంకులు, ఆరోగ్య పారిశుద్ధ్య కార్యక్రమాలకు చెందినమాదిరి సామగ్రి కొన్నిప్రాంతీయ కేంద్రాలకు సప్లయి చేయటం జరిగింది. ఇవి సంతలు, తిరుణాళ్ళ సమయాల్లోనూ, అంటువ్యాధులు వ్యాపించే తరుణంలోనూ గ్రామీణప్రాంతాలలో వినియోగానికి ఉద్దేశించబడినవి. ఈసంవత్సరం యీ పథకంక్రింద రూ. 28 వేలు ఖర్చు జరుగుతుంది.

గ్రామీణప్రజానీకంలో ఆరోగ్య విషయాల చైతన్యం అభివృద్ధి పరచటానికి 1957-58లో ఆరు వ్యానులు కొని తెలంగాణాలోని ఆరుజిల్లాలకు కేటాయించారు. మళ్లీ 1959-60లో 16 మిల్లిమీటర్ల ప్రొజెక్టర్లతోసహా రెండు వ్యానులుకొని తెలంగాణా ప్రాంతంలో ఆరోగ్యప్రచారానికి వినియోగిస్తున్నారు. ఈపథకం కొనసాగించటానికి 1960-61 సంవత్సరానికి రూ. 1.86 లక్షల కేటాయింపు జరిగింది.

1958-59లో ఆంధ్రప్రాంతంలో కర్నూలులోను, గుంటూరులోను పాతళాలల వైద్యచికిత్సాకేంద్రాలు ఏర్పాటుచేయటానికి రూ. 65 వేలు ఖర్చుచేయబడింది. తరువాత సం॥లో ఇటువంటి చికిత్సాకేంద్రాలు మరి రెండు ఏర్పాటైనవి. ఈ నాలుగు కేంద్రాల నిర్వహణకు వర్తమానసంవత్సరానికి ఒకలక్ష రూపాయలఖర్చు కేటాయించబడింది. తెలంగాణాప్రాంతంలో ఉన్న చికిత్సాకేంద్రాల నిర్వహణకూ, మూడింటిని కొత్తగా ఏర్పాటుచేయటానికి రూ. 8 లక్షలు ఖర్చుఅవుతుంది.

ఆయేడువిశాఖపట్నం,గుంటూరు, కర్నూలు, హైద్రాబాదులలో ప్రదర్శన పథకాలకోసం రూ. 50 వేలు ఖర్చుజరుగుతుంది. ఆరోగ్య విషయాలకు చెందిన అతిముఖ్యమైన సంఖ్యా వివరాలను సేకరించటానికీ, యంత్రాల సహాయంతో వాటిని అవసరమైనట్లు క్రోడీకరించటానికి గత సంవత్సరం ప్రభుత్వం ఒకపథకం మంజూరు చేసింది. దీనికి అవసరమైన యంత్రపరికరాలు కొనడంకూడా జరిగింది. ఈ సంవత్సరం, యీపథకానికి ఇంకా రూ. 20 వేలు ఖర్చు జరుగుతుంది.

రెండవప్రణాళిక అంతానికి గ్రామీణప్రాంతాలలో 176 కుటుంబ నియంత్రణకేంద్రాలు ఏర్పడుతవి. 9,359 దాయాలుతర్ఫీదుపొందుతారు.

మూడవప్రణాళికాకాలంలో ఇప్పుడున్న తర్ఫీదు అవకాశాలు వృద్ధిపొందించటం ముఖ్యకార్యక్రమం. ప్రజారోగ్య సంరక్షణకై నేర్పరులను తయారుచేసే ఒక కొత్తపథకం క్రింద 225 మందికి తర్ఫీదుఇస్తారు. 600 హెల్తువిజిటర్లు శిక్షణపొందుతారు. 4,800 దాయాలకు శిక్షణ లభిస్తుంది. 270 కుటుంబనియంత్రణ కేంద్రాలు పారిరంభింపబడుతవి.ఇవికాక కుటుంబ సంక్షేమ కార్యక్రమంలో నిపుణులను తయారుచేయటానికి రెండు శిక్షణకేంద్రాలు తెరవబడుతవి; ఒకకుటుంబ నియంత్రణ బ్యూరోకూడా నెలకొల్పబడుతుంది. గ్రామీణప్రాంతాలలో ప్రసూతి, శిశు సంక్షేమసౌకర్యాలు కలిగించటానికి క్రొత్తగా 14 కేంద్రాలు ఏర్పడుతవి.

ఇప్పుడున్న 15 బి.సి.జి. టీములు గాక, ఇంకా ఆరుటీములను యేర్పరచి ఉయరోగ నివారణ కార్యక్రమం ఇంకా తీవ్రతరం చేయబడుతుంది. ఇలాగే కలరా, మశూచి మొదలగు ఇతర వ్యాధులను నివారించే కార్యక్రమంగూడా ఇంకా తీవ్రంగాజరుగుతుంది.

ఇప్పుడున్న 3 ఆహారపరిశోధనా కేంద్రాలుగాక ఇంకా రెండుపరిశోధనా కేంద్రాలు మూడవప్రణాళికకాలంలో పని ప్రారంభిస్తాయి. ఇప్పుడు తెలంగాణాలో విజయవంతంగా సాగుతున్న మందుపెట్టెలు పంచియిచ్చే పథకము ఆంధ్రప్రాంతానికి కూడా వ్యాపిస్తుంది. మొత్తముమీద మూడవప్రణాళికక్రింద ప్రజారోగ్యాభివృద్ధికై రూ. 480 లక్షలకుపైగా ఖర్చుతో 54 పథకాలు నిర్వహింపవలసి ఉంది.



ఆరకులోయలోని ప్రభుత్వ వైద్యాలయం

దొంగ విసాలతో దేశంలో ప్రవేశిస్తే శిక్ష

పాస్‌పోర్టు నిబంధనల సవరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 6

దొంగ పాస్‌పోర్టులేదా విసాతో భారతదేశంలో ప్రవేశిస్తే లేదా ప్రవేశించడానికి ప్రయత్నిస్తే అది శిక్షార్హమైన నేరంగా పరిగణించబడుతుంది. ఇందుకు అనుగుణంగా ఇప్పుడు 1950 వ సంవత్సరపు భారతీయ పాస్‌పోర్టు నిబంధనలను మార్పు చేశారు.

భారతీయ శిక్షాస్మృతి ప్రకారం, ఫోర్జరీ నేరమే అయినా దొంగ పాస్‌పోర్టులతో వచ్చే ప్రయాణీకులు స్వయంగా నేరస్తులు కాదనీ, ఆ దొంగ పత్రాలను అసలు సృష్టించినవారే ఆ తప్పుకు బాధ్యత వహించవలసి ఉంటుందనీ, ప్రయాణీకుల తరఫున వాదం జరుగుతూంది. అందువల్ల నిబంధనలలోని యీ లోపాన్ని పూరించడానికి ఇప్పుడీ సవరణలు జరిగాయి. 1960 జనవరి 1 నుంచి 1960 సెప్టెంబరు 30 వరకు దొంగ పాస్‌పోర్టుల ఉపయోగించినందుకు భారతదేశంలో 121 మంది విదేశీయులను అరెస్టు చేయడం జరిగింది. 1948 వ సంవత్సరపు విదేశీయుల ఉత్తర్వును కూడా ఇటీవల సవరించారు. ఇండియాకు, విసాలతో నిర్ణీతమైన స్థలాలకు, వచ్చే పాకిస్తానీ జాతీయుల రాకపోకలను క్రమబద్ధం చేయడానికీ, దొంగ పాస్‌పోర్టులు లేదా విసాలతో దేశంలోకి ఇతరులు ప్రవేశించకుండా కంట్రోలు చేయడానికీ, యీ ఉత్తర్వును తగు విధంగా మార్పు చేశారు.

చిత్ర సీమ

ఫిల్ము ఇన్‌స్టిట్యూట్‌లో పచ్చే మార్చినుంచీ స్వల్పకాలిక శిక్షణ తరగతులు

పూనాలోని ఇండియన్ ఫిల్ము ఇన్స్టిట్యూటులో 1961 మార్చినుంచీ, తగినంతమందిఆభ్యర్థులు వచ్చేపక్షంలో స్వల్పకాలిక శిక్షణతరగతులు ప్రారంభించబడతాయని కేంద్రసమాచార మంత్రి డా॥ బి.వి.కేస్కర్ గతవారంలో జరిగిన తమ మంత్రిత్వశాఖ పార్లమెంట్ సభ్యుల సలహా సంఘం సమావేశంలో వెల్లడించారు. ఆర్కోసుల గడువు మూడేసి సెలలనీ, ఫిల్ము ఎడిటింగు, చలనచిత్రాల ఫొటోగ్రఫీ, సౌండ్ రికార్డింగులలో శిక్షణ యివ్వబడుతుందనీ కూడా ఆయన తెలియచేశారు. "రిగ్యులర్ కోర్సులు 1961 జూన్‌నుంచీ ప్రారంభమౌతాయి. ఫిల్ము దర్శకత్వం, ఫిల్ముని ర్మాణం, స్క్రిప్టురచన, ఫిల్ము ఫొటోగ్రఫీ, సౌండ్ ఇంజనీరింగు, సౌండురికార్డింగు, ఫిల్ము ఎడిటింగులలో శిక్షణ యివ్వబడుతుంది. ఫిల్ము ఎడిటింగు కోర్సు గడువు మాత్రం రెండేళ్లు. మిగిలినవాటి గడువు మూడేళ్ళు. మొదట్లో రిగ్యులర్ కోర్సులకూ, స్వల్పకాలిక కోర్సులకూ 10 మంది చొప్పున తీసుకుంటారు. అక్కడి విద్యార్థులకు హాస్టలు నిర్మించడానికి చర్యలు తీసుకోబడ్డాయటకూడా.

భారతదేశంలోనూ, విదేశాలలోనూ నిర్మించిన ఫిల్ములుగల ఒకఫిల్ము లైబ్రరీకూడావుంటుంది. ఉత్తరోత్తరా అది ప్రాచీనఫిల్ముల రక్షణాలయంగా అభివృద్ధిచేస్తారట.

ప్రముఖ ఫిల్మునిర్మాత, దర్శకుడూ అయిన శ్రీ గజానన జాగీర్దార్ ఆ ఇన్స్టిట్యూటు ప్రిన్సిపాలుగా నియమించబడ్డారు. వారు జనవరిలో పదవిని స్వీకరిస్తారు. ఫిల్మువిద్య, అనుబంధ వ్యవహారాలలో ప్రవీణులైన వారితో ఒక సలహాసంస్థ ఏర్పాటు చేయబడింది. ఫిల్ముల నిర్మాణంలో క్రమమైన శిక్షణ యిచ్చేసంస్థ భారతదేశంలో ఇదే. శిక్షణపొందినవారికి ఫిలింపరిశ్రమలో ఉద్యోగాలు రావడానికి సమాచార మంత్రిత్వశాఖ ఫిల్ము పరిశ్రమతో సంప్రదిస్తున్నది. ఈదృష్టితోనే మొదట్లో ఆ భ్యర్థుల సంఖ్య పరిమితంగా తీసుకుంటున్నారట. ఐతే హామీలు యివ్వరు. శిక్షణపొందేవారికి ప్రత్యక్షఅనుభవంవుండడానికి నిర్మాతలకు ఒకస్టూడియో, ఫిల్ము డివిజనుకు మరొక స్టూడియోయిచ్చారు. ఆరెండు స్టూడియోలకు వెళ్లి ఫిల్ములు ఎలా తీస్తున్నదీ విద్యార్థులు చూడవచ్చును.

రష్యాలో ఫిలిం పరిశ్రమ

ద్వితీయ అంతర్జాతీయ చలనచిత్రోత్సవాలు మాస్కోలో 1961 సంవత్సరపు వేసవిలో జరుగుతాయని సోవియట్ పత్రికలు ప్రకటించాయి.

మాస్కోలో 1959 ఆగస్టులో జరిగిన అంతర్జాతీయ చలనచిత్రోత్సవాలకు సాంస్కృతికరంగంలో ప్రముఖ స్థానముంది.

ప్రగమఅంతర్జాతీయ చలనచిత్రోత్సవాలలో 50దేశాలకుపైగా పాల్గొన్నాయి. ఐక్యరాజ్యసమితి, సమితి సాంస్కృతిక సంఘంవంటి అంతర్జాతీయసంస్థలుకూడా ప్రతినిధులను పంపించాయి. 200పైగాచలనచిత్రాలు ప్రదర్శింపబడ్డాయి. వీటిలో బహుమతులకోసం 88 చిత్రాలుపోటీపడ్డాయి. ఆరుచిత్రాలు అంతర్జాతీయంగా తొలిసారి విడుదలచేయబడ్డాయి.

అంతర్జాతీయస్థాయిలో చలనచిత్ర ప్రదర్శనలు ఇటీవలి సంవత్సరాలలో సోవియట్ దేశంలో జరిగాయి. రెండు సంవత్సరాలకితం, ఉజ్బెకిస్తాన్ రాజధాని తాష్కెంట్‌లో, ఆసియా, ఆఫ్రికా దేశాల చలనచిత్రోత్సవాలు జరిగాయి; ఇందులో 22 దేశాలు పాల్గొన్నాయి.

సోవియట్ దేశంలో ప్రతిసంవత్సరం చలనచిత్రోత్సవాలు, చలనచిత్ర ప్రదర్శన వారోత్సవాలు జరపటం ఆచారమైంది. ఏదో ఒకదేశ చలనచిత్రాలు ప్రదర్శింపబడుతాయి; సోవియట్ చలనచిత్రాలు విదేశాలలో ప్రదర్శింపబడుతాయి. గత పన్నెండు సెలల్లో, సోవియట్ దేశంలో-ఫ్రాన్స్, బ్రిటన్, యుగోస్లావియా, హంగేరియన్, చైనా, కొరియా, రుమేనియా దేశాల చలనచిత్ర ప్రదర్శనలు నిర్వహింపబడ్డాయి.

1959వ సంవత్సరాంతంలో, మాస్కోలోను, వాషింగ్టన్‌లోను ఒకే సారిగా చలనచిత్రోత్సవాలు నిర్వహింపబడ్డాయి. "ది క్రేన్స్ ఆర్ ఫ్లయింగ్" అను సోవియట్ చిత్రం వాషింగ్టన్‌లోను, "మార్టి" అనే అమెరికన్ చిత్రం మాస్కోలోను ప్రదర్శింపబడ్డాయి. ఆసందర్భంలో నికోలాయ్ ఛెర్కాసోవ్, పెర్ధీబొందర్చుక్, ఎల్లీనా బిస్త్రిత్స్కాయా తదితరులు గల సోవియట్ ప్రతినిధివర్గము అమెరికా వెళ్ళింది. చలనచిత్రనిర్మాత డేల్బర్డుమాన్, నటులుగా రిఖార్డ్, ఎడ్వర్డ్ రాబిన్‌సన్, హెరాల్డుహెట్‌లు గల అమెరికన్ ప్రతినిధివర్గము సోవియట్ దేశం దర్శించింది.

పెద్దపెద్ద అంతర్జాతీయ చలనచిత్రాలన్నిటిలోను సోవియట్ దేశం పాల్గొంటున్నది. ఈసంవత్సరం మే సెలలో కాన్స్‌లో జరిగిన అంతర్జాతీయ చలనచిత్రోత్సవంలోసోవియట్ చిత్రాలు మరోసారి అపూర్వ విజయం సాధించాయి. గ్రిగొరీ చుఝ్రాయ్ నిర్మించిన "ది బాకి ఆఫ్ ఎ సోల్జర్" అన్నచిత్రం, ఐయోసిఫ్ ఖీఫిట్స్ దర్శకత్వం వహించిన "ది లేడీ విత్ డాగ్" అన్న చిత్రం మానవత్వంలో ఉన్నత భావాలు, కళాత్మకంగా ఉత్తమమైనవని బహుమతులు పొందాయి.

కార్లోవీవేరీలో ఈవేసవిలో జరిగిన అంతర్జాతీయ చలనచిత్రోత్సవాలలో సోవియట్ చలనచిత్రం"సెర్యోఝా" కు ప్రథమబహుమతి లభించింది.

సోవియట్, విదేశ చలనచిత్ర పారిశ్రామికులు సమష్టిగా తయారుచేసిన అనేకచిత్రాలు గత కొన్ని సంవత్సరాలుగా ప్రపంచమంతటా ప్రదర్శింపబడుతున్నాయి. ఫిన్లండు సోవియట్ చిత్రనిర్మాతలు ఫిన్నిష్ ఇతిహాసం "కలేవల"ను ఆధారంగా "శాంపో" చిత్రం తీశారు. ఐవాన్ తుర్గెనీవ్ వ్రాసిన నవల "ఆన్ ది ఈవ్" ఆధారంగా అదేపేరుతో బల్గేరియా, సోవియట్ చిత్రనిర్మాతలు చలనచిత్రం తీశారు. సోవియట్, ఫ్రెంచి చలనచిత్ర పారిశ్రామికులు సమష్టిగా తయారు చేసిన "నార్మండీ నీమెన్" అన్న చిత్రాన్ని సోవియట్, ఫ్రెంచి ప్రేక్షకులు కొనియాడారు. "ఇన్ సిగిల్ రాంక్" అన్న వైడ్ స్క్రీన్ వర్ణచిత్రం తీయడంలో చైనా చలనచిత్ర పారిశ్రామికులతో సోవియట్ చలనచిత్ర పారిశ్రామికులు సహకరించారు. "ది ఇంటరెస్టెడ్ సాంగు" అన్న చిత్రం జార్జియా సోవియట్ రిపబ్లిక్, చెకోస్లావేకియా చిత్రనిర్మాతలు సమష్టిగా నిర్మించారు.

ప్రఖ్యాత ఇటాలియన్ దర్శకుడు రోసెల్లినీ నిర్మించిన "ఇట్ వజ్ ఎనైట్ ఇన్ రోమ్" అన్న చిత్రంలో సోవియట్ ప్రజాకళాకారుడు సెర్గీ బొందర్చుక్ నటించారుఇటాలియన్లతో చేతి కత్తులతో పోరాడిన రష్యన్ సైనికుని పాత్ర ధరించారు.

"లియోన్ గా రోన్ ఫ్రెండ్స్ ఎ ఫ్రెండ్" అన్న చిత్రం సోవియట్ ఫ్రెంచి నిర్మాతలు సమష్టిగా నిర్మిస్తున్నారు. జీన్ రాచ్‌ఫోర్ట్, జీన్ గాబిన్ లియోన్‌జట్రాన్ తదితర ఫ్రెంచి నటులు ల్యాడ్మిలామర్చింకో, తాత్యానా సమొయ్లోవా, యురిబెలోవ్, వాలెంటిన్ జుబోక్కోవ్. వ్లాడిమిర్ ఇదిషెల్ తదితర సోవియట్ నటీనటులు ఈ చిత్రంలో నటిస్తున్నారు. ప్రఖ్యాత ఫ్రెంచి చిత్రనిర్మాత మార్సెల్ పగ్నోల్ దర్శకత్వం వహిస్తున్నారు; సోవియట్ సంగీత దర్శకుడు, నికితా బోగోస్లావ్‌స్కీ సంగీతం సమకూరుస్తున్నారు.

ప్రెస్టైజ్ ప్రదర్శనశాలలోని కళాఖండాలను రక్షించడం ఇతివృత్తంగాగల "ఫైన్ జేస్, ఫైన్ సైట్స్" అన్న చిత్రం తయారుచేయడంలో జర్మన్ ప్రజాస్వామిక రిపబ్లిక్‌లోని "డెఫా" స్టూడియోలో సోవియట్ చలనచిత్ర పారిశ్రామికులు సహకరిస్తున్నారు. ప్రథమ ప్రపంచయుద్ధానికి ముందు లెనిన్, పోలండులోనున్నప్పటి విషయాలను చిత్రిస్తున్న "లెనిన్ ఇన్ పోలాండ్"లో" అనే చలనచిత్రం తీయడంలో మాస్ ఫిల్ము స్టుడియోపోలిష్ చిత్రనిర్మాతలతో సహకరిస్తున్నది.

మాస్కోలో తొలిసారిగా
రంగుల టెలివిజన్

మాస్కోలోని విస్‌నెవ్‌స్కీ శస్త్ర వైద్య సంస్థలో మొట్టమొదటి సోవియట్ రంగుల టెలివిజన్ కెమెరా పని చేస్తూంది. 90 × 120 సెంటీమీటర్ తెరలు రెండింటిపై వైద్యులకూ విద్యార్థులకు ఫిల్ములు చూపబడుతున్నాయి. ఈసంస్థ డైరెక్టరు కార్యాలయంలో మూడవ తెర అమర్చబడింది.

కడుపులో వచ్చే పుట్టుకురుపు ఆపరేషన్ ఎలాజరిగిందీ తాను టెలివిజన్ తెరపై చూసిన విషయం గూర్చి టాస్ విలేఖరి ఇన్నాబలికిరేవాయిలా వ్రాసింది: హాలంతా చీకటిగాఉంది, ఆపరేషన్ అంతా అతిస్పష్టంగా తెరపై కనిపించింది. చిన్న చిన్న రక్తనాళాలు, కోయబడిన కండరాల నిర్మాణస్వరూపం అన్నీ పదిరెట్లు పెద్దవై తెరపైకన

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
అసిస్టెంట్ కంట్రోలర్, గవర్నమెంటు సప్లయి డిపార్టుమెంటు కార్యాలయము, నాంపల్లి, హైద్రాబాద్.

టెండర్ నోటీసు

క్రింద పరిసుండి డిసెంబరు 1931 వరకు గవర్నమెంట్ వారి డిపార్టుమెంటుకు యీ దిగువ సరుకులు సప్లయి కొరకై యీ కార్యాలయములో దిగువ సంతకదారునివద్ద 15-12-1960 మధ్యాహ్నము 3.00 గంటల వరకు సీల్డు టెండర్లు దీసుకొనబడును. టెండర్లను 16-12-960 మధ్యాహ్నము 12-00 గంటకు విప్పు సమయమున జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు హైద్రాబాద్‌లో టెండర్లుగానీ, వారి ప్రతినిధులుకానీ అచ్చట హాజరు కావచ్చును. 1. ఆయిల్ మాస్ స్టోర్సు, 2 ఎండుపండ్లు, 3. కోళ్ళుమరియు గ్రుడ్లు, 4. పాడిపదార్థములు. 5. టీపి మరియు కారపు తిండి పదార్థములు, 6. సోడా మరియు ఎఫ్, 7. కట్టె బొగ్గు, స్టీమ్ కోల్ మరియు కట్టె లు, 8. జేకరీలు, 9. మాంసము, 10. పచ్చిచేపలు, 11. అన్నిరకాల ధాన్యములు మరియు పంచదార, 12. కిరాణా వస్తువులు, 13 స్వచ్ఛమైన వెన్న మరియు నెయ్యి, 14 పెట్రోలు మరియు నూనె, 15. పాడి ఉతుకులు, 16. ఫర్నిచరు మరియు క్రాకరీ అద్దెకివ్వటము, 17. ఫర్నిచర్, పామియానాల మరమ్మత్తులు మరియు ఫేము బెత్తములపని, 18. నౌకర్ల దుస్తులు కుట్టుట, 19 రంగులు వార్నిషులు, యినుప సామానులు.

1వ తేదీ డిసెంబర్ 1960 నుండి 7వ తేదీ డిసెంబర్ 1960 మధ్యాహ్నము (రెండు రోజులుకూడ) కార్యాలయము పనిచేయు సమయములో టెండరు ఫారములు దిగువ సంతకదారునివద్ద రు. 8/-లు రుసుము చెల్లించిన మీదట యివ్వబడును.

మహమ్మద్ అబ్దుల్ అజీజ్
అసిస్టెంటు కంట్రోలర్, గవర్నమెంట్ సప్లయి డిపార్టుమెంటు
నాంపల్లి, హైద్రాబాద్.



జోన్ కెమికల్ కంపెని, బొంబాయి-13

18 వ సంయుక్త వారము
కె. ఆసిఫ్స్
మొగల్-ఎ-ఆజం
సంగీతం: నౌషాద్.

ప్యాలెస్ హైద్రాబాదు — నేడు 3 ఆటలు: 3-00, 6-30, 9-45 గం॥
ప్యారడైజ్ సికింద్రాబాదు — నేడు 2 ఆటలు: 6-30 మరియు 9-45 గం॥
ప్యారడైజ్ టాకీసులో స్త్రీలకు ప్రత్యేక స్థలము.
మరియు నడచుచున్న కేంద్రములు:- కొరంగాబాద్, జాల్నా, నాందేడ్, లాతూర్, నిజామాబాద్, గుల్బర్గా, రాయ్‌చూర్.
(Bahas) —జెమినీ విడుదల.

18 వ సంయుక్త వారము
పి. వి. వి. యస్ యం. వారి
భక్త విక్రమార్క (తెలుగు)

నేడే చూడండి:
శాయి టాకీస్- బెల్లారం.
రీగల్ హైద్రాబాద్.
నేడు 2 ఆటలు: 6-00, 9-30.
మరియు హైహిందు- సూర్యాపేట ప్రేమ్- నల్గొండ.
(Nima) —అమర్ పిక్చర్స్ విడుదల.

జంటనగరములలో 4 వ సంయుక్త వారము!
సదరన్ మూవీటోన్స్ డీలక్స్ ఫిల్మ్సుచే సమర్పించబడినది
బాగ్దాద్ గజదొంగ (తెలుగులో)
తా: వైజయంతిమాల, ఎం. జి. రామచంద్రన్, హెలెన్, సంధ్య.
జమ్‌ఉద్ మహల్ హైద్రాబాదు — అజంతా సికింద్రాబాదు
ఆటలు: 6-00, 9-30 గం॥
2 వ వారము: రాజరాజేశ్వరి- వరంగల్
—వాణి ఫిల్మ్స్ డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

యంత్రపరికరాల పరిశ్రమలో గణాంక నాణ్యపు భాయిదా

కేంద్రమంత్రి శ్రీ మనుభాయ్ షా పత్రికాసంగం

హైద్రాబాద్, డిసెంబర్ 5

కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ మనుభాయ్ షా మొన్న ప్రాగా టూల్సు కార్పొరేషన్ వద్ద భారతీయ యంత్రపరికరాల ఉత్పత్తిదారుల అసోసియేషన్ కార్యవర్గ సమావేశములో ప్రసంగిస్తూ యంత్రపరికరాల పరిశ్రమలో గణాంక నాణ్యపు భాయిదాను ప్రవేశపెట్టవలసిన అవశ్యకతను గూర్చి నొక్కి చెప్పారు. ఇలాంటి భాయిదా ప్రవేశపెట్టిన ప్రతి సందర్భంలోను ఉత్పత్తుల నాణ్యం బాగా పెరిగిందనీ, అందువల్ల యీపద్ధతిని యంత్రపరికరాల పరిశ్రమలో ప్రవేశపెట్టడం తప్పనిసరి అనీ, ఆయన అభిప్రాయపడ్డారు. ఉత్పత్తిని పెంపొందించాలన్న కోరిక యీ పరిశ్రమలో గట్టిగా రేకెత్తడం అవసరం అన్నారు. ఎగుమతులను పెంచడానికి తీవ్ర ప్రయత్నం చేయవలసిందిగా ఆయన ఉత్పత్తిదార్లను కోరారు.

తృతీయ ప్రణాళికా కాలంలో యంత్రపరికరాలఉత్పత్తిని పెంచేమార్గాలను అన్వేషించేందుకు జనవరిలో యంత్రపరికరాల ఉత్పత్తిదార్ల చర్చాగోష్ఠిని ఏర్పాటు చేసే అవకాశం ఉన్నట్లు సూచిస్తూ, యీ పరిశ్రమను మరింత శక్తిమంతంచేసి ఉత్పత్తిని పెంచడం ఎలాగు అన్నదే ప్రధాన సమస్య అన్నారు మంత్రి.

1951 నుంచి యంత్రపరికరాల పరిశ్రమ ప్రహ్మాండంగా పెరుగుతోంది. అన్ని పరిశ్రమలు కలసి 1951 లో 100 పాయింట్ల నుండి 1960 లో 163 పాయింట్లకు పెరిగితే, యంత్రపరికరాల పరిశ్రమ 790 పాయింట్ల స్థాయిని అందుకుందనీ, ఇంజినీరింగు పరిశ్రమలు 860 పాయింట్లకు, ఎలెక్ట్రికల్ పరిశ్రమ 820కి, యంత్రనిర్మాణ పరిశ్రమ సుమారు 490 కి పెరిగిందనీ చెప్పారు. అయినా సాలీనా దేశంలో ప్రస్తుతం యంత్ర పరికరాలకు 35కోట్ల మేరకి గిరాకీ ఉండగా స్వదేశంలో ఉత్పత్తి 11 కోట్లకు దరిదాపుల్లో ఉందనీ, తక్కినది దిగుమతి చేయవలసి వస్తోందనీ, శ్రీమనుభాయ్‌షా అన్నారు. ఉత్పత్తిఅయ్యే యంత్రపరికరాల విలువ సాలుకు రు. 60 కోట్ల స్థాయికి పెంపొందించాలని తృతీయ ప్రణాళిక నిర్దేశిస్తోంది. అందువల్ల, విస్తృతంగా కృషిసాగవలసి వుంది.

ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకోవడం ద్వారా, యీ లక్ష్యాలను సాధించాలనీ, కొత్త వారిని ఉత్పత్తి రంగంలోకి తీసుకు రావాలనీ, విదేశ సాంకేతిక సహకారాన్ని త్వరితగతిని సాధించేందుకు కృషి చేయాలని ఆయన ఉద్బోధించారు.

మరెవరో అలాంటి యంత్రాలను తయారు చేస్తూన్నారనీ, అందువల్ల పోటీవుంటుందని భావించకూడదనీ, యంత్రపరికరాల పరిశ్రమ ఇంకా ప్రాథమిక దశలోనే వున్నందున, దాని అభివృద్ధికి చాలా అవకాశం వుందనీ శ్రీ షా అన్నారు. భారత యంత్రపరికరాల ఉత్పత్తిదారులసంస్థ, విదేశాల యంత్రపరికరాల ఉత్పత్తి సంస్థల సహకారాన్ని సాధించ ప్రయత్నించాలనీ ఆయన సూచించారు.

ముడిపదార్థాల పరిస్థితిని గురించి ప్రస్తావిస్తూ, దేశంలో దుక్కి ఇనుము ఉత్పత్తి సంతృప్తికరంగానే వున్నందున, యంత్రపరికరాల పరిశ్రమకు అవసరమయ్యే నాణ్యంలో దుక్కి ఇనుము ఇంకా కొరతగానే వుందని ఆయన అన్నారు. అందువల్ల యంత్రపరికరాల పారిశ్రామికదారులే చిన్న తరహా దుక్కిఇనుము యంత్రాగారాలను ఏర్పరుచుకోవాలని చెప్పారు. దాదాపు 10 వేల టన్నుల ఉత్పత్తి శక్తిగల దుక్కిఇనుము యంత్రాగారం యీ పరిశ్రమ అవసరాలను తీర్చగలదనీ దానిని ఏర్పర్చడం యీ పరిశ్రమకు సాధ్యమేననీ ఆయన అన్నారు.

1960-61 లో కన్న 1961-62 లో యంత్రపరికరాల ఉత్పత్తిని రెట్టింపు చేయాలనీ, ఉత్పత్తిదారులు యీ సమస్యను త్వరితంగా పరిష్కరించి, వీలైనంత త్వరగా విదేశ మారకద్రవ్యం యిబ్బందిని తీర్చాలని శ్రీషా ఉత్పత్తిదార్లనుద్బోధించారు.

బ్రిటిష్ విశ్వ విద్యాలయాలలో 1067 గురుభారతీయ విద్యార్థులు

లండన్, డిసెం 6

బ్రిటన్‌లోని విశ్వవిద్యాలయాల్లో 1959-60 లో 1,067 గురు భారతీయ విద్యార్థులు విద్యాభ్యాసంచేస్తున్నారు. కామన్సుసభలో ఒక ప్రశ్నకు సమాధానంలో కామన్ వెల్తు వ్యవహారాల శాఖమంత్రి శ్రీ డంకన్ సాండిస్ ఈ సంగతి చెప్పారు. కామన్ వెల్తులోని ఏ దేశం విద్యార్థులు ఎంతమంది యునైటెడ్ కింగ్డమ్‌లో విద్యాభ్యాసము చేస్తున్నదీ వివరించారు. సాంకేతిక కళాశాలలో మొత్తం 1,154గురు భారతీయ విద్యార్థులున్నారు.

విద్యార్థులలోగల సాధారణ వ్యాధులతీరు

శాసనమండలి ప్రశ్నోత్తరాల సమయంలో విద్యామంత్రివెల్లడి

హైద్రాబాద్, డిసెంబర్ 6

సుపోషకాహారలేమి, రక్తహీనత, జబుకాలు విటమిన్లలోపం, టాన్సిల్సు, చర్మవ్యాధులు, దృష్టిమాంద్యం- ఆంధ్రప్రదేశ్‌లోని విద్యార్థుల్లో యీ వ్యాధులు ఉన్నాయనీ నిన్న శాసనమండలి ప్రశ్నోత్తరాల సమయంలో విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావు తెలిపారు.

పాఠశాలల్లోని ఆరోగ్య కేంద్రాల ద్వారా యీ వ్యాధుల నిర్మూలనకు తగుప్రత్యాసక్తులు గైకొనబడినవని కూడా ఆయన చెప్పారు. అన్నివిద్యా సంస్థల్లోనూ నిర్బంధ వైద్యపరీక్ష ప్రవేశపెట్టారా అన్న ప్రశ్నకాయన లేదని జవాబిస్తూ ఆ సౌకర్యం అమలు పరచడం పాఠశాలల యాజమాన్య వర్గంమీద ఆధారపడి ఉందన్నారు (ఈ ఆరోగ్య పరీక్షలకై పాఠశాలల్లో విద్యార్థుల నుండి రుసుం వసూలు చేయాల్సి ఉంటుంది.)

సాయం కళాశాలలో గురజాడ వర్ధంతి

హైద్రాబాద్, డిసెంబర్ 6

హైద్రాబాద్ సాయం కళాశాల తెలుగు సారస్వత సమితి ఆధ్వర్యాన నవంబరు 30వ తేదీన మహాకవి గురజాడవర్ధంతి జరుపబడింది. "దేశభక్తి" గీతాన్ని శ్రీ పి. వెంకట్రి గానంజేశారు. అటుతర్వాతగురజాడఅప్పారావుచిత్రపటాన్ని పుష్ప మాలాలంకృతంజేశారు. సభకు శ్రీ దేవులపల్లి వెంకట కృష్ణశాస్త్రి అధ్యక్షతవహించారు. శ్రీ ఎం. కులశేఖరరావు స్వాగతోపన్యాసమిచ్చారు. శ్రీ పి. వెంకట్రి, దాశరథి రచించిన గురజాడ సంస్మరణగీతాన్ని గానంచేశారు శ్రీ తురగా కృష్ణమోహన్‌రావు (ప్రవీణ్) గురజాడవారి "కన్యాశుల్కం" నాటకంలోని, హాస్యపోషణ గురించి ప్రయోగాత్మక ప్రసంగము కావించారు. తమధ్య నెవరో "కన్యాశుల్కం"లో "హాస్యం" లేదన్న వాదాన్ని ఖండిస్తూ, కొన్ని ఉదాహరణల్ని హాస్యరసానికి మచ్చు తునకలుగా ఆయన పేర్కొన్నారు. గురజాడవారి హాస్యపోషణకు పరాకాష్ఠ రూపం "గిరీశం". ఆయా సన్నివేశాలలో మాట్లాడిన మిశ్రమ భాషాపైఖరేననిపేర్కొంటూ శ్రీకృష్ణమోహనరావు నాటకంలోని కొన్ని సన్నివేశాల్ని చదివి వినిపించారు.

శ్రీమతి యశోదారెడ్డి గురజాడవారి కవితాశిల్పం ప్రతిగీతంలోను కనిపిస్తుందనీముఖ్యంగా "పూర్ణమ్మ, దేశభక్తి, లవణరాజు కల" కవితల్లో పరాకాష్ఠ నొందినదనీ తెలిపారు. శ్రీకృష్ణశాస్త్రి తమ అధ్యక్షోపన్యాసములో ఉద్యమాల రోజుల్లో కవిత్వం పుడుతుంది. నిర్మాణపు యుగంలో నాటకము పరమోత్కృష్టంగా రచించారు. మనతెలుగులో ఉత్తమ నాటకకర్తలు ముగ్గురనీ, వారు శ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహం పంతులుగారు. వేదం వెంకటరాయ శాస్త్రిగారు మరియు గురజాడ అప్పారావుగారు. అందులో గురజాడవారు చూపిన నాటక రచన ఒక క్రొత్త పంథాకు చెందినదన్నారు. సమితి అధ్యక్షుడు శ్రీపి. వెంకట్రి కృష్ణశాస్త్రిగారి "గుత్తి నాయని జాతి ముత్యాల్" అన్న గీతాన్ని గానం జేశారు. కార్యదర్శి శ్రీ ఎ.వి. రాఘవాచారి కృతజ్ఞతలు తెలిపారు.

ట్రాక్టరు క్రిందపడిన వ్యక్తికి ప్రమాద స్థితి

విజయవాడ, డిసెం 6

హైవేసు డిపార్టుమెంటు విజయవాడ సబ్ డివిజన్‌కు చెందిన ఒక ట్రాక్టరు పడమట లంకనుంచి తిరిగి వస్తుండగా బందరు రోడ్డులో అమెరికన్ ఆస్పత్రి ప్రాంతంలో దాదాపు 28 ఏండ్ల వయస్సుగల వ్యక్తి ఆ ట్రాక్టరు క్రిందపడ్డాడు. అతనిని ఆస్పత్రిలో చేర్చారు. పరిస్థితి ఆందోళనకరంగా ఉంది.

... ...

స్థానిక రైల్వే స్టేషన్‌లోని శాకాహార ఫలహారశాలను నిన్నటి నుంచి రైల్వేవారు నిర్వహిస్తున్న సందర్భముగా ఒక ఉత్సవం జరిగింది.

(స్వ. వి.)

కర్నల్ వద్ద పాడిపరిశోధనా కేంద్రం

న్యూఢిల్లీ, డిసెంబర్ 5

కేంద్ర నిర్మాణాల, సరఫరా మంత్రిత్వ శాఖకు చెందిన కేంద్ర పబ్లిక్ వర్క్స్ శాఖ ఢిల్లీకి దాదాపు 40 మైళ్ళదూరాన, కర్నల్ వద్ద జాతీయ పాడిపరిశోధనా సంస్థకూ, పాడివిజ్ఞాన కళాశాలకు రెండంతస్థుల భవనాలను నిర్మించింది. తక్కిన భవనాల నిర్మాణం కూడ త్వరలోనే ప్రారంభమవుతుంది.

ద్వితీయ ప్రణాళికలో పాడి పరిశ్రమాభివృద్ధి పథకంక్రింద కర్నల్ లో యీ సంస్థనూ, యీ కళాశాలనూ స్థాపించేనున్నారు.

ఆకాశవాణి

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

గురువారం డిసెంబర్ 8

ఉ॥ 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6-40 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 విజయవాడ వలె. 7-45 సంగీత శిక్షణ, 8-0) ఆం-వా. 8-15 హిం-వా, 8-30 ఇండియన్ మార్క్ ట్యూన్స్ 8-35 సంగీత పరిచయము. 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, పద్రంగితో పరిచయము విజ్ఞాన తరంగిణి, సినిగీతి, 1-00 శ్రీ సంసార్ (ఉర్దూ), 1-30 రేడియో కళాశాల (విజయవాడ నుండి రిలే), 1-50 తె-వా, 2-00 వి.ఆర్. ఛేర్కర్: ఖయాల్, 2-10 ఉ-వా. 2-20 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ). 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 మాధ్యమిక పాఠశాలలకు. (విజయవాడ నుండి రిలే). 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 మరాటీ కొత్త లకు, 7-00 తె-వా, 7-15 ఉర్దూ కవితా పఠనం, 7-30 జ్ఞాపకం వస్తే ఇప్పటికి కడుపు చెక్కలౌతుంది: నేను తిరునాళ్ళకు బండిలో వెళ్ళడం ప్రసంగము-ఎస్. ఇందిరాదేవి, 7-40 విరామ సంగీతము, 7-45 రాగం, తానం, పల్లవి, 8-30 రేడియోన్యూస్ రీల్, 8-40 విరామ సంగీతం. 8-45 వి.ఆర్. ఛేర్కర్: ఖయాల్, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 ఆసియా సంగీతోత్సవం (ఢిల్లీనుండిరిలే), 11-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

హయిదరాబాదు-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైద్రాబాద్ ఎ వలె. 1-00నాలుగు వయొలిన్‌ల సమ్మేళనము: నిలయ విద్వాంసులు. 1-30 హైద్రాబాద్ ఎ వలె, 2-10 వి.ఆర్. ఛేర్కర్ ఖయాల్, 2-20 నాలుగు వయొలిన్ల సమ్మేళనం: నిలయ విద్వాంసులు, 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 హైద్రాబాద్ ఎ వలె 4-15 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము వాస్తవ దృశ్యాలు, కేనింగు ఇండస్ట్రీ, పురాణ కాలక్షేపం: పి.వి. సుబ్బారావు, వార్తాహిని, ప్రకటనలు, ధరలు, వాతావరణము, 7-00 తె.వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమము, విశేషాలేమిటి? చేయంగలవిన్న పాలు, 7-30 హైదరాబాద్ ఎ వలె, 9-00 ఆం-వా, 9-15 లలిత్ సంగీత్ -బృంద గానం, 9-30 హైద్రాబాద్ ఎ వలె. 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, ప్రసార విశేషాలు, 6-40 భక్తిరంజని 7-00 తె-వా, 7-15 కె. మస్తాన్ సాహెబ్: నాదస్వరం, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము- (హైద్రాబాద్ నుండి రిలే). 1-00 కె. మస్తాన్ సాహెబ్: నాదస్వరం. 1-30 రేడియో కళాశాల విశ్వవిద్యాలయాలకు, 1-50 తె.వా. 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-30 మైసూరు టి. చౌడయ్య: వయొలిన్. 3-45 మాధ్యమిక పాఠశాలలకు, 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 రాగం, తానం, పల్లవి (మద్రాసు నుండి రిలే). 8-30 ఢిల్లీ నుండి రిలే, 8-40 లలిత సంగీతం, 9-00 ఆం.వా, 9-15 ఫిల్మ్ సంగీతం, 9-30 ఆసియా సంగీతోత్సవము (ఢిల్లీనుండిరిలే), 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విమాన ప్రయాణికుల టికాల సర్టిఫికెట్లు

హైద్రాబాద్, డిసెం 6

జర్మనీ ఫెడరల్ రిపబ్లిక్ ప్రభుత్వం నిర్ణయం ప్రకారం, ఆసియా నుంచి విమానంలో జర్మనీ వెళ్ళే వ్యక్తులు, అక్కడికి వెళ్ళగానే,మశూచి టీకాలు వేయించుకున్నట్టుతెలిపే సర్టిఫికెట్టును చూపించవలసి వుంటుంది.

ఆంధ్రప్రదేశ్ పోలీసు జట్టుకు రోవర్స్‌కప్

శ్రీ జుల్ఫికర్ ప్రతిభ, ఏడవసారిగా విజయం

బొంబాయి, డిసెం 6

నాల్గవ తేదీ బొంబాయిలో జరిగిన అంతిమ రోవర్స్ కప్ ఫుట్ బాల్ పోటీలో ఆంధ్రప్రదేశ్ పోలీస్ (హైదరాబాదు) తూర్పుబెంగాల్ జట్టును 1-0 గోలుతో ఓడించి ఏడవసారి విజేతలయ్యారు. ఈ పోటీ రెండవసారిగా జరిగింది. మొదటిసారి అడగా పోటీ "డ్రా" అయింది. బొంబాయిలో ప్రస్తుతం గుర్రపు పందాలు, పాకిస్తాన్, భారతదేశాలమధ్య క్రికెట్ టెస్టుపోటీలు జరుగుచున్నప్పటికీ, ఈ పోటీని తిలకించుటకై ఇరువది వేల మందికిపైగా ప్రేక్షకులుహాజరైనారు. రెండు జట్లలోనూ భారత అగ్రశ్రేణి కారులున్నారు. తూర్పుబెంగాల్ జట్టు ఈమధ్యనే ఢిల్లీలో జరిగిన ఢిల్లీక్లాత్ మిల్స్‌పోటీలో విజయం గాంచి ఉంది.

ఆట ప్రారంభం నుండి రెండు జట్ల రక్షణ శ్రేణిలోనివారు ఇరువైపుల వలె నిలబడ్డారు అందువలననే రెండు జట్లున్నూ ఆట ముగియుసరికి ఒక్క గోలు కూడా చేయలేక పోయారు. అందుచే ఆట నిర్ణీత కాలమును పెంచవలసి వచ్చింది.

మొదటినుండియూ తూర్పు బెంగాల్ జట్టులో శ్రీయుతులు రామ్ బహదూర్, అరుణ్ ఘోష్, ఆంధ్ర పోలీసు జట్టులో శ్రీయుతులు అజీజ్, యూసఫ్ ఖాన్‌లు కంచుకోటలవలె నిలబడి ప్రత్యర్థులనుండి వచ్చేబంతులకు సమాధానం చెప్పారు. పదినిముషముల ఆట జరుగగా తూర్పుబెంగాల్ జట్టులోని శ్రీ కిట్టును మార్చి శ్రీ కన్నిదాస్‌ను ఆడించారు. విరామానంతరము తూర్పు బెంగాల్ జట్టు, పోలీస్‌జట్టుపై రెండుమూడు దాడులు జరిపారు. కాని ఫలించ లేదు. ఆట అయిదు నిముషములలో ముగియునగా తూర్పు బెంగాల్ జట్టులోని శ్రీ బలరాం ఆంధ్రా పోలీస్ కంచుకోటను ఛేదించి గోలుచేయప్రయత్నించారు. ఆంధ్ర పోలీస్ గోలరుగా వున్న శ్రీ సలీమ్ ఆ బంతిని అతి చాకచక్యంగా అందుకున్నాడు. గోలులు లేకుండానే ఆట ముగిసింది. నిర్ణీత కాలం పెంచారు.

మొదట్లో మూడు నిముషాలకు ఆంధ్రులనుంచి వచ్చే రెండు మూడు బంతులను తూర్పు బెంగాల్‌కు చెందిన శ్రీ గుహ ఆపివేశారు ఆంధ్ర పోలీస్ పురోగమనశ్రేణి చాకచక్యం చూపించారు. ఇంకొంతసేపటికి ఆంధ్రపోలీసుకు చెందిన శ్రీ అఫ్‌జల్ అందించిన బంతిని శ్రీ జుల్ఫికర్ శరవేగముతో పోయి అందుకొని చెంగున తూర్పు బెంగాల్ రక్షణశ్రేణిని ఛేదించి గోలు చేశారు. తూర్పుబెంగాల్ మరలసమానం చేయ ప్రయత్నించింది కాని, వారి ప్రయత్నములను సాగనివ్వలేదు. ఆంధ్రా పోలీస్‌కే విజయం లభించింది.

ఆంధ్ర పోలీస్ (హైద్రాబాదు):- శ్రీయుతులు సలీమ్, అజీజ్, నయీముద్దీన్, సలే (జూనియర్) యూసఫ్ ఖాన్, ఆఫ్ జల్, మహమ్మద్ యూసుఫ్, సత్యనారాయణ, ఎడ్వర్డు జుల్ఫికర్ మరియూ అబ్దుల్లా.

తూర్పు బెంగాల్ (కలకత్తా):- శ్రీయుతులు గుహ; ఛందూ, బహదూర్, హోసెన్ ఘోష్, బాలూ, కన్నయన్, నారాయణ, కన్నన్, బలరాం మరియూ కన్నిదాస్.

నగర వార్తలు

దత్తాత్రేయ జయంతి

దత్తాత్రేయమందిరము (పెద్దమహరాజ్‌గంజ్ - [illegible] బావులి వెలుపల) దత్తసంగీతమండలి తరఫున యీ నెల శివ తేదీన దత్తాత్రేయజయంతి మహోత్సవము జరిగినది. ఉదయము హవనము చేసినారు. గాత్రి పూజతర్వాత గజవాహనముపై శ్రీ దత్తాత్రేయ స్వాములవారి [illegible] రేగింపు జరిగినది.

ఇండ్లనంబర్ ప్లేట్లు చెరుపరాదు

ఇండ్లకు వేయబడిన మునిసిపల్ నంబర్లను చెరపడము. హైద్రాబాదు మునిసిపల్ కార్పొరేషన్ చట్టము 418 (2,3) సెక్షన్ ప్రకారము నేరమని ఒక ప్రకటన వెలువడింది. ఈ నంబర్ ప్లేట్లు పన్నుల వసూళ్లకు, విధింపునకు, 1961 జనాభా లెక్కల సేకరణకు ఉపయోగపడుతాయి. నంబరు ప్లేటునులట్టి ఇల్లు గుర్తింపబడుతుంది.

పదునొకండవ ఆంధ్రాభ్యుదయోత్సవముల పోటీలకన్వీనర్లు

పదునొకండవ ఆంధ్రాభ్యుదయోత్సవముల వివిధ పోటీలు నిర్వహించుటకు ఈ క్రింది వారిని, కార్యనిర్వాహక వర్గము సంచాలకులుగా ప్రతిపాదించి:

ముఖ్యసంచాలకుడు: శ్రీజి. రామకృష్ణ, సహాయ సంచాలకులు: శ్రీ వి. ఎ. వి. శాండిల్య (గవర్నమెంటు పాలిటెక్నిక్) వి. రామపరెడ్డి. విద్యాసాగర్ (న్యూసైన్స్ కళాశాల). కుమారి ఇ. శాయిలీల (ఉస్మానియా మహిళా కళాశాల, సంచాలకులు: వక్తృత్వపోటీ. వసుంధరారెడ్డి (ఆర్. బి. వి. ఆర్. కళాశాల), వ్యాసరచన: డి. భాస్కర్‌రావు (న్యూసైన్సుకళాశాల), ఉన్నత పాఠశాలల వక్తృత్వము: కుమారి టి. సుందరలక్ష్మి (నారాయణగూడ బాలికోన్నత పాఠశాల). జి. రాములు, ఉన్నత పాఠశాలల వ్యాసరచనపోటీ:స్వర్ణకుమారి, ఆంధ్రేతరుల వక్తృత్వము: శ్రీ సి. గయ్య (న్యాయకళాశాల).

రథాలిక గేయరచన: శ్రీ టి. సత్యనారాయణ: (అర్ట్సు కళాశాల). సంగీతపోటీ: ఎన్. మంగపతిరావు (నిజాం కళాశాల), కుమారి సీతామాణిక్యం, నృత్యము. చిత్రవేషధారణ: రాం రెడ్డి (వి. వి. కళాశాల), లక్ష్మీనారాయణరావు,చిత్రలేఖనము:ఎస్. జాకీరాము (ఫైన్ ఆర్ట్సు కళాశాల). నాటికల పోటీ: కుమారి శాయిలీల (ఉస్మానియా కళాశాల), రాంలింగారెడ్డి, ఫిఫ్ ఆర్గనైజర్సు: రాంగోపాలరెడ్డి (ఎన్. వి కళాశాల), శ్రీనివాసరెడ్డి.

డా॥ రాయ్ విచార ప్రకటన

రాజ్యాంగ సవరణ బిల్లు పత్రులు వచ్చికూడా పంచబడనందుకు

కలకత్తా, డిసెంబరు 6

రాజ్యాంగసవరణబిల్లు శాసనసభ్యులకు పంచడానికై 400 ప్రతుల్ని కేంద్రం పంపిందని కాని వాటిని పంచడం జరుగనందుకు విచారిస్తున్నానని నిన్న పశ్చిమ బెంగాల్ శాసనసభలో ముఖ్యమంత్రి డా॥ బి. సి. రాయ్ ప్రకటించారు.

నవంబరు 29 న తెరుపరి మార్పిడి సమస్యపై ప్రసంగిస్తూ డా॥ రాయ్ తనకు రాజ్యాంగ సవరణబిల్లు ప్రతులు చేరలేదన్నారు. కాని నిన్న పార్లమెంటులో నెహ్రూగారి తెలిపిన అంశాల ఆధారంగా ఒక సభాహక్కుల తీర్మానం తేబడగా ఆ సందర్భంలో డా॥ రాయ్ తనవిచారాన్ని వెల్లడించారు.

హెర్క్యులిస్ అతని అమూల్యమైన వస్తువు

"కాస్త తప్పుకుంటారా, నా హెర్క్యులిస్ తాళం వేశానో లేదో చూసుకొని వస్తా"

మీరు సైకిలు కొనుక్కోవాలంటే మీరూ మీ వాళ్లూ కూడా అనేకవిధాల అయ్యలు తగ్గించుకోవలసి రావచ్చు – బస్సులకవండి, కారీ వంటివాలకవండి, చివరా సారే అనండి, నగా నట్రా అనండి....

అందుచేత ఆ కొనేదేదో ఉత్తమహెర్క్యులిసదే కొనాలనిపించడం వహాబం. హెర్క్యులిస్ కొనండి. కంటికి ఇంపైన రూపం, ఎదురుగాలిలో కూడా సునాయసంగా వెళ్లడానికి అనువుగా తీర్చిదిద్దిన రూపురేఖలు, హాయిగా, సాఫీగా సాగిపోయే నడక – ఇవి దీనికి ప్రథమస్థానం సంపాదించిపెట్టాయి. ప్రపంచవ్యాప్తంగా 134 సైకిలుకు దేశాల్లో హెర్క్యులిస్‌నే మిగతావాటిమీద ఎన్నికచేస్తున్నారు.

ఇండియాలో అన్నిటికన్నా పెద్దదైన ఫ్యాక్టరీలో, సర్వాంగ సమగ్రమైన సాధన సంపత్తిలో నిర్ణీత ప్రమాణాలకు తూ.చ.తప్పకుండా తయారుచేసిన విధానాలతో హెర్క్యులిస్ సైకిలు నిర్మింపబడుతోంది. "ప్రా-గ్రేనొ రైజింగ్ పద్ధతిలో తుప్పుపట్టడానికి ఏమాత్రం అస్కారంలేకుండా కట్టుదిట్టం చేస్తారు. ఆపైన మువ్వాడు ఎనామెల్ చేయడంవల్ల సైకిలు దగదగ మెరుస్తూ వుంటుంది.

మీ సైకిలు పెట్టుబడిలాటిది. హెర్క్యులిస్ మీసొమ్ముకి పూర్తి విలువనిస్తుంది.

హెర్క్యులిస్ సైకిల్‌కంటె ఎక్కువైనది
అది మీ ప్రాణమిత్రుడు
తయారీ: టి.ఐ. సైకిల్స్ ఆఫ్ ఇండియా, అంబత్తూరు – మద్రాసు దగ్గర.



నేటి రాత్రి — నేటి రాత్రి

శాస్త్రీయమైన సంగీతముతో ప్రేక్షకుల నానందపరచు మత్తర గాథాచిత్రము!

మురళీ మూవీటోన్స్

చాంద్ మేరే అజా!

సంగీతం: చిత్రగుప్త.

తా॥ భారత్‌భూషణ్, నందా, నళినీశోంకర్, లలితాపవార్, వీణ, సప్రూ, జీవన్, మారుతి.

ప్రభాత్ హైదరాబాదు — చిత్రా సికింద్రాబాదు

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30. — నేడు 2 ఆటలు: 6-30, 9-30.

ముందుగా మీసీట్లు రిజర్వుచేసుకోండి!

(Nima) —జనతా చిత్రా విడుదల.

9-12-60 సా॥ 3-00 గం॥నుండి విడుదల

చిగురాకు తాకితే కందిపోయే కోమలాంగులు సమయంవస్తే వాడి కత్తులను కూడా ఢిక్కరిస్తారు. ఇట్టి దృశ్యాలు యీ చిత్రంలో చూడండి.

కృష్ణా పిక్చర్సు

దేసింగు రాజు కథ

దర్శకుడు: రఘునాథ్ — మాటలు, పాటలు: శ్రీశ్రీ



నటీనటులు:

భానుమతి, పద్మిని, రాగిణి, ఎమ్. ఎస్. రాజం, కమలాలక్ష్మణ్, ఎం. జి. రామచంద్రన్, రాజేంద్రన్, తంగవేలు, బాలయ్య, ఎన్. ఎస్. కృష్ణన్, టి. ఎ మధురం

దీపక్ మహల్ హైదరాబాదు — రాజేశ్వర్ సికింద్రాబాదు

—శ్రీ ఫిలింస్ రిలీజ్.

9-12-1960 సా॥ 2-30 గంటలకు గొప్ప విడుదల

అత్యద్భుత అసమాన పౌరాణికచిత్రము. మనోహరమైనృత్యము, ఇంపైన సంగీతముతో ఉత్తమ వినోదమునిచ్చు చిత్రము.

విఠల్ ప్రొడక్షన్స్‌వారి:

కనకదుర్గ పూజ (తెలుగు)

-: తారాగణం :-

కాంతారావు, రాజనాల, ముక్కామల, సత్యనారాయణ, బాలకృష్ణ, కృష్ణకుమారి, మీనాకుమారి, అన్నపూర్ణ, ఆదోనిలక్ష్మి.

నిర్మాత. దర్శకత్వం: బి. విఠల ఆచార్య.

సంగీతం: రాజన్, నాగేంద్ర.

కమల్ — చాదర్‌ఘాట్. రాహత్ — ముషీరాబాదు. చిత్ర — సికింద్రాబాదు. లక్ష్మి — వరంగల్.

ఆటలు: 2-30, 6-00, 9-30 గం॥

కమల్ టాకీసులో ప్రతిరోజు మ్యాటినీతో ఒక వారంమాత్రమే చూపబడును

(Nima) —పూర్ణారిలీజ్.

9-12-1960 శుక్రవారం విడుదల

అత్యద్భుత సాహసనృత్యములతో నిండిన అసమాన కథావస్తువు!

దిలీప్‌కుమార్ & మీనాకుమారి నటించిన మహత్తర చిత్రము!

రిపబ్లిక్ ఫిలిమ్స్ కార్పొరేషన్ సమర్పించు

కోహినూర్

తా: దిలీప్‌కుమార్, మీనాకుమారి, కుమ్ కుమ్.

దర్శకత్వం: ఎస్. యు. సున్నీ — సంగీతం: నౌషాద్ — ఛాయాగ్రహణం: ఫరీదున్ ఇరాని

అశోక్ - హైదరాబాదు
శుక్ర, శని, ఆది 3 ఆటలు: 3-30, 6-30, 9-30
ఉ॥ 10-0 నుండి మ॥ 12-0 మధ్యన
రు. 3/- 2-50, 2/- లకు మాత్రమే అడ్వాన్సు బుకింగ్.

జమ్ ఆర్ - హైదరాబాదు.
శుక్ర, శని, ఆది 5 ఆటలు:
ఉ॥ 9-0, మ॥ 12-15, 3-30, 6-30, 9-30.

అజంతా - సికింద్రాబాదు.
శుక్ర, శని, ఆది 4 ఆటలు:
12-15, 3-30, 6-30, 9-30 గం॥
ఆటల సమయములలో అడ్వాన్సు బుకింగ్.

అశోక్ & అజంతాలలో నూతనరేట్లు ప్రవేశపెట్టబడినవి.
రేట్లు: 0-50, 1-00, 1-50, 2-00, 2-50, 3-00

*వైజాంలో భగవాన్‌దాస్ లక్ష్మీచంద్ - సికింద్రాబాద్‌చే విడుదల.

Edited Printed and Published by N. Narotham Reddy MA. for the Golkonda Publication Limitd At the Golkonda Printing Press Hyderabad (A. P.)

వాణిజ్య వార్తలు

మెసర్స్ కల్వసూర్యనారాయణ సర్వంట్ అండ్ కమిషన్ ఏజంట్ ఉస్మాన్‌గంజ్-హైదరాబాదు ఫోన్ నెం. 4412

హైదరాబాద్, నవంబర్ 6

(క్వింటల్ ధరలు)

నానకరాంలు	50-10 53-50
గర్కలు	42-80 44-60
పాలకుర్లు	64-80 66-10
24 నంబర్లు	64-20 66-50
బంగారుతీగెలు	60-70 65-20
గుజ్జలు	52-00 61-60
గొప్పెబియ్యం	39-40 48-70
కుసుమబియ్యం	57-20 58-50
దొడ్డబియ్యం	49-00 50-90
వెంబరు కొ॥	51-50 55-00
సాంబర్లు	62-50 60-80
కొత్తసాంబర్లు	55-00 58-00
మాళలు	80-20 42-00
వరంగల్ సాం॥	71-50 72.80
బన్నిగోధుమలు	58-00 64-00
కుస్సలు	58-94 59-84
కందులు పెద్దవి	38-00 42-00
కందులు చిన్నవి	33-00 38-50
మినుములు	41-00 48-50
సెనగలు	45-00 48-00
బెల్లం కొ॥	36-00 45-00
పెసళ్ళు కొ॥	41-00 45-50
తెల్లతొన్నులు	43-00 45-25
పచ్చతొన్నులు	29-00 32-50
మిరపకాయలు	120-00 180-00
పసుపు	108-00 108-00
ఉల్లిగడ్డ కొ॥	20-00 28-00
చింతపండు కొ॥	42-00 95-00
నల్ల వులువలు	37-00 38-50
తెల్లనువ్వులు	111-00 120-00
సద్దలు	41-50 42-00
పెద్ద కందిపప్పు	63-41 67-00
చిన్న కందిపప్పు	53-58 55-37
సెనగపప్పు	55-37 56-26
పెసరపప్పు	58-05 59-84
మినుపపప్పు	62-52 65-00
ఆముదాలు	67-00 68-00
లంకపిండి	41-8 42-00
ఇలాతిచాన చి॥	72-00 78-05
యెర్రనువ్వులు	105-00 110-00
యెర్ర తొన్నర్లు	50-00 51-00
అల్లం	50-00 55-00
యెల్లిగడ్డ	30-00 55-00
పల్కునూనె	185-00
ధనియాలు కొ॥	80-50 88-000
శర్కర గోధుమలు	69-00 70-00
లంకపప్పులు	37-51 39-30
యెర్ర గోధుమలు	49-00 51-00
పత్తిగింజలు	35-72 36-62

ఈప్రకారము యీరోజు అయిన రలు వ్రాయించాము. గిట్టిన సరుకులు పచ్చును; తెప్పించుకో వచ్చును.

అధికోత్పత్తి సాధనకు సాంద్ర వ్యవసాయ కార్యక్రమము

ఆహార వ్యవసాయ మంత్రి ప్రసంగం

న్యూఢిల్లీ, డిసెంబర్ 6

ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నిన్న నిలోఖేరీలో సమగ్ర వ్యవసాయ కార్యక్రమంలో నియుక్తులైన కీలకోద్యోగుల శిక్షణ తరగతిలో ప్రసంగిస్తూ ఎక్కువ ఫలసాయాన్ని ఉత్పత్తిచేయడంలో ఈసాంద్ర వ్యవసాయ కార్యక్రమం ఎలా తోడ్పడేదీ, దానిప్రత్యేకలక్షణాలు ఏమిటో వివరించారు.

ఆయన తమ ప్రసంగంలో ఇలా అన్నారు; "ఆహార సమస్యను సర్వతోముఖంగా పరిష్కరించడానికి జరుగుతున్న ఈతీవ్రప్రయత్నం తప్పక ఫలప్రదంఅయ్యే అవకాశం ఉంది. మన ఆర్థిక సౌభాగ్యానికి ఈ కృషి చాలా అవసరం. నిరాశకు ఇందులో తావు లేదు. జాప్యానికి, అరకొర పనులకు అసలే ఆస్కారం లేదు, ఈ కార్యక్రమంతో సంబంధ ఉన్న వ్యక్తులంతా దీనిస్వరూప స్వభావాలను అవగతం చేసుకొని, కార్యక్రమం విఫలంఅయితే రాగల విపర్యయాలను గ్రహించేట్లు చేయాలి. అధికాహారోత్పత్తి తృతీయ ప్రణాళిక సాఫల్యానికి మూలకందం.

ఉత్పత్తి అభివృద్ధి

ఈతిబాధలకు తట్టుకొని పెరుగుతున్న జనాభాకు ముప్పొద్దులా ఆహారం లభించేట్లు చేయడానికి తృతీయ ప్రణాళికలో 10 కోట్లు లేక 10 కోట్ల 50లక్షల టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తి లక్ష్యంగా నిర్దేశించబడింది.

చెరుకు ఉత్పత్తిని 72లక్షల టన్నుల నుండి 90-92 లక్షలటన్నులకు, తైలధాన్యాల ఉత్పత్తిని 72లక్షల టన్నుల నుండి 92-95 లక్షల టన్నులకు, పత్తిఉత్పత్తిని 54 లక్షల బేళ్ళనుండి 72లక్షల బేళ్ళకు, జనుము ఉత్పత్తిని 55 లక్షల బేళ్లనుండి 65 లక్షలబేళ్లకు పెంచాలని సంకల్పించారు. అంటే ఉత్పత్తిని సగటున ఏడాదికి 6 లేక 7శాతం చొప్పున పెంచాలి; అనగా ఇప్పటి రేటుకంటే యించుమించు రెట్టింపు రేటున పెంచవలసిఉంటుంది అందువల్ల ఈజిల్లా సాంద్రవ్యవసాయ కార్యక్రమానికి అత్యధిక ప్రాధాన్యం ఏర్పడుకొంది. ఈజిల్లా సాంద్ర వ్యవసాయ కార్యక్రమాన్ని ఈతిబాధలు లేని, ఇరిగేషను సౌకర్యాలున్న, అన్నివిధాలాఅనుకూలమైనజిల్లాలలో కాకానే ప్రవేశపెట్టడం జరిగింది.

నిర్ణీత జిల్లాలలోనిరైతులకు అన్ని సౌకర్యాలు వసతులు సకాలంలో సమగ్రంగా సమకూర్చి ఉత్పత్తిని గరిష్ఠస్థాయికి పెంచడం ఈకార్యక్రమం లక్ష్యం. ఇక్కడ సమావేశమైన కీలకోద్యోగులంతా సమగ్రంగా కేంద్రీకృతంగా సమన్వితంగా పనిజరిగేట్లు చూడాలి.

జాతీయ టి.బి. నివారణ కార్యక్రమం

మూడవప్రణాళికలో ప్రతిపాదనలు

న్యూఢిల్లీ, డిసెం 6

కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ తృతీయప్రణాళికా కాలంలో 200 టి.బి. కేంద్రాలనూ, 5 టి. బి. ప్రదర్శన, శిక్షణకేంద్రాలనూ, 5వేల మంచాలనూ, 7 పునరావాస కల్పన కేంద్రాలనూ, గ్రామ ప్రాంతాలలో దాదాపు 25 సంచార టి. బి. చికిత్సా కేంద్రాలనూ నెలకొల్పి తలపెట్టింది.

ఈలక్ష్యాలను సాధించేందుకుగాను, ద్వితీయప్రణాళికాకాలంలోఎదుర్కొవలసివచ్చిన ఇబ్బందులను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. సన్నిహితసహకారం సాధించేందుకుగాను మాండలిక ప్రాతిపదికపై జాతీయ టి.బి. కార్యక్రమాన్ని వ్యవస్థీకరించి, అమలుజరిపేందుకు ఒకపథకం రూపొందిస్తున్నారు.

ద్వితీయ ప్రణాళికాకాలంలో టి. బి. నివారణకార్యక్రమంమందకొడిగా సాగడం వల్ల, జయపూర్‌లో జరిగిన కేంద్ర ఆరోగ్య మండలి సమావేశం అసంతృప్తి వ్యక్తపరిచింది. ఈ కార్యక్రమాన్ని సమీక్షించి దానిని త్వరితంగా అమలు జరిపేందుకు తగు సిఫార్సులు చేసేందుకు యీ మండలి ఒక సంఘాన్ని నియమించింది, దానికి సమావేశకర్త మహారాష్ట్ర ఆరోగ్య మంత్రి. అందులో సభ్యులు వీరు మైసూరు రాజస్థాన్ రాష్ట్రాల ఆరోగ్య మంత్రులు, గుజరాత్ రాష్ట్ర ఆరోగ్యశాఖ ఉపమంత్రి టి. బి. కార్యక్రమ సలహాదారు డాక్టర్ పి. బి. బెంజమిన్ (కార్యదర్శి)

మూడవ ప్రణాళికా కాలంలో మొత్తం 10 కోట్లమందికి బి. సి. జి. టీకాలు వేయవలసి వుంటుందని అంచనా. ఈ కార్యక్రమం ప్రధానంగా బాలలకూ, పాఠశాలా విద్యార్థులకూ పరిమితమై వుంటుంది.

ద్వితీయ ప్రణాళికా కాలములో 180 చికిత్సా కేంద్రాలను నెలకొల్పాలని లక్ష్యం నిర్ణయించగా 60 కేంద్రాలను నెలకొల్పారు. లేదా అభివృద్ధి చేశారు.

పది శిక్షణ ప్రదర్శన కేంద్రాలను నెలకొల్ప వలసివుండగా మూడింటిని మాత్రమే మద్రాసు, హైదరాబాదు, నాగపూర్‌లలో తెరిచారు. దాదాపు వెయ్యి మంచాలు(లక్ష్యంలోనాలుగో వంతు) ఏర్పాటుచేశారు.

రాకపోకలు

దేవ ధర్మాదాయాలు, సహకార శాఖామంత్రి శ్రీకల్లూరి చంద్రమౌళి 13-12-60 మధ్యాహ్నం 1.22 గంటలకు గూడూరు నుంచి బయలుదేరి విజయవాడ, అక్కడినుంచి తీరాల వెడతారు. ఆయన 15-12-60ఉదయం 5-50 గంటలకు హైదరాబాదువస్తారు.

వ్యవసాయ, కార్మికశాఖా మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి 8-12-60 మధ్యాహ్నం 2 గంటలకు బయలుదేరి చాగల్ స్టేజ్ మీదుగా కాటికొండ (వరంగల్లు తాలూకా) వెడతారు. ఆయన మళ్ళీ అదేరోజు రాత్రి 8 గంటలకు హైదరాబాదు వస్తారు.

హోంమంత్రి శ్రీ యం. నరసింగరావు డిసెంబరు 7 న ఉదయం 10-45 గంటలకు బయలుదేరి విమానములో విశాఖపట్నం వెడతారు. ఆయన విజయనగరం కూడా పర్యటించి 9 వ తేదీ సాయంత్రం 3-15 గం.లకు రాజధానికి వస్తారు.

గనులు, ఖనిజాల సలహా సంఘం

హైదరాబాదు, డిసెం 6

ఆంధ్రప్రదేశ్ గనులు, ఖనిజాల సలహా సంఘాన్ని పునర్నిర్మించిన పేర్కొన్న అధికార, అనధికార సభ్యులతో ప్రభుత్వం పునర్నిర్మించింది:- 1. పరిశ్రమల శాఖామంత్రి (అధ్యక్షుడు.) 2. పరిశ్రమలశాఖ కార్యదర్శి. 3.పరిశ్రమలశాఖ సంయుక్త కార్యదర్శి, 4.గనులు, భూగర్భ పరిశోధనల శాఖ డైరెక్టరు, 5. పరిశ్రమలు, వాణిజ్యశాఖ డైరెక్టరు. 6. ఆంధ్రసర్కిల్ భారతభూగర్భపరిశీలన సంస్థ సూపరింటెండెంటు, 7.రహదార్లశాఖ చీఫ్ ఇంజనీర్, 8. సాంకేతిక విద్యాశాఖ డైరెక్టరు, 9. విద్యుచ్ఛక్తి బోర్డు చీఫ్ ఇంజనీరు.

అనధికార సభ్యులు:- 1. శ్రీ డి. జయరామరెడ్డి, దక్షిణ భారత మైకా గనుల యజమానుల సంఘం ఉపాధ్యక్షుడు, గూడూరు, 2. శ్రీ ఎన్. కె. నర్గుండ్కర్, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ జనరల్ మేనేజరు, 3. ఎన్. కె. సరవగి, గనియజమాని, చీపురుపల్లి, శ్రీకాకుళంజిల్లా, మాంగనీస్ గని యజమానుల సంఘం ప్రతినిధి, 4. శ్రీ మొహమ్మద్ రహ్మతుల్లా, ఎం. ఎల్.ఎ. కడప. బారైట్స్‌గని యజమానుల సంఘంప్రతినిధి, 5.ప్రొ॥ డా. ఎం. ఎన్. కృష్ణన్, ప్రొఫెసర్ భూగర్భశాస్త్రశాఖ ఆంధ్రవిశ్వవిద్యాలయం, వాల్తేరు, 6. శ్రీ సి. ఆర్. కాశీవిశ్వనాథన్, దక్షిణభారత ఖనిజ సంఘం అధ్యక్షుడు, మద్రాసు.

దిగువ పేర్కొన్న అంశాల విషయంలో యీ సంఘం రాష్ట్ర ప్రభుత్వానికి సలహాలిస్తుంది:-

(అ) ఖనిజాల ఉత్పత్తి, వినియోగం విక్రయ సౌకర్యాల ప్రస్తుత పరిస్థితిని పరిశీలించి గనుల త్రవ్వకాలకు పరిశ్రమ అభివృద్ధికై తగు పథకాలు సిద్ధం చేయడం.

(ఆ) ఆచరణలో సర్దుబాట్లు అవసరంకాగల గనులత్రవ్వకం.ఫ్యాక్టరీలు, ప్రేలుడు పదార్థాల చట్టాలూ, ఖనిజాల రాయతీనిబంధనావళి మొదలైన వివిధ చట్టాల నిర్వహణ.

(ఇ) గనుల త్రవ్వకం జరిగే ప్రదేశాలకు తగిన రవాణా, రాకపోకల సౌకర్యాలు కల్పించడం.

(ఈ) సమన్వయ పద్ధతిపై కార్మిక సంక్షేమం.

అనధికార సభ్యుల సభ్యత్వకాల పరిమితి సంఘం పునర్నిర్మాణం జరిగిన తేది నుంచి మూడు సంవత్సరాలు. గనులు, భూగర్భ పరిశోధనల శాఖ డిప్యూటీ డైరెక్టరు సంఘం కార్యదర్శిగా వ్యవహరిస్తారు.

వెండి, బంగారు ధరలు

సిద్దంబర్ బజారు, ఫోన్ నెం. 4830

హైదరాబాద్, డిసెంబర్ 6

అశోక్ చిప్స్	184-50
బంగారం	184-75
నవరత్న	90.00
వెండి తు॥ 100 కి	226-00
చిల్లర తు॥ 1 కి	2-28

తాంబరంలోని టి. బి. శానిటోరియంలో మాత్రమే ఒక పునరావాస కేంద్రాన్ని నెలకొల్పారు. ద్వితీయ ప్రణాళిక క్రింద ఆలాంటి 8 కేంద్రాలను నెలకొల్పాలని లక్ష్యం. పశ్చిమ బెంగాలులో ధుబులియావద్ద, ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాదువద్ద భవనాలు నిర్మించ బడుతున్నాయి. న్యూఢిల్లీలో భవన నిర్మాణం పూర్తయింది. దాదాపు 3 నెలల కాలంలో ఆ కేంద్రం పని ప్రారంభిస్తుంది. లక్నోలో అమర్‌శార్ వద్ద నిర్మాణపు పని సాగుతోందని కూడా తెలుస్తోంది.

కేంద్రఉద్యోగుల సమ్మెకాలంలో 1158గురి నిర్బంధం

47గురుతప్ప మిగతావారందరు విచారింపబడినట్లు

ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాద్, డిసెంబరు 6

ఈమధ్య కేంద్ర ప్రభుత్వోద్యోగులు సమ్మెచేసిన సందర్భంలో ఆంధ్రప్రదేశ్‌లో 1158 గురు నిర్బంధింపబడినారని, వీరిలో 406 గురు నిర్నిబంధంగా విడవబడి వారిపైనున్న చర్యలు ఉపసంహరించుకోబడినాయని, 280గురు తమూపణ కోరగా విడువబడినారని నేడు ప్రశ్నకాలంలో ఎగువ సభయందు ముఖ్యమంత్రి శ్రీసంజీవయ్య తెలిపారు. కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మెనుగూర్చి శ్రీపి. శ్రీరామమూర్తి (స్వ) కొన్ని ప్రశ్నలు వేశారు.

సమ్మెకాలంలో ఒకే ఒకపర్యాయం జూలై 17న సికింద్రాబాదు నందలి నేషనల్ రైల్వే మజ్దూర్ సంఘ కార్యాలయ ఆవరణలో లాఠీఛార్జి చేయబడిందని, లాఠీఛార్జివల్ల 86గురు సమ్మెదారులు గాయపడగా చికిత్సకై వైద్యశాలలో చేర్చబడినారని, ఇంతవరకు 284గురు కేంద్ర ప్రభుత్వోద్యోగులపై నేరారోపణ జరిగిశిక్షింపబడినారని, వీరిలో 225గురిపై ఎసెన్షియల్ సర్వీసెస్ మెయింటెనెన్స్ ఆర్డినెన్స్ (1960) సెక్షన్ 4 క్రింద నేరారోపింపబడినదని, మిగతా 4 గురిపై అదేఆర్డినెన్స్ 4.5 సెక్షన్లక్రింద నేరారోపణ చేయబడినదని 110 గురు ఉద్యోగులకు 3మాసాల కఠినశిక్ష మరియు రు. 100 జుర్మానా విధించబడినదని, మిగతావారికి 5మాసాలకు మించని స్వల్పశిక్షలు విధించబడినాయని, 47గురికి సంబంధించిన రెండు కేసులింకా న్యాయస్థానాలపరిశీలనలో ఉన్నాయని ముఖ్యమంత్రి వివరించారు.

వై. ఎం. సి. ఏ. హాలు నారాయణగూడలో నేటి సా॥ 6 గంటలకు సుఖేలానికేతన్ వారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీదామోదరం సంజీవయ్యగారి అధ్యక్షతన సంగీత నృత్య నాటిక "పైరుపాట"ను ప్రదర్శిస్తారు.

హైదరాబాద్, విశాఖ మధ్యవిమాన సర్వీస్

శాసనసభలో ముఖ్యమంత్రివివరణ

హైదరాబాద్, డిసెం 6

హైదరాబాద్- విశాఖపట్టణాలమధ్య విమానసర్వీస్‌ను ఆపుచేయుటకై ఇండియన్ ఏర్‌లైన్స్ కార్పొరేషన్ తలపెట్టిందని ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య నేడు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో తెలిపారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (స్వ) అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ రాష్ట్రప్రభుత్వ సర్వీస్‌ను యథాప్రకారముంచు ని మిత్తం కార్పొరేషన్‌తో సంప్రదించిందని ముఖ్యమంత్రి అన్నారు.

సైసర్వీస్‌ను నడుపుటవల్ల సంవత్సరమునకు రు. 80వేలు కార్పొరేషన్ నష్టపడుతున్నట్లు కార్పొరేషన్ వారు తెలియజేశారని, పెట్రోల్‌పై అమ్మకం పన్నులో గ్యాలన్‌నకు 10 నయాపైసలు తగ్గించిన కార్పొరేషన్‌కు రు. 74వేలు సాలీనా మిగులుబాటు ఉంటుందని కార్పొరేషన్ వారు తెలిపారని,ఆవిషయంపై రాష్ట్రప్రభుత్వపరిశీలనలో నున్నదని శ్రీ సంజీవయ్య వివరించారు.

న్యూయార్కు పత్తి

న్యూయార్కు, డిశంబరు 6

ప్రారంభం	32	37
ముగింపు	32	47

కావలెను

నల్లగొండ జిల్లా సూర్యాపేటలో గోలకొండ పత్రికను అమ్ముటకు నమ్మకమైన ఏజంటు కావలెను. వివరములకు వెంటనే వ్రాయండి.

మేనేజరు
గోలకొండ పత్రిక.

రేపు 8వ తేదీ విడుదల

బాగ్దాద్ గజదొంగ

కృష్ణా టాకీస్ (గుల్జార్ హౌస్)

రోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

నేటి రాత్రి — నేటి రాత్రి

మంజీరాఫిల్మ్స్ (ప్రైవేట్ లిమిటెడ్) సమర్పించు

*** చివరకు మిగిలేది *** తెలుగు

సాగర్ హైదరాబాద్. ఆటలు: 2-30, 6-00, 9-30. — మనోహర్ సికింద్రాబాద్ 6-00 మరియు 9-30 గం॥ రామా- వరంగల్.

(Trupix) —విజయవిడుదల.

6వ సంయుక్త వారము

శ్రీసారథీ స్టూడియో వారి

కుంకుమ రేఖ

సావిత్రి, జగ్గయ్య, రేలంగి, బాలయ్య, డెయిసిఇరానీ.

దీపక్ హైదరాబాద్ — రాజేశ్వర్ సికింద్రాబాద్ — శ్రీనివాస్ వరంగల్

నేడు 3 ఆటలు: 6-15, 9-30.

(Nima) —నవయుగ రిలీజ్.

నేడు, రేపు ప్రతిరోజు సా॥ 2-30 గం॥ ప్రత్యేక మ్యాటినీ.

కన్యాశుల్కమ్

తా॥ సావిత్రి, రామారావు, జానకి, సి. ఎస్. ఆర్. సూర్యకాంత.

కమల్ టాకీస్- చాదర్‌ఘాట్.